THE

HISTORY OF MYSOR

An Historical drama in four act

BY

KOLLACHELLAM SREENIVASA RAO,

Pleader, Bellary.

FIRST EDITION.

PUBLISHED BY

K. SATHRUGHNA RAO

BELLARY.

Printed at the Andhra Press.

1925.



మైసూరు రాజ్యము.



బళ్ళారిలో వకీలుగానుండి

కీ. శే. బ్రహ్మశ్రీ కోలాచలం శ్రీనివాసరావుగారిచే

రచియింపఁబడిన చరిత్రనాటకము.

కో. శత్రుఘ్నరావుచేఁ

ప్రకటింపఁబడెను.

[illegible]

బళ్ళారి.

ఆంధ్రముద్రాక్షరశాలయందు

ముద్రితము.

1925.

వెల రు. 1—0—0

పురుష పాత్రలు

లక్ష్మణుఁడు
వీరుఁడు
ఘాతకులు
అగస్త్యులు
భైరవుఁడు
వసుదేవుడు
రాజు
కృష్ణుఁడు
బ్రాహ్మణుఁడు
యదురాయుఁడు
మహాదేవ సోమయాజి
అద్వైతబ్రహ్మశాస్త్రి
ఆచార్యులవారు
వితండవాది
విశ్వంభర
కార్యదర్శి
కామేశ్వరపంతులు
ధీమంతప్ప
ఆరాధ్యమూర్తి
మారనాయక
వాగాడంబరాచార్యులు
వరదుఁడు
చామరాజు
జగదీశ్వర
కష్టుడు
పిచ్చివాఁడొకఁడు
భటుఁడు
సంగోలు
కిట్టిగాఁడు
సభాసదులు
ప్రత్యర్థి
అద్వైతబ్రహ్మ క. తీర్థశాస్త్రి

స్త్రీ పాత్రలు

జగన్మోహిని
కామాంబిక
జగదంబ
ఓబళమ్మ
భోగంసుబ్బసాని

శ్రీనివాసనుకవి జీవితచరిత్ర.

ఎవ్వాని వదనరాజీవరంగస్థలంబున నలువరాణి నిచ్చలును నట్టువలు సలుపుచుండునో! ఎవ్వాఁడు కువ్యాఖ్యావిషమూర్ఛితయగు కాళిదాసకవితాస కన్యకను దనదు సంజీవినిచేఁ దెప్పిఱ్ఱఁజేసి ఒజ్జలమిన్నయని వన్నెకెక్కెనో ఏమహామహుని దివ్యనామామృతమును వీనులారఁ గ్రోలనియట్టి రాస్యుఁ డొక్క డైన నీభువిని గానంబడఁడో! ఏమహితచారిత్రుని యశఃకుసుమంబుల ధరించి దివాకర నిశాకరులు పుష్పవంతులను సార్థకనామమును బడసిరో!

ఏవిశ్వవనితుండు అనన్యజన సామాన్యమగు మహామహోపాధ్యాయ బిరుదమునకు మహర్హుఁడయ్యెనో! అట్టి చులుకీకృతసకల శాస్త్రజలధియగు కోలచల శ్రీమల్లినాథసూరి వంశమున మనశ్రీనివాస కవిముక్తామణి విరూపాక్ష క్షేత్రమ్మునకు సమీపముననుండు కామలాపురమను గ్రామమునఁ గ్రీస్తుశకము 13-8-1854 తేదీలకు సరియగు ప్రమాదీచ సంవత్సర ఫాల్గుణాసిత చతుర్దశిన దుద్భవించె. ఇతఁడు బాల్యముననే సంస్కృతభాషను జక్కఁగ నభ్యసించి, పిద నాంగ్లేయ భాషయందు దసమానమైదుష్యకును గడించి, కొంతకాలము రాజ యోద్యోగిగనుండి, తర్వాత న్యాయవాదిపరీక్షయందు దత్తీర్ణుఁడై బళ్లారి ప వరమున న్యాయవాదిగ నలరుచుండె. ఇతనికి నొకకూఁతురును, నలుగురు కుమ రులును గలరు. మఱియు నితఁడు 1917 సం॥ ఏప్రెల్ 7 తేది దేవాళీపురమ జరిగిన విద్వత్సభ యని ప్రసిద్ధిఁ గాంచిన యాంధ్రసాహిత్య పరిషత్సభ కగ్రాస ధిపుఁడుగ నియమింపఁబడియుండె. ఇట్లుండ నేతత్కవిచంద్రుఁడు రాజద్రాణపీడితుఁ యాంధ్రకువలయంబు వసివాడఁ గుకవిచక్రంబు లుల్లసిల్ల 1919 సం॥ జూలై తేది యస్తమించె.

ఇట్లు విన్నవించు,

సుధీజన విధేయుఁడు,

రావాడి - వెంకటరామశాస్త్రి

తెనుఁగుపండితుఁడు, మునిసిపల్ హైస్కూలు, బళ్లారి.



శ్రీరామాయనమః

మైసూరు రాజ్యము.



నాంది.

శా. శ్రీకారుణ్య సుధాను సిక్తనయన శ్రీసంయుతా ప్రార్థితా
స్తోకబ్రహ్మ గిరీశముఖ్యసుమన స్తోమాంచితా శ్రీహితా
పాకారిప్రతిపక్షమారణ కరాజ్ఞాతాసిధారాన్వితా
శ్రీశాంతా మహిషాసురాంత మము సుశ్రీయుక్తుఁ జేయుమా.

అనుబంధము I.

సీ. శివశివాసంయోగ భవు లగు కాదంబు
లేలిరే రాజ్యము లీల గాను
సల్లలితంబుగఁ బల్లవకులజులు
బలశాలురై యేలి రెలమి నెచట
అంగుగా నుతికెక్క గంగవంశజరాజు
లెచట నేలిరి రాజ్యమింపు మిగుల
హొయ్‌సాలబల్లాల యోధులే భూపుల
మేలిరి యువలీల మేలనంగ

తే. గీ. అట్టిమహిశూర రాజశిఖావతంస
మైన యదురాయచరిత మనూనమహిమ
దృశ్యకావ్యంబుగను జేసె దేశభాష
భూసురాన్వయమణి శ్రీనివాసుఁ డెలమి.

కం. ప్రేమన్ బూనుచు జనులను
క్షేమంబునఁ గాచి పెంచి సిరులను నిడు శ్రీ
చాముండేశ్వరి మిమ్మున్
నేమంబున గాచుగాత నిరత సుఖములన్.

కం. భవభయపరిహారకుఁడయి
భువిజనులను బ్రోచునట్టి పూజ్యుఁడు దైవం
బవిరళసుఖాయు వొసఁగుచు
యువరాజును నేలుగాత మర్విరతమున్.

తే. గీ. యశము దిశలను బెంపుచు ననవ్రతముగ
జనుల నేలెడు కృష్ణరాజాధిపతిని
అల్లి మైసూరు రాష్ట్రజనాధిపతిని
దైవ మేలుత సుఖముల దయను నొసఁగి.

శ్రీ

మైసూరు రాజ్యము

ప్రథమాంకము - ప్రథమరంగము.

జగన్మోహిని.

అనుబంధము 2.

జగన్మోహిని:— హా. హా. నా మనంబెంత వికలకళఁగాగిన సంత మోహ్యగము దగిలి నీరుదున్నయది. కాముపశమునమీఁన గుణ్ణమునబొరి పటించుచున్నయది. ఎంతనే బుద్ధిగఱపినను తన మూర్ఖ్యము మానదు. ఏమి సేయుదు. అహర్నిశలు జాగ్రత్స్వప్నావస్థ యందును నాకీ దురవస్థ తప్పదయ్యె. ఆ సుందరాకారులు నా మగని చెల్లెలి కొమారులంట. సింధీ రాజా సుతులంట. తండ్రిని శత్రురాజులు వధింప స్వదేశభ్రష్టులై ఇట నూయల్లుఁజేరి నా మానసదేశంబాక్రమించిరి వారిరువురు కవలలంట. ఒకరినిఁ జూచినఁగట మఱియొకరిని జూడరాక యున్నారు. వేయుంబనులు కనుటెప్పుడుయుక కాపాడి పెంచిన తల్లి సైతము లక్ష్మణుఁడని వీరా యనుచున్నది. వీరుని జూచి లక్ష్మణా యనుచున్నయది. వారి యందంబు పురుషసౌందర్యంబింతయని ప్రపంచజనులెల్లరు దెలిసికొనుటకై ధాత సృజించిన రీతి నగపడెను. వారినిఁ జూచి నా మగనింజూచినచో మదిబూదిఁ జూచి నలాగుచున్నయది. మగని దూషించిన పాపము నాకు వచ్చినను గానిమ్ము. అది స్వకర్మ జనితదోషమ్ము కాదు. అయ్యో పాపాత్ములారా! చాండాలులారా! పతితాత్ములారా ధనపిశాచావేశపీడితులై మీ కనుబిడ్డను దయమాలి యీ ముదిబూచికి నిచ్చితిరే ఇంకనుండి మీకుఁ బుణ్యగతులున్నవియా? మీకునుఁజెడి నన్నుఁ జెరిపితిరి. వీరినూఁమ్మన నే నింక నుండసలవి కాదు. వచ్చునది రానిమ్ము.

సీ. శీతాంశుసుచులకు శిక్షాగురుత్వంబు
గాంచి మించినముఖకాంతిఁ జూచి
కమలజాతికి నెల్ల విమలవిశాలత్వ
మరయఁజూపిన నేత్రసరణిఁ జూచి
వరశరాసనములఁ బురడింపనోర్లని
భ్రూయుగ్మమహిమను బోలఁజూచి
రాణచేమించు సుపాణి లావణ్యంబు
బాణిమెన్నని రదశ్రేణిఁజూచి.

తే. గీ. మదనశృంగారచరితము చిమ్మునట్టి
కాయసౌందర్యగాంభీర్య క్రమపూర్ణ
వంబు గల వన్నెకాండ్రను వయసుకాంత
చూచి మదిఁగోరునే ముదిబూచిమగని.

మనుస్మృతి మొదలగు మహనీయుల నీతివాక్యములు పెద్దలగు తలిదండ్రులే నిరాకరించి నప్పుడు నను బోలు స్త్రీ యెట్లు పాటింతును. సృష్ట్యాదియందే " శయ్యాసనమలంకారం కామం క్రోధమనార్జవం ద్రోహభావం కుచర్యాంచ స్త్రీభ్యో మనురకల్పయత్ '' అని మనువు వ్రాయలేదా. అది యెఱింగియు నా తలిదండ్రు లీరాముడనునకు ఈ నీరసకాయునకు నన్నేల యిచ్చిరి. దీనివలన నే నేసుఖం బనుభవించితి. సుఖంబనుభవింపఁ దలంచితి. ఈ ముదుసలిమగఁడు నన్ను వివాహమాడెను. ఇయ్యన్నియు విచారింపక యుక్తాయుక్త జ్ఞానంబుమాని యీ లోకజనులు నాచర్య నిందించిరేని ద్విపాదపశువులు వారని నే నిందింతును. నా కాసుందరులు వాఁడకాదా; వయసకాదా! అయ్యో. వారిరువురియందును నా వ్యామోహంబు సమానముగ నున్నది. ప్రారంభమునఁ బెద్దవానిఁ లోఁగొని వానికిఁ దెలియ నట్టుల చిన్నవానినిఁ గూడెద. (ఆలోచించి) ఏమీ! నా కోరిక ఫలింపఁజేయ వారునిరాకరింతురా? వారేమి పురుషులుగారా; నేసుందరిని గానా? జగన్మోహినియని పేరంది వీరిరువురిని మోహింపఁ జేయఁజాలనేని నా బ్రతుకేల?

కం. పలుకులఁ బులకండమ్ములు
జిలుకుచుఁ జిలుకలనురేచి చిత్తముఁ గలఁతున్
గులుకుచు వాల్చూపుల మరు
ములుకులు నాటఁ గ్రుచ్చి వారి మదమునఁ దేల్తున్.

ఇటు చేయకున్న నా జన్మంబు వ్యర్థంబు. స్త్రీ సాహసమునకు సాటియొకటి కలదా? దేశంబులు సాధింతురు రాజ్యంబులు సాధింతురు. వలయునేని ముజ్జగములు సాధింతురు. వనితలనిన సామాన్యలా? ఇఁక నా సాహసంబుఁ జూపి ఆ రాజకుమారసుకుమారులఁ బొంది సుఖించెద.

అ ను బ ం ధ ము 3.

(నిష్క్రమణము.)

ద్వి తీ య రం గ ము.

జగన్మోహిని - లక్ష్మణుఁడు.

లక్ష్మణుఁడు:— అ ను బ ం ధ ము 4.

ఇదియేమి యచ్చెరువు? నా మేనత్త నేఁడేల నన్ను పిలిపించియుండును. నా మేనమామ శ్రీనరసింహరాయుఁడు నేఁ డూరలేఁడు. అట్టిసమయమున నే నాయమ మందిరమ్మునకుఁ

బోవుటెటులని పోఁజనను. నేరానని చెప్పించినది యుత్తమోత్తంబని నాకుఁ దోఁచెడు. తనయాజ్ఞతి మీరితినని యింటుక కినియును. అప్పటికిఁ దోఁచినది తెలిసి యాయమకున్నన లంటెప.

చ. వయసును భూతమంగనల వారిఁ జేరినమాత్ర వారికిన్
లయమగు బుద్ధి దూరమగు లజ్జ వివేకము తప్పు పాడియున్
క్షయమగు నీతిశాస్త్రముల సంగతి శూన్యమగున్ దలంపఁగా
భయము మనంబునన్ బొడమ పాతకసంగతి హెచ్చు నిచ్చలున్.

కావున వయసుకాంతలేకాంతంబున నుండినతఱిఁ బురుషులు వారిసరసఁ జేరరాదు. ఇది సజ్జనమార్గము. ప్రొద్దుపోవక యున్నది. నా తమ్ముఁడు నేఁడేలనో పగలు నిద్రించినాఁడు. నేనును భాగవతము చదువుచుండెద.

(అనుచుఁ బుస్తకము చదువుచుండును.)

జగన్మోహిని:— (మెల్లగ నడుగులిడుకొనుచు వచ్చి లక్ష్మణుని కన్నులు వెనుకనుండి మూయును.)

లక్ష్మణుఁడు:— ఎవరు నా కన్నులు మూసినది? విడువుఁడి. ఇదియేమి పరిహాస్యము?

జగన్మోహిని:— లక్ష్మణా! హాస్యమాయెనా? నీ వెవరనుకొంటివి? వినుము నేను కాననైతివి కదా?

లక్ష్మణ:— నా మనోవృత్తి యంతయును భాగవతమునందే లీనమై యుండెను. కావున నీవు వచ్చినది కన నైతిని.

జగన్మో:— ఏమీ! ఏమి సెలవా! ఈ సమయమున భాగవతకాలక్షేపము చేసెదవా? మంచిపని. వయోవంతులు [illegible] చదువవలసినదికదా

లక్ష్మణ:— [illegible] నేల? కృష్ణలీలలు బాలవృద్ధులు చదువవలసినవియే.

ఉ. ఆ [illegible] మన్మథాకృతి దనంతకథామృతములందు లీలలై
యోగపరాత్పరుండు మానవాకృతిని నిండు జనించి నటించె కృష్ణుఁడై
భాగవతంబు [illegible] భావమునందున వీక్షఁ జేయునో
యాతఁడు [illegible] శోభనములందును నిత్యమునందు సందుగన్.

అత్తా! ఆ లీలామానుషవిగ్రహుని చరితామృతములు మానవునకు నిరంతర శోభనములు గలుగునుగదా; మరల సారూప్యపదవి గలుగును.

జగన్మోహి:— లక్ష్మణా! అట్టిసుఖంబులు నీ వందవలెనని కృపామానసుండనై నోరితినిగాన నీకు సత్యఫలంబు సమకూరెను. దైవము నీయందెంత యనుగ్రహంబు బూనెనో? శోభనసుఖంబు నీకందించెను. లక్ష్మణా! భాగవతములో నీ విప్పుడే భాగము చదువుచుంటివి?

లక్ష్మణ:— మేనత్తా! గోపికా లీలలు.

జగన్మో:— అచ్చటనేకదా కృష్ణుడు మేనత్త రాధ [illegible] చేఁ గ్రాలుచు కృష్ణుని మేనత్తయు సుఖించినది.

లక్ష్మణ:— అత్తా! నిజము. కృష్ణామృతమును రాధయను దేవవనిత గ్రోలెను.

జగన్మో:— సుందరా! ఆ మహనీయుని నీవు భక్తిని భజించితివి కాన నిన్నుఁ దన్నంతటివాని నతఁడు చేసికొనెను. ఎంతయదృష్టవంతుఁడవో?

లక్ష్మణ:— (దూరమున నిలిచి) యీ మాటల యర్థమేమో తెలియకున్నయది. అడిగి తెలిసికొనియెద. (అనుచు సమీపించి) అత్తా! దైవము నన్నుఁ దన్నంతటివాని నెటు చేసెను?

జగన్మో:— మోహనాంగా! ఏమి యిటులడిగెదవు? కృష్ణునకు రాధ యేమి యగును?

లక్ష్మణ:— మేనత్త.

జగన్మో:— నీకు నే నేమి కావలెను.

లక్ష్మణ:— మేనత్త.

జగన్మో:— ఒకవరుస కూడెనుగదా? ఇట్టి కృష్ణుని భావమున నిల్పి భజించినవారికి సాయుజ్యము కలుగునని నీవు పలికితివిగదా?

లక్ష్మణ:— నిజము. అందునకు సందియమేమి?

జగన్మో:— భగవత్స్వరూపుఁడవు నీవు కావునఁ గృష్ణసాయుజ్య మీ వందితివి. నీ మేనత్త నే నైతిని. తత్కారణంబున నీ మేనత్తె నా విరహాగ్ని చల్లార్చికొనియెద.

అ ను బం ధ ము ౧.

లక్ష్మణ:— అత్తా! ఏమిమాటలాడెదవు? మాకు వరుసలు గణింప లేదా? మేనత్త తల్లివంటిదికాదా? పతివ్రతా ధర్మంబులు మఱచితివే? రాధాకృష్ణుల చర్యలు మనుజమాత్రులమగు మనము వర్తింప నగునా? రాధాకృష్ణులంతరార్థమున జీవాత్మ పరమాత్మలుగాదా? చార్వాకులవలె స్వేచ్ఛభోగానురతులని తలంచితివే? ఇది పాడికాదు.

మ. అగునే ధర్మవిరుద్ధ చర్యలిటు మేనత్తా ప్రపంచంబులో
మగువల్ నీవలె వావియున్ వరుసయుం మాన్యంపు ధర్మంబులుం
దెగనాడం గనిరే! విచిత్రవిధు లెంతే నీ వలెన్ నేర్చిరే
మగలన్ బాసిరె! యడ్డదారిఁ జనిరే! మానమ్ములన్ మానిరే!

అత్తా! ఇట్టిమాట లాడకు. ఇచట నిలువవలదు. పొమ్ము.

జగన్మో:— లక్ష్మణా! నీ లక్షణాకారలావణ్యంబురాశిలో నా మానసము లీనమైనది. నాయత్నము మీరినది.

సీ. వగకాడ నీమోము సొగసును గనినంత
వగలను తగులము మిగులహెచ్చె
మదనుని బాధల నదరుచు బెదరుచు
హృదయము కుదురెల్లఁ జెదరెఁ గనుము

నిన్ను నేఁ గానకయున్న నాకన్నీరు
మున్నీరుగాఁ బాఱి మోముపాఱు
నిదురలో నీచారువదనము ముద్దిడఁ
గదిసినరీతిఁగఁ గలను గాంతు

ఆ. వె. చలువగాలిసోకఁ జిలువకాటుగనగు
పూలశయ్య కీలికీలయగును
చెలులపలుకులెల్లఁ జెవులకు ములుకులై
తోచు విరహతాప మేచునన్ను.

మోహనాంగా! నిన్నటిరేయి నేను బాళిచేసోలి శాఖఁజాలక తూలి తాలిమిఁబీలి శయ్యపై వ్రాలిపడిన వలపుపథముల బాధలు నీవు గన్నులాఁ గని యుండినచో నింతగదయమాలి నన్ను దూలనాడి వలుకకుండ లేవు. సుందరాంగా! అంతటియుడమల నేఁ బడకున్న ప్రీదకుండోదు నీకైన యాశపుట్టునట్లు నేను భయంబుచెంది లజ్జతోనాడి రతిక్రీడకు నిను జేదుదునా? కాంతా! సంతత దురంతకంతులతాంతకుంతాతితాంతయగు కాంతను నన్నింతఁగారింతువే? ప్రాణపతీ! అబలపై జాలివలదా? మోహనాంగా!

కం. జక్కవకవగతి నిత్తఱి
మక్కువతో నక్కఁజేర్చి మరుకేళిననున్
సొక్కఁగఁ జేయుము నేఁడిదె
నిక్కంబిది నిల్వఁజాల నీరజనయనా.

(అనుచు మీదఁబడఁబోవును.)

ప్రద్యుమ్న:—(దూరంబున నిలిచి) (స్వగ) ఇది యేమో భ్రమతిమీఱి రాగాంధబడెను. మితిమించెను. ఇట్టి పనికి నే నియ్యకొంటినేని యైహికమున నింద్యుఁడగుదును. పరమునకుఁ బాతకినగుదు. నీతి విధులు విషయాధీనచేతస్కులకు రుచింపవు. ఏమిసేయుదు. (అనుచు సమీపించి) తల్లీ (అనుచు నమస్కరించి పోవును.)

లవంగన్యో:—మోహనాంగా! నా పాదము లీడ్చి నీవంట నగునా? త్రికరణశుద్ధిగ నిన్ను నే వలచినపుడే నేను నీవనితనైతిని. నీవు నా వల్లభుఁడైతివి. ప్రాపంచికవ్యవహారధర్మంబునుబట్టి సరిపడని న్యాయంబు మనకు సంఘటింపదని సంశయింతువేమో? అట్టిసంశయము నీకువలదు. ధర్మశాస్త్రవిధులననుసరించి నీ మామను నేను వివాహమాడలేదు. ధనపిశాచావేశచిత్తులై మరాశా పీడితమనోవృత్తులై నా తలిదండ్రులు వివాహము చేసినారు నాచేఁ దలఁబ్రాలు వేయించినపుడు నే నాతలఁబ్రాలు మట్టిగాఁ దలఁచి యుభయకులంబులు నీదుష్టకృత్యమునుండి నాశనమగుఁగాత మని శపించుచుఁ జల్లినాను. మంగళసూత్రంబు నా గళంబునకట్టినపుడు నాకది యురిత్రాడని తలఁచితి. నాకది కలకాలంబు దుఃఖపాశబంధంబని తోఁచెను.

నాకు వివాహంబైనదని నే నెప్పుడును దలంపను. ఇట్టి కన్యను నన్ను గాంధర్వంబున వివాహ మాడి స్మరకేళిసుఖంబొనగూర్పుము.

అనుబంధము 6.

లక్ష్మణ:—(స.గ) ఔరా! స్త్రీ సాహసము. ప్రత్యక్షరాక్షసులు. స్త్రీ లననది రిత్తగాదు. (మోహి నినిఁజూచి) అత్తా! ఇట్టి పాపాయుక్తమున్కు ప్రవృత్తికి నీ చిత్తంబున దెంచవసగునే?

సీ. వినవమ్మ విధుముఖీ విషయానుభవసుఖం
బులుబోలు నెండమావులనుధరణి
నీరజలోచనా నీటిబుగ్గలఁబోలు
నింద్రియసుఖముల నేల కోర
బోటిరో నైహిక భోగములెన్నఁగా
నీటివ్రాతలుగావె నిక్కముగను
తోయజాననయిట్టి తుచ్ఛానుభవములు
దర్పణరూపముల్ తథ్యముగనె

తే. గీ. ఇంతి మిథ్యాసుఖంబుల నిచ్ఛయించి
యిహపరంబులు చెడిని నీఁగవలదు
నీతిధర్మప్రవర్తన నిన్నుఁ గాచు
వలదు ననుఁ గోరవలదమ్మ కులము చెడును.

తల్లీ! కలిమికి వితరణము వన్నె తెచ్చుచందంగ కులసతికి మానము వన్నెఁ దెచ్చును. అత్తా! కడనమ్ము నిలుకడరీతి మదవతికి మానము ఖ్యాతిగదా? మానము సత్యాభరణమగు రీతి బోటికి మా... మాభరణము గదా? మానము వదలిన మానిని యుండి స్త్రీ లేదనిన మురీతి శోభిల్లుముగదా. తం... లేనివీణరీతి భాసిల్లునుగదా? అత్తా! భోగంబులు మనోరంజాతమాత్రంబులగును గాని నిత్యం బులు గావు. దీని నీ వెఱిఁగి యిఁక నిట్టి దుర్విషయానుభోగంబులు గోరకు నిను వేఁడెద.

అనుబంధము. 7.

జగన్మో:—మోహనాంగా; నీవద్ద వేదాంతోపదేశంబునంద నే వచ్చినదానను గాను. గ్రంథంబుల... నీతులు క్రోడీకరించి యందఱు మెచ్చులాగున నుపన్యసింపవచ్చును. ఆరీతి నటింప నవి కాదు. ప్రంసాత్వాభరణుండవగు నీ వీరీతి బిగియుటకుఁ గారణంబు నే నెఱుంగుదు. నీ మనంబరం... రు వచ్చినానని తెలిసితివి కాఁబోలు. నిజంబుగఁ గుసుమశరశరపరంపరాహతయై నినుఁజేరి తి... నందియింతు నేని యిదిగో నీపరిరంభణసుఖం బిప్పుడే నందెద.

అనుబంధము. 8.

[అనుమఁ గౌగలించికొనుటకు గాను వానిశరీరము తగులును.]

లక్ష్మణుఁడు:—ఛీ. అంటకు మూరురాలా! (అని వెనుకకుఁ బోయెను. జగన్మోహిని వదలును.)

జగన్మోహిని:—(పడిలేచి) ఓరీ. పురుషాధమా! పైఁబడివచ్చినదీనవతియని పరిభవింపవగునా! ఇది వచ్చి వనమోధనుని ధర్మమా?

ఉ. జాలినిమాని మానినులసాహసవృత్తినిఁ ద్రోయఁజెల్లునే?
కూళ పరాంగనల్ కుసుమకోమలగాత్రలుగారె! ధారణిన్
బాలినిపోలినట్టి నవపల్లవపాణుల నెచ్చటేని యీ
వీలల యౌవనాఢ్యు లదలించిరె! త్రోసిరె! రట్టుసేసిరే!

ఓరీ యౌవనాథమా! నామాటలు వినవుగా? నాకోరిక ఫలింపఁజేయవుగా? నను దరిచేరిఁ దేల్పవుగా?

లక్ష్మణ:— అత్తా! పాపాయత్తమైన కార్య మీ ప్రాణంబున నీ పీకవరుండు చేయఁడు. ఈ యడియాసలు మానుము.

జగన్మోహిని:— ఏమీ! ఇదిపాపమా! ఈ పని నీవు ప్రాణంబునఁ జేయవా? అటులయిన విగతమునో రక్షనైనేఁ బోవచ్చునుగదా?

లక్ష్మణ:—తల్లీ! క్షేమముగఁ బోయిరమ్ము.

జగన్మోహిని:—లక్ష్మణా! చక్కఁగ నాలోచింపుము. అనాలోచితముగ మాటలాడకుము. అబలనుండి నీకేమగునని తలంపకుము. నీవు నావాఁడవైతివేని యీరాజ్యాధిపత్యంబు నీకిచ్చెద. ఇది ముమ్మాటికినిజము.

లక్ష్మణ:—తల్లీ! పాతకమూలంబై ఫలించినది రాజ్యాధిపత్యము కాదు. త్రిలోకాధిపత్యమిచ్చినను నాకు వలదు.

ఉ. భామిని నీ దురాశ లోకపాటిగనన్నుఁ గలంపనేర్చునే
భూమియుఁగాదు నాల్గుపదిభూముల నిచ్చినఁ బాతకంబులన్
నే మనమొప్పఁ జేయుదునె? నీతివిదూరుఁడనౌదునే? భళా
నీనుటు మాయమాటలిఁక నిల్పుము సల్పుము నీతివాదముల్.

భామా! నయభయములుజూపి నన్ను లోఁగొనఁ జూచెదవు కాఁబోలు. ప్రాణంబైనఁ ద్యజింతును గాని పాతకంబు జేయఁజాలనని ప్రతిజ్ఞపూనిన నాకు భయమొకటి కలదా? ఆభ్రాంతి వదలుము.

జగన్మోహిని:—(పోవుచు) లక్ష్మణా! నేఁబోవుదునా? నిజమా నామాటవినవా?

లక్ష్మణ:— ఈ విషయంబున వినను.

జగన్మోహిని:—మంచిది. పోయెదను. (క్రోధమునటించిపోవును.)

లక్ష్మణుఁడు:— ఇది నా గ్రహచారము. మూలమున్నను బురాకృతకర్మము ముందిటనిలుచుననుమాట నాయందు సార్థకమయ్యెను. భావజప్రవృత్తిబాధలఁ దాళక యీ భామిని భాగవతకాలక్షేపము నున్న నన్నెన్నివిధముల బాధించెను. భళిరా! మదనప్రభావము మనోగతా

గుంటిని దమానునిమాడ్కిఁ జేరి మానవతీపేకభ్రష్టతరుణాటికలఁ గాల్చుచుండుమగఁడా! ఇట్టి తుచ్ఛసుఖంబులు శాశ్వతమని తలఁచువాఁడు జనకివాలమ్మునుఁబట్టి వనధిఁదరియఁ జూచువాఁడుగదా. పాతకహేతుకమైన యిట్టి తుచ్ఛసుఖంబులనే నిచ్ఛయింతునా? ఈ జగన్మోహినిచే నను దూలవలెనెను. నిట్టూర్పులు సారించుచు సన్నుతిపించుచు పంతముతో గూడినపలుకులు పలుకుచుఁ బోయెను. ముందేమిచేయునో? చేయునది చేయు నిమ్ము. వచ్చునది వలదనఁ బోవునా?

అ ను బం ధ ము. ౮.

మ. కలుగును పూర్వజన్మకృతకర్మఫలంబులు మానవాళికిన్
వలదని వానిఁ ద్రోయఁగను వచ్చునె యెంతటియోగులైననున్
దెలిసియుఁ బాతకంబులను దీపని చేయఁగ నెవ్వఁడోపుఁ
గన్నులఁగని యెట్టివాఁడయిన నూతిఁ బడన్ మఱిఁ గోరునే! ధరన్.

(స్వకీయము.)

తృ తీ య రం గ ము.

ప డ క టి ల్లు.

జగన్మోహిని - వీరుఁడు

జగన్మో:— సీ. పూనఁగూర్చినరీతిఁ బూవిల్తుగాథల
నొక్కొకశాణించి చక్కఁబఱతు
నయభయములుపల్కి ననవిలుకానికి
బంటుగా వీరుని భద్రబఱతు
కులుకుచుఁ బలుకుచుఁ జెలికానిగాఁ జేసి
కుసుమాస్త్రకేళికిఁ గుదురుబఱతు
వాత్స్యాయనోక్త ప్రవచనస్థమర్మముల్
తేటతెల్లముగాఁగఁ దెలియఁబఱతు

తే. గీ. పంచబాణప్రపంచార్థపారగునిగ
జేసి విఖ్యాతిఁ జెందెద వాసిగాను
తప్పిపోయినభూమికిఁ దప్పుదాన
మత్తకాశినిపంతము రిత్తయగునె.

ఏమీ! వచ్చెదనని చెప్పి పంపిన వీరుండింకను రాకుండెనే? ఏమి కారణముండును? దాని వానియన్న లక్ష్మణుఁడు కని పోవలదని యడ్డుపెట్టియుండెనా? అటులైన వానినిఁ పొం వానిచర్యలు గుర్తించు నావాసి నాకదితెలుపక నుండెనా! ఏలరాదాయెనో గదా? వా

సౌందర్యకార్యంబు కండ్లగట్టినట్లున్నది. ఏమో! ఎవరో వచ్చినలాగున్నది. (అనుచు సుందరిలేఁ లోయి) వా ఎవరున్నారేరే?

ఉ. కన్నులఁగట్టినట్టుగను కాముని యాకృతి యెల్లకాలమున్
విన్నను వొప్పువాని నుడి వీనుల విందుగ నుండు నెత్తఱిన్
కొన్నవపింటిక్రీడలను గుబ్బలు కౌఁగిటఁ జేర్చినట్లుగున్
మున్నను జేసి నన్నెపుడు మాన్యుఁడు మారుని కేళి నేలునో.

వానినెప్పుడు నేఁ గని కన్నులఁగన్పు కొందునో? వాని పరిరంభణానందఁ జెప్పఁదరముగాదు. ఎపుడాసుందరుండు నా మనోరథంబు దీర్చి సుఖవారిధిలో దేల్చునో? నా ప్రాప్తమెటు లున్నదో తెలియకున్నది.

అనుబంధము. 10.

[అపుడు గూర్చుని చింతించుచుండును.]

(వీరుఁడు ప్రవేశించి)

వీరుఁడు:—(జగన్మోహినిం జూచి) అత్తా! వందనములొనర్చెద.

జగన్మోహిని:—[దిగ్గున లేచి] వీరవరా! ఏమిక్రొత్త మర్యాదలు నేర్చితివి. వందనంబననేమి?

వీరుఁడు:—తల్లీ! పెద్దవారి యాశీర్వాదంబుఁ గోరి చిన్నవారొనరించు నమస్కృతికి వందనంబని పేరు.

జగన్మోహిని:—సుందరాంగా! మనయిరువురిలో పెద్దవారెవరు? చక్కఁగ నిలువుము. చూతము (అనుచు వాని మేనంటి నిలుచును.)

వీరుఁడు:—(దూరంబున నిలిచి) అత్తా! పెద్దా చిన్నా యనునది యెత్తుచేత నిర్ధరింపఁబడినది కాదు.

జగన్మోహిని:— మోహనరూపా! మఱియెట్టుల నిర్ధరింపవలెను?

వీరుఁడు:—అత్తా! వయసుచేత నీవు నాకు మేనత్తవు కావున వందనీయవు.

జగన్మోహిని:— సుందరాంగా! వావివరుసలు సంకేతవాచకములు. నామములట్టివియే కావున పెద్ద చిన్నతనంబులు వయసుచేత నిర్ధారణీయములు. కందర్పరూపా! ఒకవేళ నా తలిదండ్రులు నన్ను నీ కిచ్చి పెండ్లిచేసి యుండిన నేను నీ కేమగుదుంటిని?

వీరుఁడు:—

అనుబంధము. 11.

(శివ - శివా - హరి - హరీ) ఎంతమాటయిది. అమ్మా నన్నేల పిలిపించితివి?

జగన్మోహిని:—సుందరాంగా! ఇదియేమి విపరీతచర్యలు. నీబుద్ధి పెడదారిఁబట్టెనా? అమ్మాయని యాలపదవు. నేనీ యమ్మనా? నీ తండ్రి భార్యనా? అటులిలువకు నాకాగ్రహము వచ్చును. ప్రొద్దుగడప నపేక్షించి నిన్ను బిలిపించితిని. అదితప్పా.

వీరుఁడు:—అత్తా! తప్పని యెవరుపలికిరి? నీవు ప్రొద్దుగడపవలెనన్న నీకుఁ జెలికత్తెలు లేరా? నే నేల?

జగన్మోహిని:— సుందరాంగా! ఎప్పుడు తెలికతైలతోనే ప్రొద్దుగడపవలెనా? చలికానితోఁ బ్రొద్దు గడపఁ గూడదా?

వీరుఁడు:— అత్తా! ఇది క్రొత్తపద్ధతి అయినను నీ యానతిమీరఁజాలి? ఏరీతిఁ గాలక్షేపంబుఁ జేయఁగోరితివి?

జగన్మోహిని:— కాదు సుందరా? ప్రపంచంబు నందానందమయమై పరిణమించు కాలక్షేపంబెద్ది?

వీరుఁడు:— అత్తా! అది భగవద్ధ్యానంబు, భగవద్గీతాపారాయణ దానికి సాధనము

జగన్మోహిని:— మార మోహనాంగా! ఉట్టి యెక్కలేనివాఁడు స్వర్గమెక్కఁగలఁడా! శారీరతత్త్వంబులు శోధించు సాంఖ్యయోగంబు సాధింపక కర్మయోగంబు నాచరింపక ద్వాదశయజ్ఞంబులు సల్పక సన్న్యాసి యోగంబు గనక యానందయోగంబందఁగలవా? ఆనందం బెట్టిదియనునది ప్రాపంచిక వ్యవహారమున నీవు తెలిసితివా?

వీరుఁడు:— [ఆశ్చర్యపడి] అత్తా! ప్రాపంచిక వ్యవహారంబున నానందంబన నెద్ది?

జగన్మోహిని:— మోహనాంగా స్త్రీ పురుషసంయోగానుభవము రతియనంబడును. దానిఁ జక్కఁగ నేర్చి భగవద్గీతలలోని భక్తిమార్గంబు నవలంబించవలెను. అది యెట్టులన రతిశాస్త్ర ప్రావీణ్యత స్వానుభవమున నేర్చి పిదప నీవు గోపికా వేషంబుధరించి గోపాలుని నీ పురుషునిగ మనంబున నుంచి రతిసుఖమందవలెను. ఇది జ్ఞానంబునకుఁ జక్కనిమార్గంబు.

వీరుఁడు:— ఇది యేశాస్త్రసమ్మతము?

జగన్మోహిని:— సకలశాస్త్రసమ్మతము. పంచాయతనప్రపంచశాస్త్ర సమ్మతము. అనుభవశాస్త్రసమ్మతము.

వీరుఁడు:— (నివ్వెఱఁగంది) అత్తా! నీ చెప్పినది శాస్త్రసమ్మతమగునేని శుకమహాఋషి యిట్టి ప్రాపంచికసుఖమనుభవించి యంతటి మహనీయుఁడాయెనా?

జగన్మోహిని:— సుందరాంగా! ప్రపంచమున నందఱు శుకులేనా? శుకులు పుట్టినతోడనే వారికి నారాయణస్మరణ పారాయణలభ్యమాయెను. నీవు నట్టివాఁడవేనా? అట్టి మహానుభావులు ప్రపంచంబున నొకరిద్దరుందురు వారివలె సంచరించుట సాధ్యమా? శుకుని తండ్రి నీవు వినవా? శుకుని తాతచరిత్ర నీవు వినవా?

వీరుఁడు:—

౮. అరయగ భామభోగరతులందును నిందను పాపకూపముల్
జొరగను చూచువారనుచు శుద్ధముగా విధులెల్లి బల్కవే
తరుణిరో యిట్టి పాతకమతంబును గోరఁగ జెల్లునే
పీతాంబరయుమ నీతియుఁ జెలిసి “అత్త” ముదంబున నింటనుండుమా,

అత్తా! భామభోగరతస్వరతులు నిరంతరనిరయ సమీపవర్తులుగారా? అనిత్యంబులయిన ప్రాపంచికసుఖంబు గోరువారు ఎండమావులనుఁ జూచి జలభ్రాంతి వెన్నంటు మృగములవలెను కారా? మోహమదిరాపానమత్తులై విషయాసక్తతఁజిక్కి తమ్ము దా మెఱుంగక

వారికి విరక్తిమార్గంబు దొరకునా? ఈ దేహము కారాగృహమనియును, మోహము జీవుని బంధించు నిగళంబులనియును రాగద్వేషములు వ్యూహములనియును దెలిసి రిపులను జయించి నిగళము ద్రెంచి జీవుని ముక్తునిఁ జేసినవాఁడా మానవుఁడు జీవన్ముక్తుఁడగు.

అనుబంధము. 12.

జగన్మో:—(స్వగ) ఏరికి వేదాంతము మువ్వరి తలకెక్కెడిది. వేదాంతరోగంబునకు మకరధ్వజమాత్ర యని వైద్యులు వచించిరి. దానినిచ్చెద. (సమీపించి) సుందరా! వాతాంబుపర్ణాశనులగు విశ్వామిత్ర పరాశరాదులు వనితలరతికి మువ్వర్గాంబుచుండ నాస్వకాలము. పయోఘృత దధి గ్రాసంబుల మత్తులైనవారు విషయామృతంబు విముఖులగుదురనిన విసనవారు నగరా. ఇంద్రియ నిగ్రహం బెట్టిధీమంతునకు నలవికాదని కృష్ణుఁడు పలికిన వాక్యంబు నిరాకరించి మూర్ఖున పండిత ధీయుగతి యొనారయినను? మతంగముని వతీసంగమసుఖంబు సేకారి తిర్యక్జన్మనై గవాత్త మూర్ఖమ్మున వ్రేలాడుచుండ ఒడెనుగదా; ఇట్టియన్నియు నట్టియాటలు. అధ్యాత్మవిరక్తుల నమ్మకులు. ఏదో యొకకట్టడికి లోఁబడి ఘోటకబ్రహ్మచర్యన్యాయమున నుండి జబ్బుపట్టి వేదాంతంబు లుపన్యసింపుచుందురు. అట్టివి మనబోటివారు పాటింపదగునా? నానా సుఖ పాత్రమైన యౌవనము మధురం గాచిన వెన్నెలరీతి రిత్తగ వెచ్చింపదగునా? సరసవచన కళా చాతురి వెలయఁ బరిరంభణసుఖంబులందేలి రతికేళి సోలాడినవారుగదా ధన్యులు. వారికి గదా యానందంబు సిద్ధించు. ప్రకృతిపురుషసంయోగానందం బట్టిదియని యట్టి వారికేఁ గదా తెలియును. మనసిజరూపా! మనోధికలతాంతాశుగహతిస్వాంతస్థ మోహా శక్తైన మోహాంపుఁబరాళిం దాళఁజాలక పొలితి. వనితామానసనూనపాయకా! నూతనంటూ తాయి సమీపమునందు నిట్టెటుచలించునో యటు నీపై నా మనంబు చలించుచున్నయది.

అనుబంధము 13.

మోహనాంగా! పుష్పశరశరజర్జరితాంగనైన నను నీ వెటు రక్షించెదవో? రాజశేఖరా! నా మానసంబంటి కాల్చు దుర్ధరకందర్పదవాగ్ని నీ వెటు లార్పఁదలంచెదవో; మనోనాథా! నామానప్రాణధనంబులు నీ వశపఱచితి. నీకు దక్కితి. ఎక్కువమాట లాడఁజాల.

అనుబంధము 14.

(అనుచు పైఁబడును.)

జీవుఁడు:—(జగన్మోహిని నవతలఁద్రోసి) ఛీ తా! అట్టి దురాగతంబు కూడగాదు. కులాంగనవలె యంత తయుం గాల్చి విషయాధీనచలితమానసవై లజ్జాభయధర్మంబులమాని వానివరుసలుగణింపక ప్రకటీకృతపతిభక్తి సతికి పర్వతీయమునువంచ మఱచి యున్న పన్నాగంబులు వన్నెతెవి. ఎంతటి పాపంబున కొడిగట్టితివి. నన్నెంతటి పాతకకూపంబునఁ బడద్రోయ నెంచితివి? పరాంగనాజనరతార్థపరాఙ్ముఖుఁడగు నేను నీ వలలోఁ బడుదునే? ఊధ చూచిన మేయుత్తు కద

కానేని నిన్ను వరుఁ డదలంట నేర్చునే? నీ మంత్రము నాపైఁ బాఱునని తలఁచితివా? ధాతులు బూటకులగీములనుటకు నీవు దృష్టాంతమైతివి. చెలులు సాలావృకములనునది సార్థకమయ్యె. నీవు కుందూకస్వనఫణివి. వయోముఖ విషకుంభన్యాయమునకు నిదర్శనంబుగ నిలిచితివి. నిన్ను విశ్వసించినవాఁడు పరిధానాంతర్గీనమహోరగంబును విశ్వసించినవాఁడగును. వార కాంత సైతము నీ యంతటి తెంపరితనమునకు లోఁబడదు. ప్రపంచంబున నీయట్టి స్త్రీలుండకయుండినచో నరకశతంబులు వారికిఁ గావలయునుగదా? నీ వింతటి మోసకత్తెవని యని నేఁ దెలియనైతిని.

జగన్మో:— ఏమీ! పురుషవరా! ఈరీతి దుశ్శ్రవదూషణభాషణముల నను నిందించెదవేల? జరామయుఁడు వరుఁడుగాఁగలిగిన తరుణి మదనశరములకు నోర్చి స్మరకేళికి యౌవనాఢ్యుఁడగు పురుషుని గోరుట నిరయమూలంబని యెవరు నుడివిరి? గురుదారాయుక్తు తార వరుసకుఁడని తారానాథుని వెంబడించి కుమారవరుని బడయలేదా? గౌతముని సతి యహల్య స్వర్గాధిపతినిఁ గూడి రతికేళినిఁ దేలదా? వారిని మహాపతివ్రతలని నీవు పూజింపవా?

వీరుఁడు:— అత్తా! నీ భారతమిఁకఁ జాలింపుము. ఇంద్రియనిగ్రహంబున నునుపసాదృశ్యంబుగ నేఁ బలికినపుడు శుకులెందరు ప్రపంచంబున నుందురని ప్రశ్నించితి? నీ పలికినతాసులు యహల్యలు ప్రపంచంబున నెందఱున్నవారు? వారినేనా నీవు లెక్కింపఁదగినది. దమయంతి, మదయంతి, అరుంధతి, శ్రీమతి, లోపాముద్ర, సుదక్షిణ, సీమంతిని, సావిత్రి, మదాలస, సువర్చ, శచి మొదలగు పతివ్రతలు నీ యెన్నికకు గానరారా?

అ ను బం ధ ము 15.

జగన్మో:— ధీరవరా! నీ పలికిన పతివ్రతలపనులు పరిణయసమయమున వయోవంతులా? జరామయులా? వారేయుగమునందుండినవారు? వారిని మముఁబోలు మానవులకు సామ్యులుగ నెన్ననగునా? వారి నీతులు పాటింపనగునా? చాలు నీ మాటలు. స్రక్చందనాది పరిమళద్రవ్యంబులచే శయ్య యలంకరింపఁ బడినది. నీ మెత్తని శరీరంబు దానిపై నర్తించి యానందవారిధిలో నోలలాడుదము. ఆలస్యంబు నే నోర్వలేను.

అ ను బం ధ ము 16.

(అనుచుఁ జేతులు పట్టును.)

వీరుఁడు:— (మోహినిం ద్రోసి) ఛీ. జగజంతా! వచ్చెద. నన్నంటకుము. నే నిచట నిలువంజాలను. నేఁ బోయెద.

(అనుచుఁ బోవుచుండును.)

జగన్మో:— ఓ పురుషరూపమునగపడు నారీశిరోమణీ! ఒరీ శిఖండీ! నా మనోరథంబు నీడేర్పక నీవు పోయెదవా? పోయెదవా? ప్రాణంబునఁ బోఁగలవా? ఆలోచింపుము. పదతాడితమగు పన్నగంబు పగమానదు. మిడిసిపడకుము. నీపొంగు కుంగింతును. పేగునఁ బట్టినలీలగ నీపైఁ బగఁబట్టి నీ వక్షములో బల్లెమై యుండెద. చక్కఁగ నాలోచింపుము. ఇప్పుడైనను బుద్ధిదెచ్చి

కాని నావద్దఁ జేరి ముద్దిడుము. నిను మన్నించెద. సర్వసుఖంబులు నీకుఁ గలిగించెద. రాజ్యాధిపత్య మిప్పించెద. నా దేహమంతయును నీకు సమర్పించెద.

వీరుఁడు:—ఉ. కలుగును పూర్వజన్మకృతకర్మ ఫలంబులు మానవాళికిన్
వలదని వాని ద్రోయగనువచ్చునె యెంతటి యోగులైననున్
దెలిసియు పాతకంబులను దీపని చేయగ నెప్పుడోపు గ
న్నులగని యట్టి వాడయిన నూతిబడన్ మదిగోరునే ధరన్.

ప్రత్యక్షరాక్షసీ! నీ వింక మాటలాడకు. నీ చేయునదెల్లను జేయుము. నే వెఱవను.

(నిష్క్రమింతురు.)

జగన్మోహిని:— అనుబంధము 17.

(నిట్టూర్పులు విడుచుచు) హా. హా. దైవమా! ఏమిచేయఁదలంచి యేమి చేసితిని. రత్నాకరంబుఁ జొచ్చి మాణిక్యంబులు తేఁ బూని గులకరాళ్లు తెచ్చితిని. అయ్యో! ఆ సుందరుల పాలఁబడనని కటూ కాలంబున నింకను గొన్ని దినంబు లుండిన బాగుగ నుండెను. ఇపు డేమను కొని యేమి ప్రయోజనము. ఈ క్రూరులు నాగుట్టు బయలుపెట్టి నన్నెంత రట్టుసేయుదరో? తమ తల్లికివార్తఁ జెప్పి నా యునికిఁ జెప్పించి నను దండింపఁ జేయుదురో? ఏమిసేయుదు?

సీ. ఆడుపుట్టువుగనే నాయువుగలిగి యహో
నేలపైఁ బుట్టితి నేలయుటుల
పుట్టితిఁబో మదిభూతము పతిగాఁగఁ
జేసిరేలొకో నాదు చెలువుచెడఁగ
చేసిరిపో మున్ను జేసినఫలమని
యూరకుండక వీరిఁ గోరనేల!
కోరితిఁబో నాదు కోర్కెలుదీర్పక
బాధించి వీరేల బాసిరయ్యొ

తే. గీ. పాసి చనినంతమాత్రన వాసిఁద్రోసి
వసుధపైఁ బాదములు నిల్వనీకముగాక
కనులు గిరగిరఁ దిరిగెడు కతేమదేమొ
మరణచిహ్నలు గననయ్యె మహితముగను.

(అటుదుఁ గూర్చుండి మాలోచన సలిపియావి దిగ్గనలేచి)

తే. గీ. తప్పిపోయిన భూమికిఁ దప్పదాన
మత్తకాశిని పంతము చిత్తయగునె.

ఇదికదా ప్రారంభమున నేఁ బూనినపంతము. పంతము కొనసాగింపలేని యంతటి కష్టం బొక కష్టంబే? కానిమ్ము. నేఁ బ్రాణము విడుచుటకు సిద్ధముగ నున్నాను. ఉండి నేఁ జేయువ

దేమి? పోయి నేఁ జేయనిదేమి? నిన్నింతగఁ గాటించి పరుషభాషణంబుల దూషించి నా సుఖానుభవముచెఱచిన యీ దుర్మార్గశిరోమణులు నా కలుషంబున సాక్ష్యభూతముగ భువి బ్రదికియుండ నేల. కుంటిది, వయోముదితలగు ముదితలమాటలు జరామయులగు వగల వేదవాక్యములుగావా? కానిమ్ము. ఆ ముదిభూతము రేపువచ్చినతోడన వ్యసనముఖినయుంచి కొండపల్లి కోయిరూపమెత్తి వీరిరువురిపై క్రూరదురాగతినేరము మోపి పిమ్మట లేనియటుల వీరిని రహస్యముగ ఘోరాటవిఁ జేర్చి చంపించి విషముద్రావి నేఁ జచ్చెద; ఇంతటితో నా చరిత్రముగియనిమ్ము. ననుగన్న తలిదండ్రుల కడుపు చల్లగఁ గానిమ్ము. నన్నుఁ జేసికొనిన మగనిసంకట మాఱనిమ్ము. కన్నబిడ్డలను ధనాశచే వృద్ధులకిచ్చి వివాహంబుసేయు జనులకు బుద్ధిరానిమ్ము.

(నిష్క్రమించును.)

తురీయరంగము.

అరణ్యము.

లక్ష్మణుఁడు - వీరుఁడు - ఘాతకులు - అగస్త్యులు.

లక్ష్మణు:—ఘాతకులారా! నిద్రాసమయంబున మము నీరీతి బంధించి యరణ్యముఁ జేర్చి వధింప మీ కేమన్యాయ మొనరించితిమి? కారణంబేమి?

భైరవు.— అయ్యా! కారణంబు మే మెఱుంగము. మనరాజగు మీ మామ తానే మమ్ముఁ బిలిపించి మిము బంధింపఁజేసి కాఱడవిఁ జేర్చి చంపుఁడని యానతిచ్చెను. ఇదిగో రాజముద్రాటుంగరము.

లక్ష్మణు:—(తమ్మునిఁ జూచి) తమ్ముఁడా! వింటివా యీ ముచ్చట? ఎంతటి ఘోరమిది.

సీ. ఎన్నఁడే పాపము కన్నెఱుఁగని మాకు
ఘోరాటవినిఁ జావు గూర్చె ధాత
మమతనుగను మేనమామకు మనమేమి
మంతొనర్చితిమొ యీ మరణవిధికి
మముఁగన్న తల్లి యీ మారణకష్టంబు
వినినంతమాత్రనఁ జనును దివికి
మునుమే మొనర్చిన ఘనదుష్టకర్మము
తమ్ముఁడా వెన్నంటి తఱిమెనిపుడు

తే. గీ. కారణమ్మును దెలుపక ఘాతకులకు
నొప్పగించునె మా మామ యొప్పటంచు
నిందొక రహస్యమేదియో యిమిడియుండు
వెలికిఁ బడనీక దాఁచిన విధముదోఁచె.

(అనుమఁ గ్రిందఁబడును.)

వీరుఁడు:—అన్నా! ఈరీతిఁ జింతించినమాత్రాన ప్రాణములు దక్కునా? ఈ ఘాతకులు మాత్రము దయఁ దలఁతురా? దయఁదలఁచి యధిపతియాజ్ఞోల్లఘనముఁ జేయుదురని మనము తలఁచఁదగునా? కెమ్ము. ఇట్టి క్రూరబాధకుఁ గారణమ్ము నే నెఱింగితి.

లక్ష్మణ:—తమ్ముఁడా! అదియేమి కారణము.

వీరుఁడు:—అన్నా! మనమేనత్త జగన్మోహిని మోహపాశనిబద్ధబుద్ధియై నన్నుఁ గోరి దుష్కులటావృత్తోపమానవాక్యంబుల నను వేఁడెను. గాఢపంకంబునఁ బడిన గజంబు యాడ్కిఁ గ్రిమివర్గపరిపూరితరక్తమూత్రసంకలితాసన్మార్గంబునఁ బడి పొర్లుట భూరిసంసరణకారణముగు హరిచరణ నిరంతరారాధనమఱవ పాతకముగాదని పలికితి. అయినను నను బలాత్కరించెను. కానివని యొన్నటికిని గాదని వదించి వెళ్లివచ్చితి. వచ్చునపుడు నాపైఁ బగసాధించెదనని పలికెను. అందుఁ ఫలంబిది.

లక్ష్మణ:—(అచ్చెరువంది) తమ్ముఁడా! ఆ జగజ్జాణ నన్నును బలాత్కరించి వివశమనోరథయై తన చాటునఁ గోరెను. ఇది యా సాహసి కృత్యంబు. సందియంబు లేదు.

(అగస్త్యుల ప్రవేశము.)

అగస్త్యు:—బాలకులారా! ప్రాణభీతిఁ జెందకుఁడి. మీ పురాకృతకర్మఫలంబు మీ కాజగన్మోహినీరూపమ్మున నగపడినది. మీకుఁ గాలపరిపక్వమయినది. పూర్వజన్మంబున జగన్మోహిని మదన యను నామంబుంది సుశీలుఁడను మునివరునిభార్యగ నుండెను. ఆమె మహాపతివ్రతయై యుండ మీరు దానికి విగతమనోభ్రాంతి మిమ్ము నామె చెఱచెనని ముందుమిందు మీ గురునకుఁ దెలిపితిరి. గురుఁడు క్రోధమునఁ జాగావున విమర్శింపక యా వనితను హింసించె. ఆ పతివ్రత శాపంబిది. శాపావధికాలము మీరెరు జగన్మోహిని ఉపసేవనచే విప్పుడే దక్కెను. మీరు మఱుజన్మంబున వసుదేవయశోదలకు ద్వారకఁ బుట్టి యుదేయారమ్మదాల్చి నీ కానాక మహాత్కారణంబున నీ దేశంబుఁ జేరి మీ యిరువురితోఁ జెప్పవాఁడగునితండు (లక్ష్మణుని జూచి) యీకరాయుఁడై పెంచి మహిషపురముకుఁ జేరిన రాజ్యంబంతయు నేకచ్ఛత్రాధిపత్యంబుగ స్వామతిసమ్మతంబుగ నేలును. దీని నెఱింగి సుఖంబుగ నారాయణధ్యానం బొనరించుచు ప్రాణంబులు త్యజింపుడు. నేఁ బోయివచ్చెద.

(నిష్క్రమణము.)

లక్ష్మణవీరులు:—(తెలివంది హరిని స్తుతింతురు.)

శా. శ్రీసంయుక్తము సిద్ధసేవ్యము మహాశ్రేయంబునై బ్రహ్మమై
వాసిజ్ఞాంది త్రిమూర్తిరూపములచే వ్యక్తంబునై యుందునుఁ,
వాసస్థానము గల్గఁ జేసికొని నిర్వ్యాపార సౌభాగ్యముఁ
భాసిల్లగను దివ్యతేజమును నేఁ బ్రార్థింతు నిత్యార్థినై.

(ఘాతకులం జూచి) ఓరీ ఘాతకులారా! మీ నలువందగినపని చేయుఁడి. ఇదిగో మా కంఠంబులు చలింపక నిలిచియుండెను.

ఘాతకు:—అబ్బా! ఏంత క్రూరమైన దీ కృత్యము. అయినను దప్పినచో మాకుఁ శాపంబువచ్చు.

(అనుచుఁ గత్తియెత్తుదురు తెరపడును.)

(నిష్క్రమణము.)

పూర్వార్ధమిది.)

శ్రీ

[illegible]

కర్త [illegible] - [illegible],

మాననీయకవి - [illegible] ఆచార్యులు వరదుఁడు.

[illegible]నాయకః:—

సీ. నెలదూపు [illegible] [illegible]

[illegible] బడిరి

కలువములనీ నెడు [illegible] గాంచి

[illegible] నాటఁ గలఁతఁ బడిరి

నిద్రాచి [illegible] [illegible] [illegible]

[illegible] బడిరి

విప్పయి చెలొవ్వ [illegible] గాంచి

[illegible] గప్పఁ బడిరి

తే. గీ. [illegible] [illegible] [illegible]

[illegible] గలవానఁ గాంచి

యులకు విలు [illegible] ముకులు కలకఁ బడిరి

[illegible] జాలము తాళఁజాల.

అ, ఆగా జిగిశైవి పెటారి విరిగుబ్బలమిటారి యొయ్యారి రాకన్నె సుబ్బరాజారిఁగోలుత వచ్చినతతిఁ గనులారఁగంటిని ఆ యన్నుమిన్నను గన్నులగని నతలినుండి దానియున్నవ కానుకన్న నన్నునై కన్నవన్నములం బదుచున్నాఁడను. ఆ వన్నెకాఁడిని గలయను మున్నునే జన్నినపున్నెమున్నదో లేదో యెఱుఁగను. ఔరా! ఆ చెలి చెలువంబు: భళిరా: వీయిందు వెన్నాడి యసియాడు పెంపుసయందంబు. సైరా! గరగరికలాడు లేటగరులగేరు ముంగురులసౌరు. శాభాసరే! చేపలరూపుమాపి మరుతూపుల దూపాడనోపు వాల్చూపు. అసురా! మిన్నుత్రోపగుల యొగిరపుఁబవిఁ కెలువారు చక్కెరలూడు వాతెర. ఏసురా! అల రువిలుకానిహుమ్మను[illegible]గేరు వలుకుతీరు. అదిరా; కుంభాలని యుం[illegible]

వసుదే:— సుతులారా! సంగమభూపాలుఁడు దేవగిరిలో తురకలబాధపడఁజాలక శిష్టకోటులయిన హరిహరబుక్కరాయాదులతోఁగూడి "ఆనెగొంది" యను పురిఁ జేరి యచటనుండ వారి యదృష్టవశమున మాధవాచార్యులను యోగీంద్రులు తారసిల్లినను గ్రహించి వారిచే విద్యా నగరసంస్థానమును స్థాపింపఁ జేసిరి.

కృష్ణ:— తండ్రీ! అటులయిన మనమా విద్యానగరము చేరి సురక్షితముగ నుందము.

వసుదే:— పుత్రులారా! ఆ రాజ్యము నిప్పుడు నిష్కంటకముగ లేదు. పదునాల్గవ శతాబ్దాంతమువఱకు ఆ రాజ్యము మనవారిచే జక్కఁగ రక్షింపఁబడుచుండెను. ఇటీవల తురకలబాధ యచ్చటను వ్యాపించినది. దక్షిణహిందూస్థానమంతయును బామినీసుల్తానులు వ్యాపించియున్నారు.

(మహాదేవసోమయాజి ప్రవేశము.)

(అందఱులేచి వారికి వందనములు సేయుదురు.)

మహాదేవసోమ:— శ్లో. స్వస్తి సమస్తవిప్రజన సాధనయోగ్య కృపాణపాణికిన్
స్వస్తి సమస్తదేవగణ సాధనయోగ్య సుకీర్తి వారికిన్
స్వస్తి సమస్తభూమిజన సాధనయోగ్య మృదూరువక్త్రికిన్
స్వస్తి నిశాంతసంశయపరిపాల యదూత్తమ నీకు నెప్పుడున్.

యదూత్తమా! వసుదేవా! నీవును నీ సుతులును క్షేమముగనుంటిరా. వసుదేవా! మీ ముఖభావంబులు వ్యాకులసూచకములుగ నున్నయవి. కారణంబేమి?

వసుదే:— బ్రాహ్మణోత్తమా! ఈ దేశంబు అత్యాచారములుగ తురకలచే నిస్సారమయినది. దానికిఁ జేరి కఠిన బామినీసుల్తానుల బాధ బలమాయెను. యాదవకులజులెల్లరు దిక్కులకొకరై పోయిరి. జన్మభూమినివదలను మన మొప్పము. ఒప్పదని యిచట మానముగనుండ నలవికాదు. ఏమి చేయుదుమని దుఃఖించుచున్నాము.

మ. సోమ:— వసుదేవా! కాలకర్మానుసారంబుగ మస్త్రములకు తెరువులు వసము గాఁ బెట్టవలెను. జననాయని యనెడియభిమానంబున గౌరవంబువీడి కాంతిదక్కి యవమానముల నోర్చి యుండుట క్షత్రియునకు న్యాయంబుగాదు. కావున మీరిచట కాంతిహీనతనుండు సరికాదు. నేను సర్వదేశంబులు సంచరించి వచ్చితిని. మనహిందువులకిపుడు ప్రవాదనీయు పుణ్యక్షేత్రంబు వాసయోగ్యంబని తలఁచితిని. నే నచటికేఁగ నిశ్చయించితిని.

వసుదే:— పుణ్యక్షేత్రంబులన్నియు నుత్తరహిందూస్థానమునగదా నున్నవి. మీచేఁ బలుకంబడిన రాజ్యమునం దేపుణ్యక్షేత్రములుగలవు?

మ. సోమ:— వసుదేవా! ఆ పుణ్యక్షేత్రమహిమ వినఁగోరెదవేని వినిచెదను వినుము. పూర్వము మచ్చరముపైఁ బెచ్చుపెరిఁగిన వింధ్యపర్వతగర్వంబు నిర్మూలింపఁజేసి పుడమికైఁ బడ ద్రోచిన మహాను భావుని యగస్త్యుని మహిమాతిశయంబు నీవు వినియుండువుగదా; వారు దక్షిణదేశంబు ప్రవేశించి వాతాపీల్వలులను రాక్షసులను వధించిన గాథ స్థలమ్ము నీకర్ణగోచరమయి

యుంచుము గదా. వారట్టి మహిమాపన్నృతి లోకజనులకై కాదించినపుణ్యక్షేత్రంబు నీలమంగళ నరసనుండెడి యర్కావతీ తీరమున నున్నయది. గౌతమమహర్షి కావేరీతీరమున శ్రీరంగ పట్టణంబున నుండి తపంబొనరించెను. మాలూరుక్షేత్రమునఁ గణ్వమహాఋషి తపంబొన ర్చెను. విభాండకమహాముని తపంబొనర్చిన మహాక్షేత్రంబు తుంగాతీరంబునఁ గల శృంగగిరి యచట యున్నయది. మార్కండఋషి భద్రాతీరంబునఁ గాండేయ యను క్షేత్రంబునఁ దపం బొనర్చెను. వసుదేవా! ద్వాపము నాటి హరిహరరూపంబులైన గుహాసురుని యణగార్చిన స్థానము తుంగభద్రాతీరమునఁ బ్రసిద్ధికెక్కిన హరిహరపురికదా; హిడింబాసురుని కడు బలశాలి భీముడు వధియార్చినది చిత్రదుర్గముకదా? బకాసురుని ప్రాణంబుఁ బాపినస్థానము రామ నగరికదా? మహిషాసురుని ఘోరహింసమాన్ప శక్తిరూపమ్మున భువిని జన్మించి యామహాసు రుని రూపుమాపిన స్థలమున్మా దేశంబుననుండు చాముండికదా! కార్తవీర్యార్జునునికతిమత్సర మునకుఁ గారణంబగు సురభి జమదగ్నివశమున సారభపురపరిసరప్రాంతమ్మునఁ గదా నివసించియుండెను. రేణుక తనయుగని దుర్మరణంబునకుఁ గుందించి హైహయులను శపించి సహగమనకర్మమొనరించిన పుణ్యక్షేత్రమచటనుండె చంద్రఘట్టపురము కదా; తండ్రిమరణమ్ము విని జామదగ్న్య విజృంభించి హైహయాధిపతియగు కార్తవీర్యార్జునుని కృతాంతునపురికిఁ బంపినస్థలము కోలారునందుగల కోలాహలమ్మ దేవాలయస్థానము కదా? పరశురామక్షేత్రంబు హిరేమంగళూరునుండు నతనిపరశువప్పడా దేవాలయమున నున్నది. అర్జునుండు తీర్థయాత్రా పరుఁడై సంచరించుచుండఁ జిత్రాంగదనుబాలి మోహించి వరించిన స్థానము చామరాజనగ రముకదా? ధర్మజరాజసూయార్థమున సహదేవుఁడు నీలునితో యుద్ధమాడి జయించిన స్థానము మాహిష్మతీపురముగదా? భారతంబున విరాటనగరముఁ బ్రసిద్ధికెక్కిన స్థలము మహిష పురి రాజ్యమునం గల హానగల్లు కదా: ఇట్టి పుణ్యక్షేత్రములచేఁ బ్రసిద్ధికెక్కి సంపదచే మించి పరాక్రమవంతులగు బాహుజన్ములకు నాటపట్టగు దేశంబు మీరు చేరు సంకేతముగనుండుఁడి.

యదు:— మహానుభావా! ఆ పుణ్యక్షేత్రమహిమాతిశయంబు సావధానుఁడై వింటిని. వినినప్పటినుండి యది రోఁమిరయా పతిశేసి యుత్సాహంబు నాకుఁ గలిగెడు. ఎప్పుడెప్పుడా దేశంబు గనులారఁ జూచె దనో యను కుతూహలంబు బుట్టుచున్నది.

సోమ:— (యదురాయని ముఖంబెగాదిగఁ జూచి) యదురాయా నీ హస్తమందిమ్ము. చూచెద. (యదురాయని హస్తము తిలకించి) (వసుదేవునిఁ జూచి) వసుదేవా! ఈ బాలునకు సాముద్రికలక్షణంబు లున్నయవి. సంపద్రేఖయు పూర్ణముగ నున్నయది. పూర్ణాయువయి పుత్రవంతుఁడయి యితఁడు రాజ్యమేలును. [మరల యదురాయని జూచి వసుదేవుని దిక్కు తిరిగి] వసుదేవా! మఱియొక విశేషము.

వసుదే:— బ్రాహ్మణోత్తమా! అది యేమి.

సోమ:— ఇతఁడు సర్వసమర్థులను సంభావించుచుండును. ఇట్టిసాముద్రలక్షణాకాంతుని నిచట నుండి కొని యుంట ధర్మము గాదు.

వసుదే:— విప్రవరా! మాకు నెన్నఁడు తెలియని రాజ్యమున కెటుపోనగు? అరణ్యవాసంబునకు ధర్మజులకు ధౌమ్యుండుండుంబోలె మీరనుగ్రహించి మాకు మార్గదర్శకులైనచో మాయెడల మీరు మహోపకారం బొనరించిన వారగుదురు. అటు చేయుదురని నమ్మి వందనమ్ములిడెద.

సోము:— వసుదేవా! నన్నింత బతిమాలనేల? నేను నా దేశంబునకుం బోవ నిశ్చయించినాను. రేపు శుభదినంబు. వెళ్లెదను.

వసుదే:— మహాత్మా! అటులైన మేమును వచ్చెదము. (కుమారులం జూచి) సుతులారా! నేఁటికి మాకీ పురి ఋణానుబంధంబు దీరెను. రేపటిదినంబుననే మనము వెళ్లవలెను.

కృష్ణు:— తండ్రీ! సర్వము దైవాధీనము. మానవుఁడు యత్నించువాఁడు. దానిని ఫలింపఁజేయువాఁడు దైవము. కావున మనము చేయఁదగినయత్నం బా దేశంబునకుఁ బోవుట. అచ్చట మమురక్షించువాఁడు శ్రీపరమేశ్వరుఁడు. కావున వాని పైభారము మోపి మనము వెళ్లుదము.

సోము:— ఈ బాలుఁడు కేకి. ఇతఁడెల్లకాలంబు రామునకు లక్ష్మణుఁబోలె యదురాయనికి ననుంగు తమ్ముఁడై వర్ధిల్లును. నేఁ బోయి వచ్చెద.

(నిష్క్రమణము.)

ద్వితీయ రంగము.

యదురాయఁడు - సోమయాజి.

(ద్వారకలోనుండిన యన్నిమతములవారు.)

యదురాయఁడు:—

చం. ధరణిసురోత్తమా కడుముదంబొనఁగూడెను నా మనంబునన్
గురుతరభక్తి మీపలుకు గోరికమీరఁగ వింటి నవ్యమై
సురుచిర సౌఖ్యసంపదల శోభిలు దేశము గాంచు టెప్పుడో
త్వరితగతిన్ జనంగవలె దైవము మాకొనఁగూర్చు నంతయున్.

సోమయాజులవారూ! అది యేమిచిత్రమో గాని నిన్న మీ రా నవీనదేశచరిత్ర తెలిపినప్పటి నుండి నా కా దేశము చెప్పెడో మాఁ నట్లు భ్రాంతి కలిగినది. ఎపుడా దేశంబు చేరుదునో యను కుతూహలంబు వృద్ధి చెందుచున్నది. మహాత్ములార! ఇంతవఱకు నేనే మతవిచారంబును జేసి యెఱుంగను. ప్రపంచంబున నెన్ని మతములున్నవి? వారి మతసిద్ధాంతము లెవ్వి. వివరించి నాకుఁ దెలుపుదురా?

సోము:— యదురాయా! నీకీబుద్ధి కలిగినందులకు నేను సంతసించితి. ప్రపంచంబునఁగల మతములనెల్ల వివరించి వారిసిద్ధాంతములు తెలుపవలెనన్న వత్సరంబులు కొలఁది కాలంబు పట్టును. కొన్ని మతములవారు మా పురియందున్నవారు. వారును మీ యాజ్ఞగైకొని మీ వెంట వచ్చుటకు సిద్ధులైనారు. తమయానతి వేఁడుటకై వెలి నిలిచినారు.

యదు:— సోమశాస్త్రీ! వారు పిలిచినవసేల రావిండు.

సోమ:— [లేచి పోయి ప్రక్కననిలిచి] అయ్యలారా! ఒకరొకరు రండి. [అనిపిలుచును]

అద్వైతబ్రహ్మశాస్త్రి:— [ప్రవేశించి]

చం. జయమగుఁగాత, యీ నృపున, సంపదలెత్తఱిఁ గల్గుఁగాత; భూ
రియశము నాయురున్నతుల, నృష్టియొసంగెడుఁగాత, సేవకుల్
నయవినయ ప్రచారులయి నచ్చికనుండుదు గాత; ధారణీ
నియతినిఁ బ్రోచునట్టి మతి, నీకిడుఁగాత మహేశుఁ డెన్నఁడున్.

[అనుచు ఫలమంత్రాక్షతలిచ్చును.]

యదు:— [వందనంబిడి] శాస్త్రులవారూ! తమరాకకుఁ గతంబేమి?

శాస్త్రి:— యదురాయా! మీరీ దేశంబువసలి దక్షిణంబునఁగల పుణ్యక్షేత్రములకుఁ బోవుచుండి యిని మీవెంట నేనును మా మతమువారందఱు రా నిశ్చయించితిమి. ఇదియె నా రాకకుఁ గతము.

యదు:— శాస్త్రులవారు మీ మతమెద్ది? అప్పటి మీ మతమువా రెవరున్నారు.

శాస్త్రి:— యదురాయా! మే మద్వైతులము. స్మార్తులము. మన్మత స్థాపనాచార్యులని యనుచుండి శృంగగిరియందు శారదాపీఠము స్థాపించిన శ్రీ శంకరాచార్యుల దేశమిది. అప్పటినుండియు వారి శిష్యులందఱు మా మతమువారు.

యదు:— శాస్త్రులవారూ! మీ మతసిద్ధాంత మేమి?

శాస్త్రి:— అయ్యా! దానిఁ దెలుప నెన్నో వత్సరంబులుపట్టును. ముఖ్యమైన దొకవిషయము దెలిపెద. సత్యమైనపదార్థము బ్రహ్మము. బ్రహ్మకల్పితము మాయ. మాయతోఁగూడిన బ్రహ్మ పురుషుఁడనఁబడును. వానిచేఁ జేతనాచేతన పదార్థములు పుట్టును. మాయను నశింపఁజేసిన జీవి బ్రహ్మములో నైక్యమగు. అట్టిదశ మోక్షమనఁబడును. మాయతో నావరింపఁబడి భ్రమించుట సంసారము. ఇదియె మా సిద్ధాంతము.

యదు:— ఈ మతము చక్కఁగనున్నది. అయినను కష్టసాధ్యము.

(విశిష్టాద్వైతసింహుల ప్రవేశము.)

[వారికి వందనంబునిడి] ఆచార్యులవారూ! తమరాకకుఁ గతంబేమి?

ఆచా:— అయ్యా! అద్వైతబ్రహ్మలరాకకుఁ గతమేమో యదియె నారాకకుఁగతము

యదు:— ఆచార్యులవారు మీవారా దేశంబున నున్నవారా?

ఆచా:— యదురాయా! ఆ దేశముననుండు వారనేకులు మా మతమువారు.

యదు:— అయ్యా! మీ మతమెద్ది? ఎవరుస్థాపించిరి?

ఆచా:— యదురాయా! ఆంధ్ర - చోళ - పాండ్య - కేరళ - కాదంబ - లాటవిరాటరాజులను జయించి చాళుక్యులనువంచి త్రిభువనమల్లియను బిరుదునంది హొయిసాలా బల్లాలకులమ

కపుఁజేరిన విష్ణువర్ధనుని నరసనుండిన జైన పండితుల నోడించి సర్వ దేశములఁ దమకీర్తి వ్యాపింపఁజేసిన శ్రీ రామానుజాచార్యులవారి శిష్యులందు ముఖ్యదేశమిదికదా?

యదు:— ఆచార్యులవారు! మీ మతముపేరేమి. మీ మతసిద్ధాంత మేమి?

ఆచా:— అయ్యా! మా మతము విశిష్టాద్వైతమతము. ఇందు ఆత్మ ప్రకృతి పరమాత్మయను మూఁడు పదార్థములున్నవనియును మూఁడునుఁ జేరిన భగవంతుఁడనియును సృష్టికిమున్ను ప్రకృతియు ననేకములయిన యాత్మలు గలిగియుండుననియును నవి దృశ్యములుగాకయుండినందున భగవంతుఁడు వానిని గోచరింపఁజేసినది సృష్టియని పిలువఁబడుననియు నాత్మ పరమాత్మకంటె భిన్నమైనదనియును దానికి జననలయములు లేవనియు పుణ్యకర్మవశంబున నాత్మకు వైకుంఠప్రాప్తి కలుగుననియును నచట నాత్మ పరమాత్మవంటి రూపముదాల్చి భగవత్సేవఁ జేయుచుండుననియును మా గురువులవారి సిద్ధాంతము.

యదు:— ఇదియును గష్టసాధ్యము.

(ద్వైత ఆనందతీర్థాచార్యుల ప్రవేశము.)

(వందనముఁజేసి) ఆచార్యులవారు. మీరా దేశంబున నున్నవారా! మీ మతమెద్ది? మీ మతసిద్ధాంతమెద్ది?

ఆచా:— అయ్యా! మా మతమువారు నచటనున్నవారు. మాయావాదుల నెల్లరిని వాదమున మటుమాయఁజేసి సర్వదేశంబులు సంచరించి యచట మతములను స్థాపించిన శ్రీమధ్వాచార్యులవారు మాగురువులు. మా మతము ద్వైతమతము. జగత్తు సత్యము. జీవాత్మ పరమాత్మలకు భేదముకలదు. శ్రీహరి సర్వోత్తముఁడైన దేవుఁడు. జీవాత్మలు శ్రీహరి కింకరులు. జీవాత్మలకు మోక్షము తారతమ్యముపహించి యుండును. జీవాత్మ పుణ్యకర్మచే శ్రీహరి సామీప్యస్థితి వహించు. ఇదియె మా సిద్ధాంతము.

యదు:— ఇది తెలిసికొన సులభముగనున్నది.

(వితండవాద పంతులు ప్రవేశింతురు.)

అయ్యా! పంతులు మీరేమతమువారు. మీ మతసిద్ధాంతమేమి? మీ జనులాదేశంబున నున్నవారా?

వితండ:— అయ్యా! మాది చార్వాకమతము. మా మతమువారికి దేశమాదేశమననేల. సకలదేశంబులందును వ్యాపించినారు. మా మతము నొకరు స్థాపించినవారుకారు. వారి వారిబుద్ధి చమత్కృతిచే స్థాపింపఁబడునట్టిది.

యదు:— అయ్యా! ఆ మతసిద్ధాంత మేమి?

వితండ:— మతసిద్ధాంతమా? ప్రత్యక్షముగ నుండునది తప్ప మిగతది ప్రమాణముకాదు. కావున ఆకాశ మొకభూతముగ మేము నమ్మము. ఆత్మలేదు. దైవము లేదు. మోక్షములేదు. స్త్రీభోగము సంతోషము. దరిద్రము దుఃఖము. కావున యెట్లులయినను ద్రవ్యమార్జించి స్త్రీ

భోగముండుచుండవలెను. ముక్తియన మరణము. భస్మీభూతమైన దేహము మరలఁబుట్టదు. ధర్మార్థ కామమోక్షములని యితరులు పలికినవానిలో "అర్థకామములు" నిజము. ధర్మ మోక్షములులేవు. పరలోకమనునది మిథ్య; తత్వగుణసంబంధములచే శరీరమగును. తత్వగుణ క్షీణమున మరణము సంభవించును. దుఃఖభీతిచే నింద్రియానుభవము వదలుట యవివేకము. ఇట్టిది మా సిద్ధాంతము.

యదు:— అయ్యా! ఇట్టిదిసైత మొకమతమగునా?

వితండ:— ఏమండీ! అటుపలికెదరు. ఏ మతాచార్యులువచ్చి నన్నెదిరింగుకో రానిండు. వారినొక క్షణంబునఁ బడఁగొట్టెద. కంటికి నగపడని విచిత్రవార్తలు తెలిపి జనులను మోసము చేయుచున్నారు. ఎవరు వాదమునకువచ్చెదరో ముంగిటరానిండు.

మధ్వా:— ఏమీ! వితండవాదీ! వాదమునకుఁ బిలిచెదవా! నిమిషములో నీనోటిపండ్లు విఱుగఁగొట్టనా?

వితండ:— ఇది మంచివాదము.

యదు:— అయ్యా! వితండవాదీ! నీ మత మతిదూష్యము. చర్చకుండఁదగిన మతమగునుకాని యాచరణకు గ్రాహ్యముకాదు. అయినను మా వెంటరండి.

వితండ:— అయ్యా! అటులచేయనుఁడి. నాకుఁ బ్రత్యక్షంబుగ దైవమును జూపునంతవఱకు నా మతంబు నే వదలను. మీ వెంటవచ్చి మీ మతమువారితో వాదించుచుండెద.

(విభాకరాచార్యుల ప్రవేశము.)

యదు:— [నమస్కరించి] విభాకరాచార్యులవారూ! మీరును నావెంట రానెంచితిరా? మీకాలక్షేపంబునఁ గావలసినవారయిన నున్నవారా? మీ మతము పేరేమి? దానిని స్థాపించినవారెవరు? ఆ మతసిద్ధాంతమేమి?

(గోపీచందన మూర్ధ్వపుండ్రముగ ధరింపవలెను.)

విభాక:— యదురాయా! మా మతమువారెవరయిన నచటయున్నవారో లేరో తెలియదు. ఏ మహానుభావుఁడు తన్ను పరిభవమొనరింపవచ్చిన సన్యాసి భోజనంబునకై తన యింటిచెంతనున్న వేపచెట్టులో రాత్రి సూర్యుఁడుదయించులాగొనరించెనో యా నింబార్క పరనామంబునఁ బ్రసిద్ధికెక్కి సూర్యసిద్ధాంతమును రచించిన భాస్కరాచార్యులుకారా మా మతస్థాపకులు. అయ్యా మామతమువారు రాధాకృష్ణులను జీవాత్మ పరమాత్మలుగ నెంచి జీవాత్మను నాయికగాను పరమాత్మను నాయకుఁడుగాను బూజింతురు. ఇట్టిభక్తియుతమైన యర్చనయే మోక్షసాధనమని మేము దలంతుము.

యదు:— ఇది భక్తిమతము. అయ్యా మావెంటరండి.

కామేశ్వరపంతుల ప్రవేశము.

అయ్యా! కామేశ్వరపంతులు రండి. మీ మతమెద్ది? దానికర్తలెవరు? దానిసిద్ధాంతమేమి? వినఁగోరితి. తెలిపెదరా?

కామే:— అయ్యా! మాది శాక్తేయమతము. రుద్రుఁడు దీనికిఁగర్త. సమస్తమునకు శక్తి యాదికారణము. జీవాత్మలు శక్తితేజములు. స్త్రీభోగమానందము. అటి యానందమే పరమము

స్త్రీలను విధిప్రకారము పూజించి భోగింపవలెను. పంచమకారములను జక్కగా సాధింపవలెను. మద్యము జ్ఞానరసము మాంసము మోక్షద్రవ్యము. ఇదియె మా శాక్తేయ సిద్ధాంతము.

యదు:— ఇది కామభోగసిద్ధాంతము. ఇదినింద్యము. పంతులుగారూ మీ యిష్టానుసారము మీరెచటనైన నుండనగును. మా వెంట వచ్చినరండి.

శా॥పం:— పెద్దలనుండి మేమనుసరించు మతమిది వదలుటకురాదు. మీవెంట నేనువచ్చెద. [వెళ్లిపోవుచు] ఈ మతము లోపలు రుచ్యమని యనుసరించినను వెలివేసికొనుటకు సిగ్గుపడియెదరు. మూర్ఖులీజనులు.

ధీమంతప్ప ప్రవేశము.

యదు:— రండీ ధీమంతప్పగారు! మీరును మావెంటవచ్చెదరా? అయ్యా! మీ మతమెద్ది? మీ మతసిద్ధాంతమేమి?

ధీమంత:— అయ్యా! మాది బౌద్ధమతము. శుద్ధోదన మహారాజు పుత్రుడగు బుద్ధుడు దీనిని స్థాపించెను. దీనిసిద్ధాంతమేమన స్వభావశక్తివలన జీవరాసులుదయించి లయమొందును. ప్రకృతియె శక్తి. పశ్చాత్తాపము భూతదయ పావనత సత్యము నీతి, యివికలిగియున్న యుత్తమజ్ఞానంబు గలుగును దానిచే నిర్వాణంబు సిద్ధించు. దృశ్యప్రపంచము క్షణికము. నశ్వరము. పదార్థములన్నియును దుఃఖస్వరూపములు. సమస్తమును నశ్వరములు కావున శూన్యస్వరూపము తత్వము. మరల శరీరము బాధకు మూలస్థానము బాధకు కారణము కాదుము. కామమణచుటచే బాధతొలగును. జ్ఞానము తత్సాధకమై యుండును.

యదు:— ఇది యుత్తమమయిన మతమగుగాని దైవమును నిరాకరించుట చేత సమ్మతము గాదు. ఈ మతావలంబనచే సర్వులు సన్యాసత్వము గోరువారగుదురు. మతమునందు లోకబాహ్యమయిన కృత్యంబు లేదు. ధీమంతప్పగారూ! మీ రవశ్యకముగ మా వెంటరండు.

ఆరాధ్యమూర్తి ప్రవేశము.

[వారికి నమస్కరించి "కూర్చుండుడి" యని పలికి] ఆరాధ్యమూర్తులవారూ! తాము పెద్దలు. మావెంట రాదగినవారు. వత్తురని వేడెద. స్వామీ! తమ మతము పేరేమి? తమ మతసిద్ధాంతమేమి? సిద్ధాంతకర్తలెవరు.

ఆరాధ్య:— యదురాయా! మా మతము వీరశైవమతము. దీని శ్రీ సదాశివుడుద్భవింపజేసెను. బసవేశ్వరులు లోకమునందు వ్యాపింపజేసిరి. సదాశివుడు పంచముఖములచే జగత్సృష్టి నొనరించెను. ఆముఖము సద్యోజాత, వామదేవ, అఘోర తత్పురుష, ఈశాన, యను నామములచే ప్రసిద్ధికెక్కినవి. ఈశానమూర్ధ్వమందును, మిగతవి నలుదిక్కులందు నుండును. నలుముఖముల వీరశైవ బ్రహ్మక్షత్రియ వైశ్యశూద్రులు పుట్టిరి. ఈశానముఖమునుండి గణాంగులు లింగాంగు లుద్భవించిరి. ఆ లింగాంగులు తమయిష్టలింగము తమపతులుగా దలంతురు. ఆ సదాశివుడే లింగమూర్తిగ నుండును కావున మేము దానిపెడతొగక నరననుంచికొని భజించుచుందుము. కల్యాణనగరంబున బ్రాహ్మణవంశములో బసవేశ్వరులు పుట్టి పండితులై యిష్టలింగదీక్షవహించు వారికి నుపనయనాది కర్మలు కూడదని నిర్ధరించిరి. బిజ్జలమహారాజు కాలమున నీ మతంబు వ్యాపించెను.

యదు:— కష్టములేక మోక్షము కరతలామలకముగ నుండు మార్గంబిది. దైవసాన్నిధ్యంబెల్ల కాలంబు శరీరికిఁ గలిగియుండును. సులభముగ నలుగురు నాచరించుటకు సాధ్యముగ నుండఁదగినది యీ మతము. ఎట్టివారును దీని నవలంబింపనగును. దైవసాన్నిధ్యమెల్ల కాలము స్మరణలోనుండు టంబట్టి నీతిబాహ్యములగు పనులు జనులాచరింపరు. ఆరాధ్యులవారూ; తాము మావెంటనే యుండి యప్పుడప్పుడు మీ మతవిచార చర్చచేయుచుండుడని నా ప్రార్థన. [సోమయాజులనుం జూచి] సోమయాజులవారు ఈరాత్రి వర ప్రయాణంబు సలిపి రేపటి యుదయంబున నే వెళ్లుదము. ఆదేశమంతయు సంచరించి పుణ్యక్షేత్రంబులఁ జూచి మనహృదయ సమ్మతమగు స్థలమునసిలిచి యచట ముందుమార్గంబు వెదకుదము.

సోమ:— యదురాయా! నీ యిష్టానుసారంబు సలిపెదము.

యదు:— అటులయిన నీ దినంబున నే యందఱు ప్రయాణసిద్ధులుగండు. ఇపుడు పోయిరండు.

[నిష్క్రమము.]

తృతీయ రంగము.

వసుదేవుఁడు - యదురాయఁడు - కృష్ణరాయఁడు - సోమయాజి.

వసుదే:— [సోమయాజులంజూచి] ధరణీసురోత్తమ! ఈ దేశవిచిత్రం బగణ్యంబుగ నున్నయది.

సీ. భూలలనామణి భూషణావళిఁబోలె
దక్షిణదేశంబుఁ దనరఁగంటి
నాయకమణి భంగి నవ్యకాంతుల హెచ్చి
యున్నదీ దేశము నెన్నఁదరమె
ఎప్పుడుఁ గాంచిన ముచ్చట గుల్కెడి
దేవాలయంబులు తేజరిల్లు
గగనచుంబిత భూరినగ వాటికలమించి
కంటికి విందుగ గాననయ్యె

గీ. ఇట్టిదేశంబు నేఁగని యెఱుఁగ మున్ను
ఎట్టిమహనీయులీ భాగమెల్లనేలి
యెన్నికకు నెక్కిరో దాని నెఱుఁగ మదిని
గోరినాఁడను తెల్పుఁడీ కోర్కెమీఱ.

భూసురోత్తమా! సముత్తుంగరంగద్భంగ సంఘటితంబగు సముద్రమునుండి వెలిదీసిన యిలనుబోలె ననుకరించిన దేశంబు జామదగ్ని నివాసస్థానమని పలికితిరిగదా; ఆ దేశమేలిన మహానుభావులెవరు?

సోమ:— యాదవోత్తమా! ఆ దేశమును ప్రారంభమున నేలినవారు కదంబులు. తద్వంశవారిధి రాకాసుధాకరుఁడు త్రిలోచనకదంబుఁడు. తజ్జన్మంబత్యంతాద్భుతకరంబు. పార్వతీపరమేశ్వరులు జామదగ్నిచే నార్జింపఁబడిన నూతన భూతలంబు జూడవచ్చినతఱి వారి విహారోత్సవ జనితవీర్యంబు తత్సమీపగతకదంబ తరుమూలంబుఁజేర నం దామహానుభావుం డుద్భవించెను. పిదప సార్వభౌముఁడై హైగా తుళువ మొదలగు పశ్చిమసముద్రతీర దేశంబెల్ల నేకచ్ఛ

స్థానాధిపతిగ నేలి ప్రఖ్యాతిఁగాంచెను. అహిచ్ఛత్రమునుండి యనేక భూసురోత్తములఁ రప్పించి వారికనేకాగ్రహారంబులిచ్చి యష్టాదశాశ్వమేధ యజ్ఞంబు లీసంతతివారొనర్చిరి. పిమ్మట చాళుక్యరాజు లయోధ్యనుండి దక్షిణ హిందూస్థానంబు చేరిరి. కృతవర్మయను చాళుక్యుఁడు కదంబులనుజయించి తద్దేశంబు తానేలెను. సూర్యవంశజులగు చేరులు కణ్వాయన సగోత్రులై ధర్మయాత్రమునందు స్కంధపురి ముఖ్యపట్టణంబుగ నొనరించుకొని మహాపరాక్రమవంతులుగ నేలుచు చాళుక్యులతో ఘోరయుద్ధంబు సలుపుచుండిరి. వీరి దేశంబు కొంగణి దేశంబని ప్రఖ్యాతిఁగాంచెను. వీరు జాహ్నవీ కులజులని గంగవంశజులనియును పేరుగాంచిరి. శాలివాహన కులోత్పన్నులయిన రాజులనేకులు గోదావరీతీరంబుననుండి కాంచీపురమువఱకు వ్యాపించి పల్లవుల నోడించిరి. ఈ పల్లవకులములోఁ ద్రిలోచన పల్లవ మహారాజు ప్రసిద్ధిగాంచెను.

యదు:— బ్రాహ్మణోత్తమా! చాళుక్యు లయోధ్యనుండి వచ్చిరని వచించితిరే. వారేకాలంబునవచ్చిరి? ఏదేశంబునేలిరి?

సోమ:— యదురాయా! చాళుక్యులు చంద్రవంశజులు. ఈ వంశపు వారయోధ్యలో నేఁబదియొక్కరు సంతతులు వారేలి నాల్గవ శతాబ్దంబున నే కారణంబుననో నర్మదానదిదాఁటి కల్యాణనగరంబు వచ్చిచేరిరి. అచ్చట రాజ్యము స్థాపించి కుంతలదేశాధిపతులని పేరొందిరి. ఆకాలంబున వారు కాలచూరులను కదంబులను పల్లవులను జయించిరి. చాళుక్యవంశమునకుఁ జేరిన విక్రమార్కుని చరిత్రంబతి విచిత్రంబు.

యదు:— విప్రవరా! చాళుక్యులు కాలచూరులను జయించిరని వచించితిరే; కాలచూరులెవరు?

సోమ:— యదురాయా! కాలచూరులు హైహయవంశజనితులని ప్రసిద్ధి. వారి వీరత్వశూరత్వము లసదృశంబులు. వారు యుద్ధంబునకుఁ బోవుతఱి భార్యల మంగళసూత్రంబులు చేతఁగట్టుకొని వెళ్లుదురు. యుద్ధంబునకుఁబోయిన యోధుఁడు జయముగాంచవలెను. కానిచోఁ బ్రాణము త్యజింపవలెను. ఇదియె వారి ప్రతిజ్ఞ. బిజ్జలుని కాలమువఱకు వీరు జైనమతస్థులైయుండిరి. పిదప బసవేశ్వరుఁడీ రాజులను లింగాయతులుగ నొనరించెను. ఈ మతమిప్పుడు కర్ణాటకదేశమంతయు వ్యాపించినది.

యదు:— మహాత్మా! పుణ్యాత్ముల చరిత్ర లెన్ని విన్నను వీనుల తనివి తీరకయున్నది. హొయిసాల బల్లాళులిప్పుడు మేముందురాజ్యంబు నేలిరని మార్గమ్మున మీరువచించితిరే? వారెవరు? ఏ జాతికిఁ జేరినవారు? వారీరాజ్యంబెటు లాక్రమించిరి?

సోమ:— యదురాయా! ఈ బల్లాళులు యాదవవంశమునకుఁ జేరిన చంద్రాన్వయ క్షత్రియులు.

కృష్ణుఁడు:— బ్రాహ్మణోత్తమా! ఈ బల్లాళులకు హొయిసాలాయను నామంబేలకలిగెను?

సోమ:— కృష్ణరాయా! అది యతివిచిత్రంబైన కథగనున్నది. ఈ బల్లాళవంశజులలో నొకరాజు నామధేయంబు 'సాల' యనియుండెనట. ఆకాలంబున శశాంకపురిజనులు వాసంతికోత్సవము జరుపఁ దత్సమీపముననున్న పర్వతవాసినియగు కాళికను బూజింపఁబోయియుండ నొక భీకర శార్దూలంబు వారిపైఁబడి హింసించెను. దానికివెఱచి జనులు వాసంతికోత్సవంబు జరుపరైరి. పిదప యివ్వార్త సాలరాజువిని దేవీపూజఁ దానొనర్తుననిపోయి తదర్చనాధీన మానసుఁడై యున్నతఱి శార్దూలంబు ఘోరారావంబొనర్చుచు రాజుపైఁబడ నగోచరుఁడుగ నున్న యతి శిరోమణి యొక్కండులేచి "హొయిసాలా" యని కర్ణాటక భాష నుచ్చరించి యొకయాయుధము రాజుముంగిట వేసెనఁట. ఆ కృపాణంబుచే రాజు

వ్యాఘ్రమును ద్రుంచెనట. ఆకాలమునుండి తద్వంశజనితులకు హొయిసాలా వారని నామము.

యదు:— సోమయాజులవారు! చరిత్రలు వినఁ గుతూహలంబుగలవారికి మీవచనజాలం బమృతాలవాలమై సుఖమొనర్చును. ఈ హొయిసాలా బల్లాళులిప్పుడున్నారా?

సోమ:— యదురాయా! బలహీనులయి యచటనచటనున్నవారు. మా సమీపముననుండు 'హాదినాడు' యను దేశంబొకటి రిపుడేలుచున్నవారు ఏమియుండిన నేమి ప్రయోజనము. రాజులు నిర్వీర్యులగు కాలమును తటస్థించెను. ఈ హొయిసాల బల్లాల రాజవంశజాలిపుడు కొన్నిసంతతులుగ నేదోయొక కారణంబునఁ బిచ్చివారగుచున్నవారు.

యదు:— స్వామి! ఏమి కారణము. సంతతివారందఱు పిచ్చివారగుటకు మహాకారణంబెద్దియో యొకటియుండవలెను.

సోమ:— యదురాయా! కులాంగనశాపంబు దానికి మూలకారణంబని కొందఱు పెద్దలువచించిరి.

యదు:— విప్రోత్తమా! ఏకులాంగన యేమివరికే కారణంబున నట్టిశాపంబిచ్చెను. ఈవార్త వివరముగ వినఁగోరితి. తమరు నాకది తెలిపి కృతార్థునిఁ జేయుదురని వేఁడెద.

సోమ:— యదురాయా! పదుమూఁడవశతాబ్దంబున వీరనరసింహరాయఁడీరాజ్యంబేలుచుండెనఁట. అతఁడు వృద్ధదశలో వయోరూపసంపన్నయగు జవ్వని జగన్మోహినియను దానిని పెండ్లియాడెనఁట. వీరనరసింహరాయని చెల్లెలు తనమగని చెంబేనాజను శత్రువులు సంహరించి దేశమాక్రమించినది చూచి యుండుండఁజాలక తనసుతులగు లక్ష్మణ వీరులతో సోదరునియిల్లు చేరెనఁట. అంతా జగన్మోహిని లక్ష్మణ వీరులను మోహించి బాధించి వ్యర్థమనోరథురాలయి వారిపై దురాగతంబు మోపి రహస్యంబుగఁ దనమగనియానతిచే వారినిఁ జంపించెనఁట. వారి తల్లి పుత్రశోకంబున నందురుడు విమర్శచేయక వినయవివేకులగు సుతులను నాహా చంపించెనను కోపమునఁ దత్సంతతివారెల్లపురుషులు పిచ్చివారై చచ్చెదరుగాకమని శాపంబిచ్చి కన్నీరుగార్చుచుఁ బుత్రశోకంబున ప్రాణము చాలించెనఁట. ఆకాలంబుననుండి యీ హొయిసాలా బల్లాలులు రాజ్యమునకువచ్చిన కొన్నివత్సరంబులలో నేదోయొక కారణంబునఁ బిచ్చివారగుదురు. ఇదియ వీరిచరిత్రంబు.

యదు:— (ఇంచుక యాలోచనాధీన మానసుఁడై కృష్ణరాయనిఁజూచి) సోదరా! ఇదియెంత దుఃఖకరమైనవార్త. అయ్యో! ఆ తల్లి యక్కాలంబున నెంతయడలెనో కదా.

కృష్ణరా:— అన్నా! పూర్వజన్మ కర్మఫలానుభవంబెవరికిఁ దప్పును? సోదరా! ఈ వార్త వినినప్పటినుండి నా మానసంబు వ్యాకులాయత్తమై యేమియుఁ దోఁపకయున్నది. కారణంబేమో తెలియఁజాలను.

యదు:— అనుజా! నాకు నట్టులనేయున్నది. ఏమియుఁ దోఁపదు. అయినను మనమిచటనిలిచి యీ రాజ్యస్థితిగతులను దెలిసికొని కర్తవ్యంబు ముందు విచారించికొందము. (సోమయాజులనుఁ జూచి) సోమయాజులవారూ! మనకు సంధ్యావందన సమయంబాయెను వెళ్లుదమా.

వసుదే:— బ్రాహ్మణోత్తమా! ఈ స్థలంబు మనవసతికి యోగ్యమైయున్నది. జననభూమి వదలివచ్చిన వారికి నరణ్యమేమి? జనస్థానమేమి? ఇచటనే కొన్ని దినంబులు నిలుతము.

సోమ:— ఏనురాయా! మంచిది. అటులొనరుము.

(నిష్క్రమము)

శ్రీ

[illegible]

[illegible]

[illegible] పరదు:డు.

[illegible]:—

సీ. "నెలరూపు [illegible]

[illegible] బడితి

కలుషములనీ [illegible]

[illegible] నాటc గలcగc బడితి

నిద్రాచి [illegible]

[illegible] బడితి

విప్పయి చెలొ్వప్ప [illegible]

[illegible] నప్పు: బడితి

తే. గీ. [illegible]

[illegible]

యులపు [illegible] బడితి

[illegible] కల్కి [illegible].

అ, [illegible] సబ్బరాజు [illegible] వచ్చినతలc గనుబాగcగంటిని అ యన్నుమిన్నను గన్నులసనితలనుండి దానియున్న వ [illegible] నన్నునై కన్నవన్నములం బడుదువ్వాcడను. అ వన్నె [illegible] గలయాన మున్ను నే జన్నినప్రన్నెమున్నదో లేదో [illegible]. [illegible]! అ చెలి చెలువంబు: భళిరా: [illegible] వెన్నాడి యసిరయాడు [illegible]. సైరా! గరగరికలాడు [illegible] గేరు [illegible]. శాబ్బరే! చేcపలరూపుమాపి [illegible] వాల్చాపుం. అసురా! మిన్నుత్రోపగుల [illegible] తెలువారు [illegible]. [illegible]! అల [illegible] వలుకుటీరు. [illegible]

గారుల తెమకంత్ర నడలనడకింతు నడక. అట్టి యంతఃపురజాగను ననవిలుకాని కలయికలో గలదని యీ నా మేనుండ నేమి నుండ నేటి. అయ్యో! ఆకన్నె కలువల తోని కొలమున బుట్టినది. సనా! మిన్ను మన్ను లన్నియు బొట్టుగల మన్నీసి పెన్ను నియుక్తపోయి పుట్టిన మినుబాకతో యున్న కొలము వాడవు. మా యుగపు కలయిక రెంటుకుముడు ... అచాన కంప్తి యీ మాటవిన్న [illegible] నా? కొను కైకొనునా? కైకొనఁడేని యీ చెలి నా యెడఁగ [illegible] యీ నా పగలతెలతీసు తెలియక వెళ్లాపిన్ని వాఁడై [illegible] మంపులిచ్చు [illegible] లో [illegible] వలె మండంటునా! ఏమి సేయుదు. [illegible]. [illegible] తెలియ [illegible]. అంతఃటను కూన్న పై బయంటి [illegible]. (అనుటఁ పడఁ టింపి [illegible] పయుంపును.)

(నాగభూషణ [illegible] - వరదుఁడు ప్రవేశింతురు.)

నాగా:— ఓరీ! వరదా! [illegible] [illegible] యింపు లేదు. ఇంపను నిదుర లేదన్న [illegible].

వరద:— స్వామీ! [illegible] [illegible] [illegible] [illegible] [illegible] గదా?

నాగా:— ఏమియిచ్చినను కుదురకున్నది. ఇప్పుడును మూడు [illegible] గ్రుచ్చుచున్నది [illegible].

వరద:— స్వామీ! అంటయేమో; మీ చేతమందు [illegible] [illegible] వాఁడయినను [illegible]? ఈ కాలేజీలో యెందును ప్రయిదియున్న [illegible]?

నాగా:— ఓరీ! నీ పాటకూఁతలు మరల ప్రారంభించితివి. నా [illegible] యేమి చేయుదు. నా చేత మందు పుచ్చుకొనువారి యాయువు [illegible] ముగియుచున్నది.

వరద:— అదియేమి మా కాని [illegible] నెపలేక లేక [illegible] [illegible] మిము [illegible] వారినెల్లటిని మీరు బంపితిరి. మీ [illegible] మునకు [illegible] యిచ్చుచున్నారని జనుల యాడి.

నాగా:— ఏమిచేయవలెను? వేయకుండు నావద్ద లేదు. నాతండ్రి యీ యొక మాత్రను మాత్రము నాకు వదలి దీనిచే వైద్యుల యింటిపేరును నిలువుమని పలికిపోయినాఁడు.

వరద:— స్వామీ! మనము కొన్ని మందులు చేయుదము. గ్రంథములున్నవి కదా.

నాగా:— అర్థముగాని గ్రంథములెన్ని యున్న నేమి ప్రయోజనము?

వరద:— అటులయినచో మీ కెవరయినను వచ్చినప్పుడు గ్రంథములు చూచెదరే అదియేల?

నాగా:— వారికి భ్రాంతిఁ గలిగింపను. నాపీలక్షణము తెలిసికొనుట యసాధ్యము.

వరద:— మీరు ప్రతియొకని కేలుఁబట్టి యైదు నిమిషములు నాడినిఁజూచి ప్రేట్టుకొట్టెదరే? అది పట్టికేనా?

— వైద్యుల లక్షణమది. అటుచేయకున్న వైద్యుఁడని జనులు నమ్మరు.

మీ రవుడప్పుడు చిత్రమూలము, విషవల్లి, సచ్చరీఁగ యని నేర్లు పేరులు తెలిపెదరే? అవియేల

వాగా:— అవియన్నియును చిన్ననాఁటి ముసలమ్మగారా పెట్టెలో తెచ్చి కషాయము చేయుచున్నది చూచి నేర్చినది.

వరద:— మీ రవుపువుతు శంఖభస్మము, ప్రవాళభస్మము, రసక నవనీతము, సువర్ణభస్మము, అభ్రకాంతకము, వాతరాక్షసి, పూర్ణచంద్రోదయము ఏయవిశేనని జనులతో ప్రశ్నము పుచ్చుకొందురే? ఆ మందులు పేయుర యేమి?

వాగా:— ద్రవ్యమార్జించుటకు మార్గమది. అట్టిపేరు లుచ్చరింపకుండినచో గొప్పవైద్యుఁడని యెవ రెందురు.

వరద:— ద్రవ్యమిచ్చినవారు మందివిగినపేమి బుద్ధిపుట్టునా?

వాగా:— పూర్వాచారపరాయణులు రోగులచే పుచ్చుకొని యెవరికిని తెలియని సంగతులు చెప్పించి యెవరెవరి నయిపరుంపిన యీమందు చెప్పి కష్టమునకు లేకపోవను చెప్పినచో వైద్యుఁడని నమ్ముదురు.

వరద:— స్వామీ! మీ రేమయిన నన్ను నిందింపుఁడు. ఇది పచ్చిమోసము. రోగాస్వస్థులైన జనులు వైద్యులమాట నమ్ముదురు. వారు మోసగాండ్రయినచో నెవరేమి సేయఁగలరు. ఇటులైన వైద్యులు కొంపలుముంచువారు. అయ్యో! ఇట్టిప్రవృత్తి సేయఁదగనిది.

వాగా:— ఓసీ! మూర్ఖా! నీకేమి తెలియును గూఢరహస్యము. ప్రపంచంబున జరిగెడి యనేకవృత్తు లిట్టి వియేగి ఇవికలవనిన ప్రకాశించిన మేలుజరుగును?

వరద:— స్వామీ! నిజము. ఈ మోసములు జరుగుచుండఁగను సేయవలెనా? పిరికి వానివారిబుద్ధి చమత్కృతి కొలఁది రాదా?

వాగా:— జనులనమ్మకము వైద్యులయందివ్వి నాయినను నవయను. లేదా! వైద్యులనమ్మినందు యీ విద్యనేర్చి జనులకు నమ్మకము పుట్టింపవలెను.

వరద:— నిజమండీ, మీ మాటలు నిజము.

వాగా:— అంతయేకాదు. అనేకుల గొప్పగొప్ప సంబంధము లుపయోగపడునటుల వర్తించి యనేకుల శిష్యులుగ నొనరించుకొని వారిచే శ్లాఘింపఁబడుచుండవలెను. ఆ శిష్యులు గొప్పలయింటికిఁబోయి వచ్చుచు నే వైద్యుఁడని వచ్చినను కుదురదు. వాగాడంబరాచార్యులే చెప్ప వలెనని పొగడుచుండవలెను. అప్పుడుగదా నమ్ము గొప్పవాఁడనను. ఈ విద్యను చక్కఁగ నేర్చినవాఁడు విద్వాంసుఁడనిపించికొనుట యసాధ్యము.

ఓహో (మారనాయకుఁడు లేచినట్లుగను)

ఓరీ, వరదా! మనరాజుగారు నిద్ర లేచినట్లున్నది. ఊరక యుండుము.

(మారనాయకుఁడు వచ్చి)

మారనా:— దండమండీ! వెఱ్ఱిగాను నిన్నరాత్రి యంతయు గంటికి రెప్ప వేయక నిద్ర లేచియుంటిని, ఇప్పుడించుక కూరుకుపట్టెను. అంతలోనే కొట్టినట్లు మెలఁకువాయెను.

వాగా:— దొరగారూ! అదియేమియో నేనిచ్చినమందువలెను నీటిలో పాలుపోసికొని వ్రతనముగ

యది. దినదినంబు మీ బలంబు సన్నగిల్లుచున్నయది. మీ మోము వెల్లబాఱుచున్నయది. మీ కాంతి తగ్గుచున్నయది.

వరద:—(గురువులం జూచి) ఇటీవల వీరు వాసంతికోత్సవంబునకుఁ బోయినపటి నేమయిన గాలి సోఁకియుండునా?

వాగా:—అటులుండినచో భూతనాడి యాడుచుండవలెనే? అట్టిది కానరాదు.

వరద:—కొన్ని దొంగభూతములున్నవి. వానిని నాడిపైనఁ దెలిసికొనుట యసాధ్యంబని చరకశాస్త్రంబునుండి నిన్న చదివి చెప్పితిరే? ఇదియు నట్టిదియుండునా?

వాగా:—ఇంకను గొన్ని దినంబులు చక్కఁగఁ బరీక్షింపవలెను.

మారనా:—అయ్యా! ఈ వడుగా డీ నుడినిక్కునంబుండునని నేనెన్నని. ఆనాఁడాగుబ్బరాయుని జాతరలో పాడినాడు కన్నెనిని ముద్దుకన్నను నేఁగని దానికలయికకై కన్నమున్న గుటుచుచున్నాఁడను. ఆచాన కలయిక నాకు మంచిమందగునని తోఁచెడు.

వరద:—(స్వగ) ఇట్టి వైద్యులావని చేయఁదగినదియు.

వాగా:—మారనాయకా! వారు క్షత్రియులు. మీరు శూద్రులు. వైవాహిక సంబంధము మీకెటుల గూడును?

మార:—వెజ్జుగారు! ఆదొర యొప్పఁడని నే నెఱుంగుదును. ఆచాన కలయికలేక నేఁ బ్రదుకను. దీనినిఁ గుదుర్చుసది మీపని మీబలిమికది మించినదికాదు.

వాగా:—మారనాయకా! నాచేనది సాధ్యంబగునేని యెంతటి సాహసంబైననుఁ జేసెద. కర్తవ్యం బెద్ది? తెలుపుము.

మారనా:—వెజ్జుగారూ! మీరు చిన్నతనంబునుండి యన్నివిద్దెల నేర్చినపెద్దలు మీరు పాడినారు వీటి నన్నినివద్ధకుం బోయి మీవిద్దెచూపవలెను.

వాగా:—దొరగారూ! నేనేమిచేయవలెను. పోయెదను, వారిని దర్శించెదను. ముందు చేయఁదగినదియేమి?

మారనా:—అయ్యా! ఈ వడుగు మీవాఁడేగదా; ఇచ్చటిసుద్దులు వెలివేయఁడుగదా?

వాగా:—వాఁడు నామిత్రుని కొమారుఁడు. ఓటునోటి వాఁడుకాడు.

వరద:—దొరగారూ! నాకీచెవినుండి యీ చెవికి నొకతూటున్నది. చెవులనుండి కడుపులో రెండు తూటులు దిగినవి. కాని చెవులనుండి నోటికిఁ దూటులు లేవు.

మారనా:—అయ్యా! వెజ్జుగారూ; మీరారాజును గాంచినప్రదు మీరెన్నికగన్న వెజ్జులని యతఁడెఱుంగునుగాన దనకేమయిన మందునడుగును. మీరతనికి వెఱ్ఱిపట్టునట్టి మందివ్వవలెను.

వాగా:—(తిచ్చపడి యించుక యాలోచించి) అయ్యా! యీపని నేనెటులొనరింతును. పాతకహేతుకమైన కార్యంబొనర్ప నెటుల మనమొప్పును?

మారనా:—వెజ్జుగారూ! ఇది పాతకమ్ముఁ జెందుగనెటుల? తొలిమినుకలసెల్లగఱచి వెలిరంగు బందియ

ములఁదాల్చి కోలను బోకార్చు మంతరములు నేర్చి వెలలేని ప్రశ్నములెన్నియో నంతరించు మీకుఁగోలకలుగునే? పెరిమఁబూని పెండిలిఁగావించిన ప్రశ్నమువచ్చును. ఎన్నిదొంకులైనను దొంకి యెన్నిమంతులైన నొనర్చి యొకపెండిలి సేయవలెనని పెద్దలుపలుకరా? శాస్త్రములు దెలుపవా? ఇట్టిమేలు మీరు నాకొనరింపఁగా [illegible] మఱతునా? ఓవరు నీడను జాబిలె రాజులై సుగంబుగ మననగునుగదా.

వరద:—(గురువులనుఁజూచి) తాతా! మీరేల సందియింపెదరు? మనరాజుగారు కోరినది సులభమైనపని. పిచ్చికుదుర్చుట కష్టమగును కాని పిచ్చిపట్టించుట యేమికష్టము? వీరికిఁ బచ్చవిల్తుని పిచ్చిపట్టినది. దానిని కుదుర్చుట కష్టము. వైద్యులగు మనమెట్లైనను కుదర్పవలెను. తప్పదిది. పదినారుదేశపు రాజులకుఁ బిచ్చియెత్తినచో వీరు తమరోగము తామే కుదిర్చికొనియెదరు.

వా గా:— మారనాయకా! నీ రోగము కుదుర్చుటకై సేసీపని చేయవలసివచ్చినది. చేసెదను. నను నీవెట్లు మన్నింతువో; నీ యిష్టము.

మార నా:—పుడమియేలుపుడమిన్నా! సందియము వలదు. ఈ దినంబుననే వేయివరహాలు పంపెద. ఇపుడే పయనముగండు. పని చేఁగూర్చినపిదప పదివేలిచ్చెద. నిక్కువంబిది.

వా గా:— మంచిదండీ! పోయివచ్చెదము.

మార నా:—దండము పోయిరండి.

(వాగాడంబర వరరుచాచార్యుల నిష్క్రమణము.)

ఈ పుడమియేల్పు తడయక యా పుడమి కీలిని వశఁగుఁ జేసినపిదప రాకన్నియను వాఁడిచ్చి పెండ్లిసేయుఁడని యడిగించెద. అటుసేయరేని కడుబీరుఁగుడిచి యడలించెద. అపుడు నొదంబడరేని వారి నేలనెల్ల నాఁగికొని నేసేలికనై యా నెలఁతుకను నా యాలుగఁ జేసికొనియెద. అపుడుగదా నా సుగము మిన్నందును. ఆ మెలఁత తావికావి మోవిచవి తేనియలామెతగనేఁ గ్రోలకున్న నా మవ్వంపు జవ్వనం బడవిం గాచిన వెన్నెలంబలె రిత్తయగును కదా? చిలుకపలుకులఁ బిలుకుమార్చు నా కలికి, కలికిపలుకులు వీనులు తనివోంద వినుగనే నెన్నఁడు విందునోగదా? ఆకొమ్మ నను నెదఁగుమ్మకయున్నఁ గమ్మనిపంటివంట పూవమ్ములు జిమ్మి ననుఁ గలఁచఁడా? కమ్మని తెమ్మెర నన్నుఁ గ్రమ్ముకొని సొమ్మసిలఁజేయదా? ఆ మెక్కెఱుమ్మెదదిమ్ము ద్రిమ్మరుచు జుమ్ముజుమ్మని యఱచుచు నా తలదిమ్ముదింపదా?

కం. చెలిఁగనఁగమ్మవిల్తు విరిచిల్కులములుకులు నాటెగాటమై,
కులుకుమిటారియుబ్బు చనుగుబ్బలనాయెద మోపి మోవితే
నెలచెవిఁజూపిమంపెసఁగు బూవిలునాలముఁజేయకున్న నె
చ్చెలువునజాలిమానిదుది సేకము గూలఁగఁద్రోయఁజాలెద॥

ఏమిసేయుదు కొంతతడి సంతసముమాని వంతలఁగుందుచుండెద. అంతలో ఆపుడమియేలుప

రాజులని చక్కఁబెట్టుట విడచి నాపని చక్కఁజేసుకొను పోయితివ్వటించెదు

అనుబంధము 18.

(నిమ్ముఁద్రితము.)

ద్వితీయ రంగము.

చామరాజు - కామాంబిక - జగదంబ - వాగాడంబరాచార్యులు.

వరదాచార్యులు.

కామాంబిక:— (నిలుకడలేక యూగులాడుచు నొగిలి కేకలు వేయుచున్న చామరాజునుజూచి) నాథా! నెమ్మదిగఁ గూర్చుండుము. ఏమి యీ కనస్సరము (అనుచు బలవంతముగఁ బెట్టినపనఁగూర్చుండి) నాథా వైద్యునిఁ బిలిచి తెచ్చాను నీకు నిద్రంబెట్టినాను. అయినచెప్పుడే మ్రును క్ష్వనయీశ్వరా. నిన్నరాత్రి నిద్రచక్కఁగవచ్చెనా? సేవసేయన నాల్గుకాలము గూడదని యెన్నిమూరులు నే నొత్తి తెలిపినను నామాటలు వినకపోతిరి. దానిచేతనే యెక్కువ మందులు పుచ్చుకొను నిచ్చువారుకలరా! అయ్యో! ఈ యనర్థములఁ జేయుటలు చూచినవారునగరా; నీ ముద్దుపట్టి జగదంబ నినుఁబలుకరింపవచ్చినది స్వస్థచిత్తముతో మాటలాడుము.

జగదంబ:— నాయనా! ఏమి ఇటులనేసెదవు? నినుజూచినవాడు పిచ్చివాఁడని నగరా? ఇంగ్లీషు వారుఁబెండ్లిచేసెదనని మొన్నటిదినంబున నాడితివే? పిచ్చివాఁడను ఇంగ్లీషుటుచేయుదువు? నాయనా; నీ వీటు చేయుచున్న పనులుగాను

చామరాజు:— వృత్తము:—
వరునిఁ దెచ్చెదఁ గలుప నిలిచిలక
తరుణినమ్మవే తగదు భీతిలక
మరునిఁబోలుచుఁ మహిమ భాసిలఁ
బనగు సుందరుఁ బడతి తెచ్చెదఁ..

[అపుడు దిగ్గునలేచి కలుగి పటపటఁ బ్రారంభించును. కామాంబిక పట్టి కూర్చుండఁబెట్టి]

కామాంబిక:— నాథా! నీ చేతలుచూచి జగదంబ బెగడుచు వగలుచు మొగమున్నఁజేసికొని యున్నది. దానిని తపింపఁజేయుటకైనను నీవూరకయుండరాదా?

జగద:— నాయనా! బలహీనుఁడవై యీరీతిగఁ జలువైచినచో నపాయంబగును. పైత్యంబధిక యించుమతివిభ్రమత గలిగినది. ఇంచుకపాలు పుచ్చుకొనియెదవా?

వాగాడంబర వరదాచార్యుల ప్రవేశము.

కామాం:— అయ్యా ఆచార్యులవారూ: మీరేమందిచ్చితిరో: పుచ్చుకొని నప్పటినుండి నిలిచినచోట నిలువక, యాడిన మాటలాడక, నిద్రాహారంబులు మాని, కప్పిగంతులు వేయుచుఁ గేకలిడుచు; శ్రమపడుచున్నవారు. చూడుడి.

నాగా:— అమ్మా! అటులనుట సహజము. మంగు తీక్ష్ణమైనది. దేహమంతయు వ్యాపించినది. ఇది [illegible]ము చేయును. త్వరితముగ [illegible] ([illegible]) వరదా! మనమిచ్చిన మందులు త్వరలో శరీరమంతయు వ్యాపించినది చూచితివా?

వర:— [illegible] ; మనదేశమందున్న సామాన్యము [illegible] యింతెందులకు? మంచిదొక్క [illegible] ఈ దేశము మీ చేతులమీదుగ [illegible] కష్టము లేని దేమున్నది? [illegible] శక్తి కలదో [illegible]. ఎట్టి రోగములు [illegible] మీకు [illegible] చేయుచు నుంటిని.

నాగా:— వరదా! నిజము [illegible] మందువల్ల లేదు?

వరద:— స్వామీ! నాకు [illegible] చూపుడు.

నాగా:— ([illegible] నాకొక దెబ్బ తీయును) వరదా! చచ్చితిరా! ఎంతటి దెబ్బ [illegible] మనసు [illegible]

వరద:— (నాగా[illegible]) ఆ! ఆ! ఉన్మాదమును [illegible] కలుగును?

నాగా:— నా [illegible] అమ్మా [illegible] దెబ్బా!

జగపే:— నాయనా! ఏమియిటు చేసెదవు [illegible] దన్నగునా? చేయి చూపనిమ్ము. (నాగా[illegible] జూచి) అమ్మా [illegible] ఈ [illegible] యున్నది. [illegible]

నాగా:— అమ్మా! నా చేతులు వణకు చున్నవి. నామనమునకు [illegible] చక్కగ తెలియును. నాం డుచూపను. (వరదుని జూచి) వరదా! ఈ [illegible] చూపుము.

వరద:— ఆ! ఆ! నా [illegible] తెలిసినట్టు నా కెల్లతెలియుట సాధ్యము కాదు.

నాగా:— నా [illegible] లక్షణములన్నియు ముఖ్యము. [illegible] ముఖ్యము కాదు. నా చేతులు వణకుచున్నవి. నీవే చూడుము.

వరద:— ([illegible] రాజాసన సంకేత చేయుచున్నట్లు [illegible] సైగ చేసిన వరదుడు క్రిందపడి లేచి) ఆ! ఆ! నాకు వలదు. నాకు వైద్యము చేయుటయే వలదు. ఈ దెబ్బ లెవరు తింటారు! అన్ని రోగాల వలె గాదు. దెబ్బలరోగమిది. తెలిసెను. [illegible] సంబంధించినదివ్వవలెను.

నాగా:— నిజము. నిజము. అటు చేయవలెను. [illegible] రాజాగారి కపాయమగును. నిన్న యిచ్చిన మం దొకతూరికే పనికివచ్చియున్నది. ఇకముందు [illegible].

నామం:— [illegible] అయినను మందు [illegible] యిచ్చిన వారుగ నుండును. నాచేతిలోనుంచి యిచ్చెద.

నాగా:— (కరాటమునుండి యొకమాత్రనుదీసి) అమ్మా: దీనిని సేవింపనిండు. (అనుచుమాత్ర నిచ్చును.)

కామాం:—(అందికొని) నాథా! ఈ మందుపుచ్చికొనినచో రోగము గుణమగునని వైద్యులుచెప్పుచున్నవారు. తీసికొమ్ము. (రాజునోరు తెఱవకయుండును.)

జగదం:— నాయనా: ఇటులేలసేసెదవు? మందులేక రోగము గుణమగునా? నాయనా: నీవిదితీసుకొందువా లేదా? (అనుచు మాత్రను తల్లినుండి పుచ్చికొని రాజునోటిలో వేయును.)

(రాజు నములుచులేచి నాగాభరణుని వరదుని చక్కఁగ మర్దించి వణఁగి గ్రామమువదలి పోవును.)

జగదంబ:—నాయనా! నాయనా! పోవలదు పోవలదు.

కామా:— నాథా! ప్రాణనాథా! పోవలదు పోవలదు.

(అనుచు వెంబడిపోవుదురు.)

వరదు:— తాతా! ఇన్నియవస్థల వైద్యముచేసి కన్నవారిని గష్టపెట్టుచు రోగములు హెచ్చింపఁజేయుచు లేనిరోగములు తెప్పించుచుఁ బొట్టపోసికొనుటకంటెను భిక్షమెత్తువృత్తి యుండిదకదా.

నాగా:— కష్టములేనివృత్తి యేదియులేదు. కులాగతవృత్తి వదలుట మాన్యముగాదు. వరదా! మనము గ్రామమిప్పుడే వదలి కోలగల్లుచేరి మా దొరగారికివార్తఁదెలిపి సుఖముగ నుందము. ఇచట మనమింకనుంట యుక్తముగాదు. ఈ స్త్రీలువచ్చి యేమిమందిచ్చినావో యీపాడు బ్రాహ్మణుఁడని నిర్దాక్షిణ్యముగ నెదుటనే తిట్టుదురు. ఇట్టి సంకటములు నేనేవేలాదిచూచినాడను. మనము పోవుదము.

(నిష్క్రమింతురు.)

తృతీయరంగము.

కామాంబిక - జగదంబ - ఓబళమ్మ.

జగదంబ:— అనుబంధము 19.

తండ్రీ! మమునెల్లఁగాదని నీవే యడవిఁజొచ్చితివి. అయ్యో! పట్టవచ్చినవారినెల్లఁగొట్టి దిట్టతనంబుఁజూని కాఱడవిఁజేరితివే? నాయనా! ఆ కాననమున నీ కన్నవస్త్రంబులిచ్చి కాపాడువారెవరు? నీవిటులున్మాదుఁడవై కాననంబుఁ జేరితివని కానివారు వినినచో రాజ్యం బేమగునో కదా? మూషికంబునకు మార్జాలము పొంచినరీతి ద్వేషులు పరదేశంబులుసాధింపఁ గాచియుందురుకదా? ఇఁక మాగతియేమి? మాకుదిక్కెవరు?

సీ. కంటకకలితమై కలుకగుకానలఁ
జేరితే నాయనా సేమమనుచు
మరుఁబోలువరుని నీకరసితెచ్చెదనంచు
వచియించువా రేదువసుధ తండ్రి

వద్దకు రావమ్మ ముద్దులకూతురా
యనిపిలుచువారు నాయన్న యెవరుగ
అరనైనతటి నీకు నన్నవస్త్రములిచ్చి
కాపాడువారలు గలరె జనక

గీ. రాజసుఖములఁ బెంపొంది తేజరిల్లు
రాజుసీవెటు లటవినిఁ దేజుడక్కి
బ్రదుకుదువు తండ్రి మేమెటు బ్రదుకఁగలము
చెట్టుగుట్టలపాలయి చెడితె జనకా.

నాయనా! నీవు లేని మా బ్రతుకు వెతలబ్రదుకుఁగదా; తండ్రీ తండ్రీ! ఎందున్నావు. తద్ధి స్థైర్యము దినంబులాయెనే. నీవాక్కె తెలియకున్నది. ఒకగడియ నాతుడివినకున్న సైరఁగాల నది ఘ్రాణముచున్న నీ మాటలు పాడిమాటలేనా? తండ్రీ! అనాఁడు నిను వెన్నాడి బలిమాలి దయింతవేడినను మారుమాటాడక పయనిగిడితివేల? అంతటిమందు నేనే మొనర్చితి.

ఉ. ఓజనకా! యటన్న వినవో కనవో చనవొప్పసీసుతగ
భూజనులెల్లనాడ రెటు బూతుఁటోఁతలఁగొట్టి తిట్టగా
రాజయి సర్వమున్విడి శరణ్య మరణ్యవరేణ్య మంచుఁబో
రాజిలునే యశంబు? రిపురాజులు మత్తిలి విత్త మిత్తురే?

నాయనా! నా వ్యసనమపారమాయెను. ఏమిసేయుదు?

కాదూ:— తల్లీ! జగదంబా! మనపురాకృతకర్మ మిటులుండ నెవరేమిసేయఁదురు? వెతలఁగుడుచుచు తితిని మనుమని ధాత నానొసట వ్రాసెనవ్రాతకు మారువ్రాత వ్రాయ మనవశమా?

చం. వెతలకుఁ బుట్టినిల్లు గనవే మనవే ఘనవేణి యంచునీ
క్షితి విధి యీగతిగ బ్రదుకఁజేసెనె వ్రాసెనె బాసెనే దయగ
యితమని యిట్టులుండ నగునే తగునే యి గఁ నేను ధారుణిగ
గతిఁ గనఁ బ్రోవుమా కరుణఁగావుమ దైవమ యోయుమాపతీ.

తల్లీ! జగదంబా! సకల సత్పథవిచారవిహారులు పరమదేదీప్యమాన సచ్చిదానంద స్వరూప శరీరులు సకలామరవినుతామితశక్తిః స్ఫారులు శిష్టజనశిష్టకష్టసంహారులు త్రిలోకసంచారులు భక్తలోకోపకారులు దురితవ్రాత సంస్మరణభీరులు నిత్యసత్య స్వభావార్థులం నగు మునిజనశేశ్వరులుతప్ప సిట్టిసమయమ్మున మముఁబ్రోచి దరిఁజేర్చ శీరుఁడు ధారుణి మఱిరారు వరునులేరు. కావున వారిపై భారమంతము.

(ఓబళమ్మ ప్రవేశము.)

అమ్మా! ఓబళదేవీ! ఎప్పుదువచ్చితివి? మాకెంతటి దురవస్థ వాటిల్లెను. ఎంటివే? మొన్న నాపుత్రికోత్సవంబున నెంతసంతసంబున నుంటిమి? ఇప్పుడెంతవంతల నందరుదున్నామా.

[illegible] భూమిపై ద్యుతి [illegible] నా ప్రాణేశ్వరుడు [illegible] మందిచ్చెను. దానిసేవనచే నా నాథునకుఁ బిచ్చియెత్తి యుంటకుండక ప్రేలుచు [illegible] [illegible] సంచరించుచున్నవాడు. మాదుఃఖము పరిమితిమీరినది.

మ. సతతానందసుఖైకభాగులుగ బాసద్వంశహార్దతపలీ
గతిఘోరాటవిఁ జేరి మోస్తులగుచున్ గాయంబుఁ గాఱింపఁగా
హితమానే? మనసానె? యేమిగతియో యింతీ యరణ్యంబు నా
పతిచేరెన్ మతిపీడ; తోఁచదకటా భావంబునం దేమియున్.

అక్క! ఏమియుఁదోఁచదు. ఏమిసేయుదను.

ఓబళమ్మ:—అమ్మా! ఆపచారము మనమేమిసేయఁగలము. మున్ను మీరెన్ని చెడునోములు నోచితిరో దానిపంట యిప్పుడు మీరు గుడుచుచున్నారు. వెతపడనేల? నీమగఁ డెన్నిదినంబు లిటు లుండును. పుట్టుపిచ్చిపలె మందుపిచ్చి యెల్లకాలంబు నిలుచునా? నిలువదు. మీరిటు కలఁ తలచే డెందమును కలఁచుట కర్గముకాదు. అయ్యో! అపసిపాల జగదంబ మోమెంతవాడి నది. ఏమమ్మా! పెద్దదానవయి పిల్లకు బుద్ధులుసెప్పి యూరడింపక నీవిట్లు హెచ్చుగ నీ వేడ్చుచున్నావేల? ఆ ముద్దియ సేదదీరదా; చాలు - చాలు. వెతమానుఁడు. నాయన్న మారనాయకుఁడు రాజాగారిచటనుండినను బట్టితెచ్చి వేగులవారి నిలుపుదలకుఁ బంపి [illegible] ఆతనిస్థితి మీరు వెలుపఱచుఁడు. [illegible] ([illegible] [illegible])

ఉ. ఇడుములు మూడినప్పుడొక యించుక తాలిమి యున్న [illegible]!
పురుషునిఁ బెట్టివారికిని బుట్టువె చెట్టలొనర్చు [illegible]
ఒడఁబడునే కరంబడలఁగల్గిన నెవ్వగ యన్నయన్న నీ
వడలకుమమ్మ నెమ్మొగము [illegible] బ్రొద్దుఁబుచ్చుమమ్మ.

జగదంబా! ఇట్టి వలవంతల నీ చెలువంబుఁ జెఱుపనేల? మదిని కలఁతలమాన్పవలెదు. లెమ్మ. సుగమ్మలకు సైలమైన మేనును వగలసెగల మిగులఁ గాగలింపనగునా? ముద్దుఁబు జవ్వనమీరీతి మువ్వఁగలఁచనగునా? ఓగిరమ్ము రాని బంగరమ్ము వేసిన బాగరితనమ్ము నీసదుపు గాని సేగి నీకుమా?

మ. తగునమ్మా చెలువమ్ము జవ్వనము రిత్తన్ బుచ్చగాఁ జేయమే
లగునా నీకిది ముద్దుగుమ్మ హరుసం బారంగఁ బాయమ్మ నీ
విగఁగోల్పోవక యుండుమమ్మ సెలఁతా యీయిల్వడిన్ నిల్పుచున్
జిగురుంబోణులలోన మిన్నవయి వాసిన్నెన్నె యున్ గాంచుమా.

జగదంబా: చెలులఁగుందినచో మేలగునా వలదు. ఎలనాగా, యెలిమి నుండుము! (తా మాఁబికనుఁజూచి) అమ్మా. కామాంబికా: పాయంపుమొలఁకచెలువు బాయునటుల చేయనగునా: నీమగఁడు పిచ్చివాఁడాయెను. నీకుమగనంటు లేదు. ఏలను [illegible]

న్నవు. నీయింతకన్న నేమియుం చెలువ చెప్పుదువా? వీరమ్మచే విసపుసవాగా నానికేమగు వని చ్చినంగదా నీకునుగసుచేం గూడును. అటు గాకేని కానివారు కావనమొక్కి యెప్పుడమి వాండ్రికొని నిన్ను కన్నవన్నా గంటుగాచి నన్ను కలంచేయరా: పంపించులంవ చేల?

కామా:—సుబ్బాంబా: నీపలికినదంతయు సత్యము. అఘోరిగా కనుగలదు. కావుననే సైనింగచింతిల్లుచు న్నాను. వగంచున్న త్రుండాయనే యనుచింత నొకదిక్కు బాధించు చున్నయది. అమి గండ్రైన నింటనుండక ఘోర గ్న్యముంజేరి యేమూరయునో యనుచింతపోఁ దిక్కు వేధించు చున్నయది. వయసుచుతకు వదుఁ బోఁయండే మనుగింత మంగొయొక దిక్కు మంచుచున్న యది. ఇటు నామనంబు మూఁచుల బడి మాంచున్నయది. ఏమి సేయుదు.

సుబ్బా:—ఏమిపిచ్చిదానవమ్మా. నీవు ... నీమగఁ నైవరేమిసేయుదు. వానిమగడు యుడిపోవ దు. ఎలమినుంచును. పిలిచూ: ఇప్పుడు మీకున్న యిక్కట్టులం బట్టిచూడ నిమిబలిమిని వెలు వాయి లాసరికదా యీ చలుప చెలిమికి తగినమనువు. అట్టివిగమ్మున పెంచినవాండు రాయు న్న మాంసనాయుకుండు. వానికిచాన నిచ్చి పెండ్లిచేసిన సుకొల్లడుగు నేసఁసుఁ.

కామాంబిక:—

మ. అపునమ్మా యిటుమాటలాడఁ దగునా! యన్యాయ మిట్లాడుదునా!
భువినెంత్తైనను తుచ్ఛతమ్ములఁ సుతలకున్ బోయకవరు ఛ్చేసిరే?
అవనీతంబిదిగాదె? కష్టముల నైవాపనపక్ జిక్కనే
పుడయుక్ జీవయుచమ్ముసూత్రం జనునే గోత్రాభిమానం బెటుల్.

సుబ్బాంబా: ఇట్టిమాటలా నీవాడఁదగినవి. భూపాలురగు బాహుజన్ములు తమసుతల బోయలకిచ్చి పెండ్లిచేసిన వారుగలరా! గ్రహచారము చాలకయిక్కట్టులం జిక్కినమాత్రాన కులాభిమానంబు పరిత్యజించి కులము గానివానికిఁ గూతురు నిత్తురా? అయ్యో: నావలిమలి యుగుండై యుండినచో నీయట్టిపలుకులు పలుక నోరాడు చుండెనా?

సుబ్బా:—కామాంబిక: ముందు వెనుక తెలియక మాటలాడకు. విద్దంపుఁగొనములుగలిగి కలిమిబలిమి చేం గ్రాలి మేనియందంబున మించినవగకాదు మగవకు మగండగును కాని కొలమొకటి కలి గ నమనువు మనువగునా? నాయున్న మాంసనాయకుండు వెలువు చెలువాగిడి యుండ గాడు. మేలుగొనములు గలవాడు. నేలనేలువాండు. బోయకొలమని తలపకు మేటకవిని వాల్మీకి కొలము నీవెఱుంగవా?

ఉ. గొల్లగంబుట్టు వెన్నునకుం గొందలపాటును లేకయివ్వరే?
పిల్లల రాచవారు మును? పేరునుబెంపును వారు వీడిరే?
పిల్లగనీలువుక్ గలిగి పిల్లలు తల్లులుగాం జెలంగరే!
కల్లలవంగడంబు నెసంగాంచిరె? కష్టమునుజ్ఝగించిరే?

దీనుడు. నాయన్నను నీయల్లునిగ మన్నింతువేని రాచమన్నీటి కొలువులో నీ సంతు వారు మన్ననఁ గాంతురు. ఈనేలయెల్ల మనపాలగు.

కామాంబిక:— అ ను బం ధ ము 20.

శా. పోపోవే జగజంత యిట్టివచనంబుల్ పొందుగానుండునే
పాపంబెన్నక శీలముల్ గులమునుల్ బాటింప కీరీతిగా
భూపాలాన్వయజాత నిమ్మనుచు నింపొందఁగ భలాపల్కితే
ఛీ. పో పాతకి జాతిగొడ్డి గుణముల్ చే కూఱుగా ధాత్రిలోఁ.

పాపాత్మురాలా: దుఃఖోపశమనంబునకుఁ బిలెవచ్చి దుఃఖంబు నీవచనంబులచే హెచ్చించితివి. నీవు మాకు హితశత్రువు. తారతమ్యంబులు తెలియక మాటలాడుదువు. ఇఁక నీవిచట నుండఁగూడదు. వెడలిపొమ్ము.

చిబళాం:—ఏమీ! కామాంబికా; నేవెడలిపోవలెనా? నేమీకుఁ జెడుఁగుడిలఁచుదానవా; మందిని నిక్కువము. నీకుఁదెలిపెదవినుము నాయన్న మారనాయకుఁడు నీకూఁతురుపైఁ జాలిఁ జెంది నాడు. నీవయి యొడంబడి పెండిలిఁ జేంచినచో నీప్రథమి ... నుండుననియును గాదేని యీ నేలనెల్లఁదాఁగొని బలిమిని నీ కొలువనాలుగఁ గొందునని పలుకుమని నను బంపెను మున్నే యిట్టి చెడ్డపలుకుఁ బలుకఁగూడదని చెప్పఁదగనేఁ దెలిపితి. ఇందున వాడోప మించునైనలేదు. నేఁబోయి నీవాడినపలుకులు. నాయన్నకుం దెలిపెద. నేఁబోయివచ్చెద.

[అనుచుఁ బోవుచుండును]

అ ను బం ధ ము 21.

[అనుచుఁ బోవుచుండును.]

ంబ:— (లేచి.) అ ను బం ధ ము 22.

చిబళాంబా: నాతల్లి వచనంబులకుఁ గినియవలదు. ఆయమ పూర్వకాలపు చాందసురాలు యుక్తాయుక్త జ్ఞానంబు లేదు. దేశకాలంబు లరయునంతటి శక్తి చాలదు. అట్టిదానిమా టలు దిట్టమునినమ్మి మారాజ్యంబునకే చెట్టలు తేకు. నే నొకటినీకుఁ దెలిపెద. ఇఁక నొకనెల నాతండ్రిరాకకై వేచియుండెదము. ఆగడువునకు రాడేని నీ యిష్టానుసారంబుగ వర్తించెద. ఈమాట నీకుసమ్మతముగదా.

చిబళాం:—సరి సరి. నిక్కమాడితివి. ఇదికదా తెలివిగల తెఱవప్రోడతనము. జగదంబా; నేఁబోయి వచ్చెద. గడువుగడవనీయకు. నీయందలి తమిచే నాయన్న యన్నము నీరు నిదుర వదలి పగల దొంగలు చున్నవాఁడు. నాకుఁబ్రొద్దైనది. పోయివచ్చెద.

{నిష్క్రమించును.}

జగదంబ:— అనుబంధము ౨౩.

హా. తల్లీ (తల్లింకేరి) మనకెంతటిదురవస్థ సంభవించెను. ఎంతటి దుఃఖసాగరంబున మనము మునిఁగితిమి. అయ్యో! చిన్ననాటనుండి యున్నరానిముద్దుచే నను బెంచిననాయనుంగు తండ్రి కిట్టికష్టంబు తటస్థించినందువలనఁగదా మనకీయవస్థ ప్రాప్తిల్లె. తండ్రీ. రూపగుణకులశీల వయో విద్యలనవర్యుఁడైన వరునిఁ దెచ్చి నీకుఁ బెండ్లిచేసెదనని నన్నెల్లకాలంబు బుజ్జగించుచుంటి వికదా; అయ్యో! నీవలికినపురుషుఁడీ కురూప - దుర్గుణ - దుష్కుల - దుశ్శీల - మూర్ఖుఁ డగు మారనాయకుఁడేనా? నే నెన్నుచుండిన సుఖములెల్ల నీఁడు మారకుఁడుగాదా; తాతా; నీవనవరతము నను జేరఁదీసి గారవించి ముద్దుకూతురా; ఈ రాజ్యము నీది. ఈ భాగ్యమునీది. వృద్ధదశనున్నమము చేరితేఁ గాపాడెదవోయని జాలిపలుకులు పలుకుచుంటివిగదా? నీవిప్పుడరణ్యంబున నెంతగాని వడి తల్లడిల్లెదవో. ఎంతతపించెదవో ఏమి సేయుదు?

కామాంబి:— బిడ్డా. ఎన్నికష్టంబులు మూడెననుకొనుచుంటిని. భూతరూపంబున వచ్చిన యోగాంబ రోతపలుకులు నాచెవులకు ములుకులై మానసము గలంచు మార్గణములై ప్రాణము దొలుచు బాణములై నాటెను. ఏమిసేయుదము. అనాథల మైనమాకెవరు దిక్కు. రిపుగజసింహంబుగనున్న నీతండ్రి యస్వస్థుఁడై ఘోరారణ్యములు చేరనరికదా: యానీచుఁడు నిన్నుఁగోరెను. అయ్యో. మానము ప్రాణముగఁగాపాడఁదగిన క్షత్రియ కన్యను బోయవానిచేత నిడ నెవరోపుదురు.

జగదం:— తల్లీ! ఓబళాంబకు నేఁ దెలిసినది నాజిహ్వనుండి వెడలెనుగాని మానసమునుండి వచ్చిన మాటగాదు. నెలదినములలో నాతండ్రి దొరకఁడాయెనేని ప్రాణములు వదలుదును గాని యాతుచ్ఛమానవునిఁ బెండ్లియాడి కులముచెరుతునా? కులమునకుఁ గళంకముఁ దెత్తునా? దైవానుగ్రహంబున నాతండ్రి సురక్షితముగఁ బురిఁజేరినచో మారనాయకుని యమపురిఁ జేర్ప యత్నింపకుందునా? వీరక్షత్రియకన్యనేఁగానా?

కామాం:— (జగదంబను కన్నీరు గార్చుచుఁ గౌగలించుకొని) అమ్మా; బిడ్డా నీ తెంపుమాటలు విన నోపను ముందేమిసేయుదు నాకుఁ దోఁచదు. ఆ పరమాత్మునిపై భారముంచితిని.

సీ. ధరణిలోఁ దరుణులై తనరుటకంటెను
పచ్చికమేసెడు పసులు మేలు
క్షత్రియనారులై క్షమనుఁ బుట్టుటకంటె
నడవులనుండు మృగాళి మేలు
కులగోత్రములవన్నెఁగల పుట్టువునకంటె
కామినిమున్నీరు గనుట మేలు
అన్నియుఁ గలిగియు నతివ లనాథలై
యుంటకంటెను కాటిమంట మేలు

సీ॥ దూషణహావవ్యసనమును సేవ్రుష్టించి
మానధనమును రక్షింపఁబూనునాఁటి
జగతినుండుట కంటెను చావుమేలు
తోఁపదేమియుఁ గూతురా దోసఁగులోనఁగె

(అనుచుఁ గన్నీరుగార్చుచుండును.)

జగదం:—అమ్మా; ఏడ్వకు. దుఃఖించినఁ బ్రయోజనమ్ము లేదు.

శా॥ తల్లీ! యేడ్వకు మిట్టి చేటుతటిఁ గాదా ధైర్యమున్నట్టి మా
యుల్లంబుల్ వ్యసనాగ్నిఁ ద్రోయకను సా మోపాయముల్ జేసి యా
చెల్లాటంబుల బోయుసుల్ జెఱుపఁగాఁ జెల్లుఁగాగదా కానిచో
బల్లాలాన్వయవంశ మిద్ధరణి శోభల్ బాసి దే మాయదే.

తాత్: దుఃఖంబు మనకు సంభవించిన విపత్తుమాన్పదు. కావున నీవెప టివలె యూ
అట కలిగియుందుము. నీ కిపుడు పతివియోగం బొగడియగాదు. నెందినంబుల
వలను నీసుతవియోగంబు సైతముకలుగును చింతిల్లకు. ఇట్టిసమయంబున స్త్రీతనమానం
బు రక్షించుకొని సాహసంబుదాపి కార్యంబు సాధింపదేని దీనగైనమానము గోల్పోయి
భంగపడును. నేనునీపరసలేనని యెవరికినిఁ దెలియఁజేయకు.

రామా:—కూఁతురా: జగదంబా: నీవెచటికి వెళ్లను యత్నించితివి?

జగదంబ:—

అ ను బం ధ ము 24.

తల్లీ. నన్నేప్రశ్నయడుగకు. నైలదినములలోనే వచ్చెదను. పిదపన్నియుఁ దెలిపెద. నా
తండ్రివార్తను దెచ్చెద.

రామా:—అమ్మా: జగదంబా; నినుమానినే నిలువఁజాల.

అ ను బం ధ ము 25.

ఉ. కోనలుకొండలున్ గుసుమకోమల దేహవు నీవుమెట్టఁగా
నానలె శీతవాతములనంగము దాళునటేఁ తలంపవే
చానలు కానలన్ దిరుగఁజాలిరె యెందును? బోలదమ్మ నీ
యాననమేను గానకేటు లమ్మ మనన్ గలదానఁ గొమ్మరో.

(అనుచుఁగౌఁగలించుకొని కన్నీరు గార్చును)

జగదం:—తల్లీ ఈవ్యసనమ్మ మానుము. నావనికి నంతరాయమ్మునగ నీవుబలికి నివారించితివేని మనమ
న్నిటఁ జెడుదుము. అదురాత్మకుఁడు మారణాయకుఁడు నాతండ్రినిఁ బట్టించిచఁపు యత్నిం
చును. నాసాహసంబు వెచ్చించి నాతండ్రిని రక్షించెద. రాజ్యముకాపాడెద.

రామా:—(ఇంచుకయాలోచన నభినయించి) తల్లీ. నీవదీర్ఘాలోచనపరురాలవు. నానిశ్చ
యంబునకు భంగంబుబలుకను దైవమునిను రక్షించుఁగాక.

[illegible]

([illegible]మము)

తురీయ రంగము.

జగదీశ్వర - యదురాయ - కృష్ణ.

జగదీశ్వర:—

ఉ. కానఁగరావదేల జనకా మునకా ఘనకాననంబులన్
పూనితమౌనె యీయడవి మానుము పూనుమ యానుమాహితం
బౌనుదులివ్వి; నేఁబిలువ నాడక చూడక నీడకానకే
కానము చేసి నాయొగక? తాపమొ కోపమొ యేమిమేలొకో.

తండ్రీ ఘోరారణ్యంబులహోరాత్రంబులు తిరిగితిరిగి వేసరితి. నీ పేరును జీరి దీన బడలితి. జనకా! నీకన్నకూతురు నీయనుంగుసుత నీముద్దుబిడ్డ నీగారాబుతనయ నీపారామిచియుత కన్నకష్టంబులు కఠినకాననంబున గుడుచుచుండ నొకతూనయైన నొకమాట యాడియూఱట కలిగింపరాదా? తండ్రీ నేఁజేసిన ద్రోహమేమి? వేలఁగాలిడ దూళితాకి మాయునని నన్నాదరించుచున్న నీవు నేఁడేల యిన్నియిడుమల బడలినను మాటలాడవు? అయ్యో. తండ్రీ; నాబలంబు నేటికిఁ దగ్గెను. ముందడుగిడఁజాల.

సీ. కడుడస్సి కానలో నడుగిడఁజాలను
గడపుమీఱె పిపాస యడరెనింక
నడయాడవడిఁ దప్పె నుడులాడ నోరెండె
నెదరులు బలమయ్యె నొడలు వడఁకె
వడగాలి బలమయ్యె నుడిగెను బలమెల్ల
జడిమ పెందము హెచ్చె నుడవనేమి?
విడయునిఁ గనుకాంతి యుడియాసయయ్యెను
పుడమియాసలు నాకు విడలెనకట

గీ. కడుభయంబయ్యె నిద్యోడ నడవినెల్ల
తడవుకాంచితి దొరకఁ దేయడవిఁబడెనో?
చెదుఁగుఁ బోయని చేతిలోఁబడెనో మున్నె
యిడుమలంబడి నాతండ్రియుడిగెనేమొ

అయ్యో: నాయుద్యమం బంతయుబూడిదలో హోమమయ్యెను. నాచేయఁబూనిన సాహసమునకు సమీచీన మార్గమ్ము దొరకదాయె. ఏమిసేయుదు. ఇంచుకవిశ్రమించి ముందుప్రయాణం బాలోచించెద. ఏమీ: ఏవరోవచ్చుచుండు, చప్పుడగుచున్నది. ఎవరుందును.

(యదురాయ కృష్ణులు ప్రవేశము.)

కృష్ణు:— అన్నా! యదురాయా! విడిచితిమి దుర్గమైతిమి. అడవిఁ జేరితిమి. అదుభుత మేకము మాకేల, దదాయె. బడలిక బలమాయె. మనమిచట కొనసాగింపరంబునకు వెడలుదము.

యదు:— కృష్ణా! ఏమిమాటలివి. క్షత్రియకుమారుఁడు పట్టినపనిఁ గడముట్టింపక మానునా? నీవుబడలి యుండినచో నీవిచటనే యుండుము. నేనామేకంబునుఁ దరిమి లాఁగొని వచ్చెద. నిజము.

కం. పట్టినపని యుడివోవఁగ
నెట్టుట యెటుధర్మమగును నెఱకూరునకున్
పట్టినపని బడలికచే
నెట్టఁగనగుఁ జాటు మనము నెలతలమె భువిన్.

అట్టినగుబాటుపని నేనెన్నడును జేయను. ఆమేకంబు దూరమగును. కావునదాని వెన్నంటెద. మనక్షత్రియ ధర్మంబనుసరించెద.

కృష్ణు:— అన్నా! అటులైన నేనును వచ్చెద. (వెళ్లుదురు)

జగదీ:— వీరిరువురెవరుండును? రాజకుమార చిహ్నలగుపడుచున్నయవి. వీరిరువురన్నదమ్ములని వారిమాటలచేఁ దేటఁబడెను. అన్న యదురాయఁడనియును దమ్ముడు కృష్ణుఁడనియును వారిసంభాషణము తెలియఁబఱచెను. యదురాయఁడా విజయునింబలె కడు పౌరుషవంతుడు గనఁబడెను. బడలినతమ్ముని పలుకులకు నతఁడేమని బదులిడెను?

" పట్టిన పనిబడలికచే "
నెట్టఁగనగుఁ జాటు మనము నెలతలమె భువిన్.

ఇటులాడెనుగదా! ఆమహానుభావుఁడెంత పట్టుగలదిట్టరియో? అట్టివానిచే పట్టనియాడుబుట్టువు బ్రదుకేల? నెలతలుపూనినపట్టుదల, నెట్టువారవియును కూరలునారులు కారని యాడెనుగదా! ఆసుందరాకారుని నాకునోకూరునిగఁ జేసి కొందునని నేఁబట్టుదలబూనితి. దీనిఁదగ ప్పింపనైనరితరముగాదు. ఎటులయినను వానినామిత్రునిగఁ జేకొని నాతండ్రియుదంతంబు నరయవలెను. అతివరునిఁ జూచినప్పుడే నాబడలిక పటాపంచలైపోయెను. అదిగో దూరమ్మున వారిరువురు మేకమును దరముచున్నవారు. పిదపనేదారిఁ బోవుదురో చూచెద. నాపాలిదైవము నాకు సాక్షాత్కరించినట్లు మనముప్పొంగెడు.

(యదురాయ కృష్ణుల ప్రవేశము.)

యదు:— తమ్ముడా! ఇపుడు నీవిందింపుక నిలిచి బడలికదీర్చికొనుము. పట్టుదలఁ బట్టినపనిఁ బూనిసే యునప్పుడు దేహశ్రమకు నోడుట పురుషధర్మంబుగాదు.

కృష్ణు:— అన్నా. నిజమాడితివి. నీవునించుక విశ్రమించికొనుము.

[జగదీశ్వర రాయుడు వచ్చును.]

యదు:— అయ్యా! నీవెవ్వఁడవు? ముఖభావంబు చూడ రాచకొమారుని రీతిగనుపడు చున్నావు. ఈయడవిఁ జేరితివేల?

జగదీ:— అయ్యా! మీరెవరు? విదేశాగతకుమారులుగ గనబడెదరు?

యదు:— అయ్యా! మా దివ్యారక క్షత్రియులలో యాదవులము. తీర్థయాత్రలకై మా వారి ల్లీదేశంబునకు వచ్చినవారు ఈసమీపమునకుండు వనంబున వసతిఁజేసికొని యున్నారు. మేమిరువురము సోదరులు. మృగయావినోదంబునఁ దవిలియిటఁ జేరితిమి. అయ్యా నీవృత్తాంతమేమి?

జగదీ:— మహానుభావులారా! అది విన దుఃఖకరమైనది. దానిని మీకెటు విసరు.

యదు:— అయ్యా! ఎంతటిదింతాకలితో దంతంబైనను నీవది మాకుఁ దెలుపుదువని వేఁడెదము. శక్తివంచన ప్రయత్నమున నది కానున్నచో సర్వవిధముల దానిని సవరింప సాహసించెదము. ఏసందియము వలదు. వైళంబె తెలుపుము.

జగదీశ్వరరాయ:— అనుబంధము 26.

అయ్యా! హూనవారు దేశంబు నేలుచుండిన హోయిసాలాబల్లాలకుల మణియగు రామరాజేంద్రుని పౌత్రకుమారుండను నా పేరు జగదీశ్వరరాజు. నాతండ్రి యిప్పటికి నలుబదినిమిది దినంబులక్రిందట సున్మత్తుఁడై యిలువెడలి పఱుగిడెను. భటులు దేశదేశంబులకుఁ బంపినను నాతండ్రిజాడఁ దెలిసెను. నే నిప్పటికిరువదియైదు దినంబులుగ ఘోరాటవులెల్లఁ దిరిగితిని. నాతండ్రి కానరాడాయెను. నాతల్లివ్యసనంబు తెలుపనలవికాదు. నాయందుంగు వెఱ్ఱిదుఃఖం బపరిమితంబు. ఏమిసేయుదు. ఎటు నే నాతండ్రిఁ జేరుదు?

యదు:— (ఇంచుక యాలోచన నభినయించి) రాకుమారా! నీతండ్రికెవరయిన ద్వేషులున్నారా?

జగదీ:— (ముక్కుపై వ్రేలిడికొని యచ్చెరువందుచు) ప్రాణసఖా! నీవు కుశాగ్రబుద్ధివనుటకు సందియము లేదు. "ప్రాణసఖా" యనినన్నుఁ బిలిచితివని కోపగింపకుము. నాలుక జారిపోయెను.

యదు:— (నవ్వి) సజ్జనులతో నొకపదంబు నడచిన మాత్రననే సఖులగుదురు. కావున మిత్రులము ప్రాణసఖులనుటకు సందియంబు లేదు. కానిమ్ము. నీతండ్రిద్వేషులెట్టివారో తెలుపుము.

జగదీ:— ప్రాణమిత్రమా: సమీపముననే కోరగల్లు పాలెగారు మారనాయకుఁడను బోయవాఁడు నాతండ్రికి హితగురుఁడుగ నుండెను. ఆగ్రామమునుండి యొకవైద్యుఁడువచ్చి నాతండ్రికి మందిచ్చెను. అదిమొదలు నాతండ్రి యున్మత్తుఁడయి యిలువెడలి తిరుగసాగెను. నదియైదు దినంబులపిదప నా కిరాతకుని చెల్లెలు మాగృహంబుఁజేరి యూడిగపుపనుల నాదరించి హితంబుపచరించుచు నటించి నాయందుంగు వెఱ్ఱిదనయన్న మారనాయకుని పెండ్లియాడుమని యుపదేశించెను. నాతల్లి కోపమున నాపెను ధిక్కరింప నా చెడుపేడియ కడుకినిసి తన పడికి నాతల్లి యొడంబడదేని ఘోరాత్యయముపహరింతు. బలవంతమ్ముగ నైనఁ దన యన్నకిచ్చి వివాహము చేయించెదనని బెదరించెను. నాచెల్లెలి నేర్పరికాళ్ళన యా బోయ [illegible] నమాత్రానఁజూచి యొకనెలలో దనతండ్రి రాదాయేని వివాహంబున కొడంబడిన నతా

చారంబు జరిపెదనని నుడివెనఁట. వానినియ్యకొని పోయిరట పోయెను. నే విద్యార్థిదశ లోపకల్గి తేయుటవిలేక నా తండ్రిని వెదకవచ్చితిని. నా దుఃఖసమాచారంబిట్టిది. ఏమి సేయుదు.

యదు:— (దీర్ఘాలోచన సల్పినయంతి తమ్మునింజూచి) కృష్ణా; ఈ రాజకుమారుని దుఃఖవార్త వింటివి కదా; ఆ పిచ్చివానికతి యేమయి యుండును?

కృష్ణ:— అన్నా! ఆ ద్రోహి మారనాయకుఁ డాతనిరై రాజును బట్టించియుండునని నాకుఁ దోఁచెడు.

యదు:— తమ్ముడా! నాకు నట్లే తోఁచినది. ఆ పిచ్చిరాజు దొరకియుండునా?

జగదీశ్వ:— ప్రాణసఖా! ఇప్పటికి నైదుదినంబుల క్రిందట నీ ప్రాంత్యమున నొక పిచ్చివాఁడు సంచరించుచుండెననియును వానిఁ బెంబడించి యిరువురు పఱిగిడుచుండిరనియు నిచటి పసులకాపరు లాడిరి. కావున నేనీ ప్రాంత్యంబునఁ దిరుగుచున్నవాఁడను.

యదు:— ప్రాణమిత్రమా! వెన్నంటినవారు పిచ్చివానిఁ బట్టియుందురు. వానిని మారనాయకునిప్రక్కకుఁ గొనిపోయియుందురు. నీవు వెఱవకు. మా యింటఁ గమ్ము. మా కడిదికిఁ బోయి భుజించి యా క్రూరుని బాధలనుండి నీ తండ్రిని విడిపించుయత్నంబుఁ జేసెదను. సేనాబలంబు లేకున్న తంత్రబలంబు పోవునా?

చ. వెఱకువమయ్య మావెంట వీసరపోవునె? ధర్మబుద్ధి నే
మఱక యొనర్చు కార్యములు మంచిఫలమ్ములు నిచ్చుఁ గావునన్
దొరఁగక నీకు సాయపడి దుఃఖనివారకతంత్ర మూని యా
మొఱకుని మోసగింతు మఱి మోదమునందుము ప్రాణమిత్రమా.

ప్రాణసఖా! నీవింక దుఃఖింపకు. మేము క్రూరుని మోసగించి చంపవలెను. నీ తండ్రిని రక్షింపవలెను. ఆ పనికి నీదినంబున నే దీక్షవహింపవలెను. మనము పోవుదము రమ్ము.

జగదీశ్వ:— ప్రాణమిత్రమా! నేను చిన్ననాఁటనుండి చేసికొనుచుంటి. నే రాచకులంబునఁ బుట్టినను లింగ పరిచయతత్పరుఁడను. కావున స్నానాద్యాదివిషయంబులు నేను ముందుగఁ జేసికొనుట లెస్సగ మున్నది. దానికి మీరు సమ్మతింతురు కదా.

యదు:— ప్రాణమిత్రమా! నీ యిష్టానుసారంబు నడుపుము.

జగదీశ్వర:—

ఉ. ధన్యుఁడనైతిఁ బ్రాణసఖ తండ్రివిచారము దప్పలేదు నా
కన్యవిచారబుద్ధి నిజ మాడితి నీముఖదర్శనంబునన్
మాన్యతఁ గంటి నిక యనుమానము గానితి రాజవంశజుల్
గన్యను బోయనుండి యెటుగాచెదొ యన్యయ మెట్టు బ్రోచెదో.

యదు:— పోదుముపోదము నీవు తోడ్పడ రమ్ము.

(నిష్క్రమణము.)

పంచమరంగము.

అద్వైతబ్రహ్మశాస్త్రి - వితండవాది - అద్వైతగజకంఠీరవులు కామేశ్వరులు
యదురాయఁడు - కృష్ణుఁడు - జగదీశ్వరులు పిచ్చిచామరాజు - కోరగల్లుభటులు

గజకంఠి:— శాస్త్రీ! అద్వైతమత సిద్ధాంతమునుఁబట్టి యేల కంఠము తెంచుకొనియెదవు? నీమతమొకమతమా: జీవేశ్వర పరమేశ్వరులొక్కటయిన మనమందరము దైవములగుదుముగదా: అటులయిన సృష్టిస్థితిలయ కర్తృత్వము మాయందావహిల్లునుగదా: అటులగునా? సర్వజ్ఞత్వము మనకుఁ దటస్థించునుగదా: అటులేలఁ గనఁగునా. ఇది మూర్ఖవాదము. వదలుము.

బ్రహ్మ— ఏమీ! కోరున్నదని సిక్కినిక్కి మాటలాడెదవు. ఓటికుండకు వాగుహెచ్చునట్టు జ్ఞానహీనుఁడవు నీవ అడిగిన నే వెఱతునా? కాతిబొమ్మకు గిలిగింతలా? ఓరీమూర్ఖా; కుండలో వాయువాకాశంబులుండునా యుండవా? బాహ్యాకాశ వాయువులు ఘటములోనుండ వానిని నీవు భిన్నములని మోహమున దలంతువా? తలఁపవా? వాయువును శక్తిబలంబున వేఱుజేయనగు నవితలంగు జేమో? కానిమ్ము. అందుండాకాశము వేఱుపఱుప సాధ్యమగునా? భాండమును ఖండంబుజేసిన నందుండాకాశమేమగును. బాహ్యాకాశతత్వంబున లీనమగునుకదా: అటులనే శరీరమునందు వ్యాపించినజీవాత్మ శరీరము నశించినతోడనే పరమాత్మలోఁ గలయును.

గజకం:— అటులయిన సమస్తశరీరస్థజీవాత్మలు పరబ్రహ్మము చేరునుగదా? కర్మాచరణమేల?

బ్రహ్మ:— ఆలయశుద్ధికొఱకు కర్మయవశ్యము. నివాసస్థానము శుద్ధిగనున్న నివాసితేజమునకే కళంకముండదు. నివాసికి శుచిత్వముగలిగి పరబ్రహ్మము నందైక్యమగు సంతతిశక్తి పట్టునా?

గజకం:— శాస్త్రీ! ఇవియున్నియు యుక్తివాదములు. నిజములు కావు.

బ్రహ్మ:— మూర్ఖా. నీకుఁ దెలియకున్న విషయము బద్ధమగునా? ఎలయఱచెదవు?

గజకం:— ఏమీ: అఱచెదవా? అటులైన వినుఁడు. ఓరీ! మూర్ఖా: తల్లినెఱుఁగని మతమునీదొకమతమా? అద్వైతమంట ఆమాటకర్థము రెండుకావు ఒకటేయని కాదా? అటులయిన నేనడిగెడు ప్రశ్నకెటు బదులిడుదువు? నీతల్లియు నీభార్యయు నొకటేనా? వేఱుకదా? వేర్వేఱంటివేని నీమతముచెడును. ఒకటేరూపని యంటివేని నీవు తల్లికిమగఁడయ్యెదవు. దీనికేమి సమాధానము!

బ్రహ్మ:— ఓరీచాండాలా! నీవునీచుఁడవు: కావుననే నీచవాదమాడుచున్నావు. నేనట్టిప్రశ్నలు వేయరాదని వదలితి. వలయునేని నేనొక ప్రశ్నయడిగెద. సమాధానము పలుకుము. నీతల్లికిమగఁడొకఁడా? పలువురా? ఒకడంటివేని నీమతముచెడును. పలువురంటివేని నీతల్లిపాతివ్రత్యము భంగమగును. దీనికేమి బదులిడుదువు?

గజకం:— దానికిబదులిడరాదు " యని(తన్నుఁ బోవును:)"
(వితండవాది యడ్డుపడి విడిపించును.)

వితండ:— అయ్యా! మీరుభయ లస్థిభారములేక కట్టడముకట్టను యత్నించుచున్నవారు? ప్రారంభ

కనుకఁ బరమాత్మ జీవాత్మయను తత్త్వములే మిథ్య. ప్రాణస్థాపనకై చేయువాదము మిథ్యా వాదము. కావున నట్టివాదము నింద్యము.

కామే:— ఏమయ్యా! వితండవాదీ. అటుపలుకకు. రూపమునందనిపరబ్రహ్మముండదు. రూపమున్న పరబ్రహ్మముండదా? మేము పూజించుశక్తి రూపముగల పరబ్రహ్మ కాదా? లేదని యెటు కూసితివి? పంచ 'మ' కారములు సాధింతువేని నీకాశక్తియగపడును. అదినీకుఁ బ్రత్యక్ష ప్రమాణంబగు.

వితండ:— ప్రత్యక్ష ప్రమాణమయ్యోనేని నేదానిని సాధించెద. ఎద్దియుం నమ్మకూడదను పట్టుదల నాకు లేదు. అయ్యా! మీపంచ 'మ' కారసాధనచే నాకుఁ బిచ్చిపట్టునేమోయని భయమయ్యెడి.

పిచ్చివా:—(గంతులువైచుచు వారిఁజేరి)

వృత్తము:—పట్టఁగాఁబూనితే నన్నిటన్
గుట్టలన్ దిప్పెదన్ మిమ్మిటన్
కొట్టెదన్ దిట్టెదన్ బిమ్మటన్
చెట్టెదన్ జెట్టలన్ గూర్చెదన్.

(అనుచు నందఱిపైఁ బడఁబోవును) ఇక్కాకొకరు కలుగిపుచుండ భటులు వెనుకనుండి వచ్చి పిచ్చివానిఁబట్టి కట్టుదురు.

వృత్తము:—ముట్టితిరే నన్నిటులన్
గట్టితిరే రెట్టలను
నెట్టకుడీ కొట్టకుడీ
పట్టెద మీపాదములన్.

(అనుచుఁబాదములపైఁ బడఁ బోవఁ గొందఱుభటులీడ్చికొని పోవుదురు.)

వితండ:—(ఒకభటునింజూచి) ఓరీ! భటాగ్రేసరా! ఈ పిచ్చివాఁడెవఁడు. వీనిని మీరేల పట్టితిరి?

భటు:— అయ్యా! ఇతఁడు కోటగల్లు పాళేగారు బంధువు. పిచ్చిపట్టి కొన్ని దినములుగఁ బ్రోలువెడలి యడవులఁ దిరుగుచుఁ జేతికిఁ జిక్కకయుండెను. ఈదినమిచట దొరకెను. వెళ్లెదము.

(అనుచు భటులు పిచ్చివానిఁగూడి వెళ్లిపోదురు.)

వితండ:— చూచితివా! కామేశ్వరపంతులు. ఈ పిచ్చివాఁడు మీ మతమువాఁడేయని తలఁచెద.

కామే:— ఏమివితండవాదీ! అటుపలికెదవు! జ్ఞానమున్నదా లేదా? హేళనపూర్వకతో మాటలాడకుము. ఒకమంత్రముతో నిన్ను దగ్ధముచేయఁగలను. ఏమని తెలిసికొంటివి. మామతమువారెల్ల కాలము బ్రహ్మానందమునంది సుఖమునయుందురు. ప్రాపంచిక కష్టమెద్దియు వారికిఁ గానరాదు. దేహాత్రము తెలియదు. తాముండునదే భూలోకవైకుంఠమని యెన్నుచుందురు.

వితండ:— దైవము లేదనువారము మేము. నీతి లేదనువారు మీరు. కలిలో నీతిబాహ్యులతో మైత్రి పాముతోఁ జెలిమికాదా. అదుగా రుండినయింటిలో మిమునన్ని విడవరాదని పెద్దలు పలుకరా?

కామే:— ఓరీ! చాండాలా! నీ పెద్దలు చెప్పిరి. వారిని బ్రద్దలుచేసెద. నా యెదుటఁ బిలిపించుకొనిరమ్ము. ఆ తప్పు కూత కూసినందులకు నీతల యిప్పుడు బ్రద్దలుచేసెద. ఎవరడ్డుపడెదరో చూచెద.

(అనుచు వితండవాదినిఁ దన్నఁబోవును.)

(యదురాయఁడు, కృష్ణుఁడు, జగదీశ్వరరాయఁడు, ప్రవేశింతురు.)

యదు:— ఏమి కామేశ్వరపంతులూ! ఇటు గద్దలము చేయుచున్నారు? ఊరక కూర్చుండుము.

(కామేశ్వరపంతులు వితండవాది కూర్చుందురు.)

అబ్బన్న:--యదురాయా! క్రొత్తవాఁడితఁడెవఁడు? ఇతని పేరేమి?

యదు:— అయ్యా! ఇతఁడు [illegible] రాజపాలనకుమారుఁడు. తనపాలనతండ్రికిఁ జిచ్చి రాత్రి యరణ్యములఁ దిరుగుచుండ నతనిని వెదకవచ్చినవాఁడు. ఇతని పేరు జగదీశ్వరరాయఁడు.

కామే:— పురుషులందఱు జగదీశ్వరులు. స్త్రీలందఱు జగదంబలు. ఇదియ మా మతసిద్ధాంతము.

అబ్బన్న:--ఓరీ, జగదీశ్వర జగదంబలకు భేదమేమి? భేదము లేదు కదా? ఉభయలోకమేను. ఇది నమ్మదగినది. సందియము లేదు.

(జగదీశ్వరుఁడు ఉచ్చరించి.)

జగదీశ్వ:--(స్వగ) ఏమీ! ఈ విప్రునకు నా వార్త యెట్లు తెలిసియుండును? నేనింతో రహస్యముగ నుంచితినే! ఏమి సేయుందు?

యదు:— ప్రాణమిత్రమా! ఏమి యాలోచన చేయుచున్నారు?

జగదీశ్వ:—ప్రాణసఖా! ఏమియుఁ గాదు. స్త్రీ పురుషులొకటియని యీ విప్రోత్తముఁడాడెను. ప్రపంచంబున నట్టివికలవాయని యచ్చెరువందితి.

యదు:— మీరు తమతమ మతోన్నత్యము లప్పుడప్పుడు వెల్లడిచేయుచుందురు. క్రొత్తవారు వచ్చినప్పుడు తమపాండిత్యము వారి హృదయగతముఁ జెట్టిగొనఁజాలుదు. ఆమాట విడ్వదేల? కర్తవ్యం వాలోచింతము.

వితండ:— యదురాయా! ఆలోచించునంతటి పనియేమి తటస్థించినది?

యదు:— వితండవాదీ! ఆ రాజు పిచ్చివాఁడై యరణ్యంబులు తిరుగ నారంభించినవాఁడని వానికి హితశత్రువులైన కొరగల్లు పాళేగారు, మారనాయకుఁడువిని యుదేనమయమని యీ రాజకుమారుని జగదంబను బెండ్లియాడఁగోరినఁట. ఒకంబడ రేపు రాజ్యము [illegible] బల మంతమ్ముగ నా మెలఁతను బెండ్లియాడెదనని భీతిఁ గలిగించినాడు.

వితండ:— దానికి మీరేమి బదులిడిరి?

యదు:— ఒకనెల గడువు పెట్టి ఆ నెలలో రాజు దొరకదేని వివాహంబున కొడంబడుదుమని చెలిరిట. దానికై యీ ఘనుఁడు చింతించుచున్నవాఁడు. గదర్చాల మింతటిలో [illegible]

యున్నది.

కామే:— ఈ సంధాన మెవరెవరితో జరిగెను? ఈ జగదీశ్వరరాయని కొరగల్లుతో నెవరైనం జూచిన వారున్నారా?

జగదీశ్వ:— అయ్యా! ఆ బోయపాళెగాడు చెల్లెలు బొబ్బిలాంబ నాపాలనతల్లితో సంధానము జరిపినదట. నన్నుం జూచిన వారా గ్రామమున నెవరును లేరు.

కామే:— అట్లైనం జక్కంగనున్నది. రెండుగడియలకు మున్నొక పిచ్చివానినిం గొరకల్లుభటులిచ్చటినుండి పట్టికొని వాయువేగ మనోవేగములం బోయిరి. ఆ పిచ్చివాని ముఖము రాజవర్చస్సుండెను.

యమ:— ఏమి! ఏమి! కొరకల్లు భటులు పట్టుకొనిపోయిరా?

జగదీశ్వ:— ప్రాణమిత్రమా! ఆ పిచ్చివాండు నా తండ్రియగుటకు సందియంబు లేదు. దైవమా, ఏమి సేయుందు? తండ్రీ! ఆ క్రూరులు నిన్నేమిసేయుదురోగదా; నిన్నెంత దండింతురోగదా; నిన్ను ప్రాణంబున నుంతురో వధింతురో?

అ ను బం ధ ము 27.

యమ:— మిత్రమా! దుఃఖించినం బ్రయోజనమ్ము లేదు. ఆ మారనాయకునకు రాజకూతురు నిత్యమనియును రెండుదినములలో వివాహము చేసుకున్నం బిదప దినములు లేవనియును వివాహము విశేష డాంబికముగాక యుండవలెననియును రాజభార్య సమాచారంబుం బంపినదని బ్రాహ్మణులువారికిం దెలిపి వానిని హరినాథగ్రామము చేర్పవలెను. పిదప రాజా నెచ్చట నుండెనోయని తెలిసి యతనిని బంధవిముక్తునిం జేయ యత్నింపవలెను.

కామే:— ఇదిగో యుక్తి, ఇదిగో పక్షం.

వితండ:— యమరాజునిర్బద్ధ కదా! (యమరాజు నింజూచి) అయ్యా నేనును వితండవాదిన్నియై బోయపాళెగారునింజేరి నమస్తము సాధింతును. కార్యము గట్టెక్కింతును.

కామే:— యమరాజా! నా నైపుణ్యమించుక గని పెట్టుము. మీ కార్యము చేసెద. నా కార్యమును జక్కంబెట్టికొనియెద. నా శక్తిప్రభావ మెరుంగదా మీరెరుంగుదురు?

యమ:— అయ్యా! మీరును వితండవాదిగారును మాతోడవచ్చి కార్యనిర్వాహకత్వమునకు సాహాయ్యపడుము. ఆలస్యంబునకుం గాలంబు లేదు. మార్గమునం గార్యాలోచన లొనరింతము రెండు.

(వితండవాది, కామేశ్వరపంతులు, యమరాజు, కృష్ణ, జగదీశ్వరులు, వెడలుదురు.)

(అగ్నిహోత్రబ్రహ్మ - అద్వైత గణకంఠీరవులు లేచి.)

అ॥బ్రహ్మ:— అయ్యా! లెండు. మనకు సంధ్యావందనమ్మునకుం బోవుదము. ఇదిగో మీతో నేను మరల వాదము జరుపుదును. నా గ్వాదము పోయి పట్టువందనము క్రిందంబడినది.

అ॥గణకం:— నేనును నీతో నింక వాదము పెట్టుకోను. పోవుదము రమ్ము.

(నిష్క్రమణము.)



మైసూరు రాజ్యము

తురీయాంకము - ప్రథమరంగము.

వితండవాది - కామేశ్వరపంతులు - మారనాయకుఁడు.

మారనా:— [పంతులనుఁజూచి] సామీ! నిన్నరాతిరి సత్తి కొలువు చక్కఁగ జరిగినదియా? సుఖం బుగ నిదురపట్టెనా; దోమల కలవరములేదుకదా?

కామే:— దొరగారు! తమ వైభవ్యంబులోఁ జేరినవారికిఁ గొఱంత పుట్టినయుండునయ్యైన సుం దువా? తమచెల్లెలు నా కన్నిటను సమర్పెను. ఏకొదువయును లేదు. మనవారుకూడఁ దక్షి ణదండలలో దమకన్న సన్మానములు కలిగెనని సంతసించినారు.

వితండ:— దొరగారూ! నిజము. మేము పెరిగినచోట సకలసన్మానములు జరుగుచున్నవి. అందఱము సంత సించితిమి. పూర్వకాలమువారు బుద్ధిలేక మతములని రెండింటి యొకమతమువారింట మఱియొకమతమువారు భుజింపరాదని నిర్ణయించినారు. కామేశ్వరపంతులవారి మతము నే మెచ్చితిని. వచ్చినచోట మేయుదురు. రుచ్యములైన జలము ద్రాగుదురు. ఇంపైన చోట నిద్రింతురు. సుఖపురుషులువారు. అయ్యా మారనాయకుగారూ! మేమువచ్చి మూఁడు దినంబులాయెను. కామాంబిక రాణిగారు మనసైకాడఁబెట్టుదురు. మనమీదినమున నే వెళ్లవలెను. ఆలస్యంబునకుఁ గాలంబులేదు.

మారనా:— అలసతయేల? నేఁడే పయనమగుదము. [కామేశ్వరపంతులంజూచి] సామిగారూ! పయన మునకు మేలు లగ్నము నేఁడఁట. పెండిలిపయనము గావున మంగళదినమునఁ బోవలెనుగదా?

కామే:— మారనాయకా! నేఁడు శుక్రవారము. నాకుఁ బూజదినము. ఎల్లి శనివారము ప్రయాణ మునకుఁ గూడరాదు. కావున నేను భానువారమందియుమననే వెడలివచ్చెద. నీ ఢిల్లీకి ముఖ్యవు నీవుగావున నీదినంబుననే వెళ్లుము. మనవితండవాదియును జగదీశ్వరుఁడును యదురాయఁ డును నీవెంటవత్తురు. మారనాయకా! ఈ పెండిలి యెంతయు విచిత్రమైనది గనుక నీవును విశేషజనులను వెంటనిడుకొని పోవలదు. రాచనగరులోనే నీకు విడిది చేసియుంచినారు. అచటనే బసచేయుము. జగదీశ్వర యదురాయలు నీకు మిత్రులుగ నుందురు.

మారనా:— పంతులగారు! నాకెట్లు తానవిడియుటలో యీరేయి నిదురఁదెద. ఆ యందగత్తె పొందుదొరకుఁ గాలు. ఆ కన్నెలాడి నా కలలోవచ్చుచున్నది.

చం. వెలఁదులమిన్న నెన్నఁగల పూవిన్నెల మెచ్చునఁ గ్రమ్మ యున్నదా
ఘులఘులవిల్లుసాఁయుము వ్రావఁదిడఁకటఁ దొల్లు గన్నుఁ జే

కులఁ బడునాకు నాకలికిఁ గూడికఁ గల్గఁగఁ జేసితిరు మీ
వలుకు కుమారుపల్కుడు సె? ప్రాణము మీయది నిక్కువంబుగన్.

సామిగారా! మీయానతికి వేఱుదలంపను. నేఁ జైనమయ్యెద. (కామేశ్వరపంతులవారిం జూచి) పంతులవారూ! మీరు పలికినట్లొప్పున నిదట నే యీ రెండుదినంబులుండి సేవలు సలిపి యరటికి వాసగుచు. తమకువలయు దినుసులన్నియు సమర్చి మిము సేవింపుచుండు లాగు నా చెల్లెలికిఁ జెప్పిపోయెద.

కామే:— మారనాయకా! నీకేశ్రమయు వలదు. నీ చెల్లెలికి దైవభక్తి చక్కఁగఁ గుదిరినది. అప్పుడే నాచే నుపదేశమందినది. పూజాద్రవ్యములు నే నడుగకమున్నే యమర్చి సిద్ధపడియున్నది. ఆమె లోకోపకార బుద్ధిగనున్నది. పదురెట్టి శ్రమపడినను దానికిఁ జాలి గూర్పదిగాదు.

వితండ:— దొరగారూ! మనపంతులకుఁ దమయింట నైద్రియు: గొఱతఁబడదు. వారిమంత్రప్రభావ మట్టిది. వారిని జూచిన మాత్రములోనే జనులు వారు పెద్దలని గ్రహింతురు.

మారనా:— నిజము. నాకును వారికొలువు సనుంటకు మనసున్నది. తీఱిగాదు. పెండ్లికిఁ బోవలెను.

వితండ:— దొరగారూ! అటులయిన మీరీ దినముననే పయనమగుట నిజముగదా; నే నిదిదికి వెళ్లి మనవారికి వృత్తాంతము దెలుపుదునా?

మారనా:— సందియమేమి! తెలుపుము.

కామే:— వితండవాదీ! నేను మీబసకువచ్చి మాటలాడి మరలెద.

వితండ:— మంచిది పోవుదము.

(నిష్క్రమింతురు.)

మారనా:— నా తొలినోముపంట యిప్పుడుగదా నాకుఁ జేకూఱెను.

ఉ. అన్నులమిన్న మేనితళుకా బెళుకా కులుకా వెన్నఁగా
హొన్నుహొరంగ దెంత, తిరమూనని కాఱు మెఱుఁగ దెంత, మా
కన్నను గూడుచున్ మరుసుగంబుల నించుచు గారవించుచున్
మన్ననలందుచున్ మనుచు మానుగ నేలెద రెండునేలలున్.

అప్పుడుగదా నాసుగము మిన్నంటును. నాకుఁగల కొలదోసంబులొలఁగు. రాచపట్టినిఁ బెండ్లియాడెను. నీ దొంకటి తీరమ్ముగల దిట్టనాయని సన్నెల్లవారు కొనియాడెదరుగదా; ఆ కన్నెలాడి నన్ను వలచినది. కానిచో యీ జగజంతి దెల్లి యెదంబడునా? ఈ పంతుల వరుసైతము నాకు సాయముచేసినారు. నేను నే కొందఱిని మాత్రము పిలిచికొనిపోయెద. ఆ పిచ్చిరాజాను నేను మరలవచ్చునంతవరకు గదిలోఁగాచి యొవరికి వానియునికిఁ దెలియనటులఁ జెంచమని నా చెల్లెలికిఁ దెలిపెద. అదివిన్నాణికావున నన్నియుఁ జక్కఁబెట్టును.

(నిష్క్రమణము.)

ద్వితీయ రంగము.

వితండవాది. కామేశ్వరపంతులు. యదురాయఁడు. కృష్ణుఁడు. జగదీశ్వరుఁడు.

వితండ:— (యదురాయనిఁ జూచి) యదురాయా! ఆ మారనాయకుఁడీదినమున నే వాదనారు

గ్రామమునకు వెళ్లుచున్నవాడు. వానివెంట నైదాఱుగురు భటులుమాత్రము వచ్చుచు. మనము వానివెంటనే వెళ్లవలెనుగదా?

యదు:— వెళ్లవలెను. వెళ్లుటకేమి. ఆ పిచ్చిరాజెచ్చటనుండునది తెలియకున్నది. ఈ పట్టణ నివాసుల నెవరిని విచారించినను వానియునికి తెలియదనుచున్నారు. కారాగృహంబున వాఁడు కానరాడు. మనమీ మారనాయకుని వెంట వెళ్లితిమేని యూరు రాజేమగునో? మనవూనినపని పూర్తముకాదు.

జగదీశ్వ:— ప్రాణమిత్రమా! నాతండ్రి యెందును గానరాడు.

సీ. ఘోరాటవులఁ జేరి దారి గానక తిరి
  గానున్నవాఁడని నిన్ను గన్నతండ్రి
గుహలను నేఁడూడి యహరహములు తిరి
  గి నినుఁ గానక్రుగ్లినో జనక యెందు
గరువుగట్టుల నెక్కి కఱకునట్టులు ద్రొక్కి
  కన్నతండ్రి తనయునికి నవట
నగరులనగముల నడియాడి వెంగేరి
  గానిని న్నెందునుఁ గానక తి

గీ. ఏమిదోఁపదు జనక నీవెందుఁ జనితి
క్రూరుఁడే బోయ నినుఁ బట్టి కుతుక నెట్టి
యసువులు వెస నార్చెనో గాని యుంటివేని
నగపడవె నీవు నాయనా యవనిలోన.

ప్రాణసఖా! నాకేమియుఁ దోఁచదు. నా తండ్రి కానరాడు. మనము తలఁచినరీతి నీ క్రూరునిఁ బరిమార్చితిమిపో నాతండ్రి వచ్చునా? నా తల్లిదుఃఖము మానునా? నా చెల్లెలి మానసంబునకుఁ జల్లఁదనంబు గలుగునా?

యదు:— మిత్రమా; నీవిటులడలఁ నగునే; పూనినకార్యంబు విడనగునే.

చం. అడలఁ బ్రయోజనంబగునె? యాకట! యాకటికిఁ గగటారికిన్
మెడనిడఁ జేసి బాహుజులమేటికొలంబునుఁ గాంచి పిమ్మటన్
బుడమి సమస్తమున్ బుడకి భూవిభువార్త లెఱుంగఁ బోలదే?
బడుచుల బోల నానె నగుబాటగు గాదె జగానసెవ్వగన్.

ప్రాణసఖా! నీ తండ్రి కైవగచు సమయంబిది కాదు. ఈ కిరాతకునిఁ బరిమార్చి యా క్షత్రియ తరుణిమానంబును గాచి రాజ్యంబీ ఘాతకునుండి రక్షించిన పిదప మిగతకార్యంబు చక్కబెట్టనగును. కాదేని బాహుజులకులంబునకుఁ గళంకంబు కలుగు. ఇది నిజము.

కామే:— అయ్యా! జగదీశ్వరా! నీవేల యీరీతిఁ బరితపించెదవు. నీతండ్రి ప్రాణముతో నున్నవాఁడ నుటకు సందియమ్ము లేదు. నామాటనమ్ముము. నాశక్తిప్రభావంబు నీ వెఱుఁగవు. నీతండ్రి వారిరెండుదినములలో యిందువచ్చును. మారనాయకుని యీపురినుండి వెడలించి నీ పురిఁ జేర్చి మీ పన్నిదము తప్పక ఫలింపఁ జేయుదు. నావద్దఁ గృష్ణరాయఁ డొకఁ డుండ నిందు. క్రుచ్చిత్రుచ్చి నన్నెద్దియు నడుగకుడు. సాహసరు లక్షత్రియులపొత్తని తలఁపకుఁడు. శక్తి కలవారందఱు సాహసులే; మీ రా మారనాయకునిఁ బిలిచికొని యీ దినంబుననే వెళ్లుడు. జగదీశ్వరా! నీతలంచిన కార్యములెల్ల ఫలించినచో నీ చెల్లెలిని మాయదురాయున కిచ్చి పెండ్లి చేయవలెను సుమా. అట్లు మఱచెదవేమో.

యదు:— పంతులవారూ! ఫలాపేక్షించి కార్యము చేయుదునని తలంచితిరా? వివాహమనునది వధూవరుల మానసమునఁ బుట్టుమోహాతిరేకఫలంబు గాదా? తన సోదరి చిత్తవృత్తికి నతఁడు ప్రాఁటకాఁపా? ఆ సుందరి మానసమెట్లుండునో?

జగదీ:— యదురాయా! ప్రాణమిత్రమా! విను. అట్లు పలికెదవు. నీ సౌందర్యాకారంబు పురుషులఁగ నగవడు సుమగోలువారు మరి మోహింతురనిన నవయౌవనవయోముదితలు ముదితలు మోహింపరా! నిన్నుఁ జూచినకంటె నన్యులఁ జూడఁ గలరైనఁ దలంతురా? ఇపుడేల యీ మాటలు. కామేశ్వరపంతులవారి పలుకు లతివిచిత్రంబులుగ నున్నవి. వారిపై భారముంచి నేఁ బురిఁ జేరెద. అయ్యో! నేనెట్లు పురిఁ జేరుదు?

సీ. నాతల్లి నను గని నీతండ్రి యెవియని
యడిగిన నేనేమి యాడనేర్తు
గహనంబులో నేను గనకైతి జనకుని
యని జననికి నెట్లు వినుపనేర్తు
ఆదరంబునఁ జేరు సోదరికే రీతి
నూఱటఁ గలిగించి యుండనేర్తు
ప్రమదించి గారవించిన తండ్రిఁ గానక
మందిరమెట్లు చేరి మనఁగ నేర్తు

గీ. పంతులాడిన మాటలమంతనమ్ము
నెఱిఁగి జాలను నెట్టుల నూఁగనేర్తు
సందియము గూర్తె మిత్రమా డెందమునకు
ప్రాణముల నున్న వాఁడె భూపాలుఁడవని?

యదురా:— మిత్రమా! నీవిపుడీరీతి వ్యసనాయత్తచిత్తుఁడవైతివేని కార్యంబెల్ల చెడును. ఇట్టిస్థితిలో ముందు మనము తలంచిన సాహసమెటు చేయుదువు?

కామే:— జగదీశ్వరా! నామాటలు నమ్మి నీవు వెడలుము. కార్యంబు ఫలింపఁ జేయుపని నాయది. పయనమ్ము గమ్ము. లెమ్ము. (కృష్ణునిం జూచి) కృష్ణరాయా! నాదొక విన్నపమున్నది చేసెదనంటివేని తెలిపెద.

కృష్ణరా.—పంతులగారూ! కార్యంబుగట్టెక్కించ నెంతటిపనినైన సేయుదును. సరిపోయిన మా ర్గమేమి తెలుపుదు.

కామే.—ఏమియుకాదు. ఈమారనాయకుఁడీప్పురి వదలి యించుక దూరంబు చేరినతోడన నీవు సేనాని వేషంబు దాల్చి పాలేగారు వీటిలో నా సేనానుసేవకుఁడై నామహిమఁ బొగడుచు నా ప్రభావంబెల్లరకుఁ దెలియఁజేయుచు నన్ను దైవంబురీతిఁ జూచుచు గాఁచియుండవలెను. రెండుదినంబులిటు చేసినఁజాలును. కార్యంబు దక్కఁబెట్టికొనియెదను. నీవచటికి వచ్చునపుడించుక నల్లమందు తెచ్చికొని సిద్ధముగనుంచికొనియుండుము.

కృష్ణ:—పంతులవారూ: తమయిష్టానుసారంబొనర్చెద.

వితండ.— ఈ పంతులవారి మార్గములతివిచిత్రములు. మనము ప్రయాణమునకు సిద్ధులముగుదము.

పంతు.— యదుకాయా! నేఁడోయివచ్చెద. నీచాతుర్యశక్తిచే సకలకార్యంబులు చక్కబెట్టుదు.

యదు.— మంచిది.

(నిష్క్రమింతురు)

తృతీయ రంగము.

కామేశ్వరపంతులు - ఓబళాంబ - కోట్లిగ.

అనుబంధము 28.

కామే:—(స్వగతము) కానిమ్ము. ఆ శనైశ్చరుఁడు వెడలిపోయెను. తలఁచినంతపని నా మిత్రులొనరింతురు. ఇఁక నేఁ బూనినపని సాధింపవలెను. ఆ కిరాతుని పట్టె తెల్లకాలంబు మారుని ఫల్లంబులఁ దల్లడిల్లుచు నహోరాత్రంబులు పురుషుల్లఁదాలఁ దెచ్చికొని తారుసుఖము గొల్లలాడుచుండును. చిన్నరాలిని యన్నయున్నప్పుడే క్రొన్ననవిలుకాని కేళికిఁ జిన్నకవచ్చి క్రన్ననఁగూడెను. స్వేచ్ఛగనుండునపుడు నన్నువీడునా? కంటునిడొంకాలపాలయి యుకాంతమునున్న నానంగతిఁగోరి యిప్పుడే యూయింటివచ్చును. అప్పుడింతనేర్పుఁ జూపవలెను.

సీ. వెలయొప్పులాడులు కలుములుగలవానిఁ
గలయులాగెడి రీతివెలదిలాగె
బౌజారిమదవతు లాజారులనుజూచి
గోజాడుబలెనది జూడునన్ను
తిండిచేఁగండలు మెండయి యిత్తుకో
దండునిరతికేళిఁ దవిలియుండు
జవ్వని నిదురకునెవ్వానినైనను
మవ్వముగాఁ గోరిమమతఁగూడు
తే. గీ. కొమ్మవిట పాళికినిఁబట్టు కొమ్మభళిర
యింటి జారులకును జేతిబంతిగదర

కలికి కాముకజనులకుఁ గలిమియగుర
పనిఁ జేఁబట్టి పనులు సాధింపఁదగుర.

దుర్మార్గవృత్తినైన మీకలికాలంబున జనులకుఁ గార్యసాధకోపాయంబుగఁ బరిణమించును. నిన్నరాతిరి యీ వాని నసుఁజేరి మారుకేళినిఁ దేలినపుడు రాజావృత్తాంతం బడిగితినిగదా? ఉన్నవాఁడని తెలిపెనుగాని యెచటనుండునది తెలుపదాయెను. ఈనాఁడు చేసియను క్రీడ లోఁగూడక శక్తిపూజ నెపంబిడి శరీరము మఱచునాగున మత్తెక్కించి మదపతీనామంబు సార్థకంబుఁ జేసి మదినుండు రహస్యంబు బలిఁగినెద. చూపెద నాసాహసంబు.

(అనుచు నానామానుష చింతనభినయించుచు మఱుఁగునఁ గూర్చుండును)

ఓబళాంబ ప్రవేశము.

ఓబళాంబ:— అనుబంధము 29.

ఆ వలపుల కుప్ప వంతులు నాయన్నయన్నవాఁడని వెఱది తానై నాపైఁబడక క్రేగంటి చూపు తూపులచే నాయెదకుదురుసు చెదర్చి చిఱునవ్వను బసుమముచే నన్నుఁ దనదానిగఁ జేసికొనెను. రాతిరి నేనై వానిపడకఁ జేరి చీఁకటితప్పుపనికిఁ వేడినతఱి వెలుచెను. వెఱవ వలదని మైచఱచినతఱి నాకునుగంబులు గొల్లగ నందించెను. ఆవలకానిని నే వదలఁ జాలను. నాయన్న భీతు వానికి విఁకఁ గొన్నిదినంబులుండదు. మనపూర వానిం జిలుకవలు మాటోడు బలువంపుఁ బనికిఁ బ్రేరేచి చక్కెరలూరు కెమ్మోవిపానకమ్మున్ గ్రోలి సంతనము నందెద.

చ. వచ్చవులుంగురాలు, నసుఁబాయక, యెల్లెడ డెంద మందునన్
నిచ్చలుచేరి తూళియయి నెయ్యమువీడుచు వాడితూ పులన్
గ్రుచ్చుచునుండ నేనెటుల గుట్టున నుండుదు? కోడెకాంద్రనున్
మచ్చికమీరఁగూడి మదిమంటల నార్పక మించి సౌక్కుకన్.

ఆ యందగాడు వదుఁగట. ఆలు లేదఁట. ద్వారకనుండువాఁడఁట. క్రొత్తగ నిచటికివచ్చి గ్రుమ్మరుచుండునఁట. సత్తినిఁ గొలుచువాఁడట. బాపనవాఁడయిన నన్నివంగడముల వారితో నోగిరముఁబుచ్చుకొనునఁట. ఇట్టివాఁడు నాకు మగఁడయిన నాసుగంబునకు మేర యుండదుకదా. నా మగడగుటకు నొడంబడె నేని నాపానమైన వానికినిత్తును. నేడందులకు వేఁడెద.

(అనుచుఁబోయి చింతనభినయించుచుఁ గూర్చున్న వంతులనుఁజూచి యచ్చెరువందుచు నరనఁజేరి)

ఏమిది. వలవంతఁ గుందుచు నున్నవాఁడు. పల్కరించెద. నా వలపుల సామీ! నీవేల మోమువంచికొని యిటుకూర్చుంటివి? నిన్నెవరేమనిరి? మౌనమూనితివేల? ఈ పీటకి నేనిత్త డేలికసాని నైయుండ నన్నేలుసామికి నీకు నేకొఱంతయు నేలగలుగును? నా మేను నీయది. నాసిరి నీయది. నాపానము నీయది. నమ్ముము. నీవు నన్నొల్లకఱి నే లెదనని ప్రలినబొనఁగి

నహో నిన్ను నీ నెలనెలు సామినిఁజేసెద. సత్యమిది. నా దేహమంతయు నీసొంత నది. నను సరసఁదీసి కౌఁగిటఁజుద్చి నీ కెమ్మోవి చక్కెరపానకంబుఁగ్రోలనిచ్చి ముద్దుల లాలించి గారవింపుము. (అనుచుఁ మైఁబడఁబోవును.)

కామే:— ఓబళా! నన్నంటకు. నా మానసము వ్యసనాయత్తమైనది. సంతోషానుభవంబునకు సమయంబుగాదు.

ఓబళా:— హాఁతకాఁడా! సంతసమునకు సంతరయేల?

పంతు:— ఓబళా! అబలకు నీకు నా కార్యంబుఁ దెలిపిన నేమిప్రయోజనము? నా కార్యంబు నీ శక్తి మించినది?

ఓబళా:— సెబాసా! చేతకానివారివలె లనిరిమొంచకు. అంతటి దుర్లభంబుగ ననుఁజూపకు. ధీరత్వమున నే నేరికి వెనుకఁద్రొక్కను. నీమది దెలుపుము. పిదప నా బలిమిఁజూపి నిను మెప్పించెద.

పంతు:— మోహనాంగీ! అసాధ్యమైన కార్యము నీవెటు లొనరింతువు? బ్రహ్మలవలికి చేల వర్యెదవు?

ఓబళా:— వగకాఁడా! ఈ నెరవాది పలుకులేల? వట్టివగ్గలు పలుకుదానను గాను. ఇఁక నీ యాలమాటలు చాలు. నామనసు మరయఁగోరితివి కాఁబోలు.

పంతులు:— ఓబళా! నీవు నాకుఁ జేయు పరిచర్యచే నే ముదముందినాను. రాత్రింబవళ్లు నన్ను నీ వాదరించునంత మతిరేయువ గాదరించిరి? నీపై నాకుఁగల మోహాతిరేకంబు తెలుపశక్యంబే? నీ నీటు నీ కులుకు నీ యందము నీ మాటలనేర్పు నీ నెరజాణతనము నీ శయ్యాచాతుర్యము మఱిరేయిరి నేనెఁగలదా? నీయట్టి వలపులవెలవను వదలఁగలనా? నాకుఁగలిగిన చింత నీ విషయంబునఁగాదు. నా విషయంబునసే.

ఓబళ:— చెలికాఁడా! సందియమేల? వైళంబె దానిఁదెలుపరాదా?

పంతులు:— మోహనాంగీ! నే శక్తిపూజను చేయుచుండెదను. రేపు దుర్గాష్టమి. పైగ శుక్రవారము. నాకది పెద్దదినము. అదియుఁగాక ద్వాదశవర్షదీక్ష రేపటితో సమాప్తమగును. ఆ పూజ కుసైద్ధి గొఱఁతకలిగినను నాకు నశుభంబగును.

ఓబళాం:— అందగాడా; పనికిరాని పనికిఁగాను వనటఁగుందుట తగునా? ఈ పీడు నీయది కాదా? సిరి లేదా? సంబారములు లేవా?

పంతులు:— మోహనపురాణీ; ధనకనక ధాన్యాది వస్తువులకుఁ గొఱఁతయని నేఁ బలికితినా?

ఓబళ:— చెలికాఁడా! మతియేది నీకుఁగావలయును.

పంతులు:— (ఆలోచించి) మోహనాంగీ; నేనేమని తెలుపుదును? నాచేయుశక్తికి రేపునదిరేయి నరబలియివ్వవలెను. అదియెటు సాధ్యమగు?

ఓబళ:— వలపులసామీ; అదియెంతటిపని మనయింటఁబలుపురు గొలువునసున్న బాలకు డా? వారిలో ముఱింతునప్పు డొకనినిఁ బట్టిబలియివ్వనగును.

పంతులు:— కులుకుమిటారీ; నీ పలుకు నాపైనతిశయ మోహరసంబు జిలుకును. అయిననీవేమి చేయుదువు. నీకు సాధ్యమైన కార్యములన్నియు నీప్రియునికై నీవొనరింపనమకట్టితివి. సాధ్యముకానిపని నీ వెటుచేయఁగలవు?

ఓబళా:—ననవిలుకాఁడా; మానసిబలికదా నీవు కోరితివి? మతియేమి? కొలువు గొలుచుమానసి వనితె కాఁడా?

పంతులు:—వలపులరేడుయొయ్యారీ; అట్టివరంబు వనికిరాదు. సార్వభౌమలక్షణంబులు గలపురుష రత్నముసు బలియిచ్చినచో శక్తిసాక్షాత్కరించి కోరినవరంబులొసఁగును. అదికదా నా చింత.

ఓబళా:— [ముక్కుపై వ్రేలిడి యాలోచించి] వచ్చెనిలుకాఁడా; మనయింటనొకపిచ్చిరాజున్నాడు. వాని నాయన్న యెవరికిఁ దెలియనట్టుల యింటిలో పలినేలమాళిగలోఁ గట్టివేసి పెట్టియున్నవాఁడు. తానువచ్చినపిదప వానినిఁ జంపఁదలఁచినాఁడు. ఆపిచ్చిరాజు పనికివచ్చునా?

పంతులు:—ప్రేయసీ; ఆరాజు పుట్టుపిచ్చియా? పెట్టుపిచ్చియా?

ఓబళా:— చెలువవిలుకాఁడా; పెట్టుపిచ్చి. నాయన్న వాగాడంబరాచార్యుడను పెద్దానిఁ బ్రేరేపించి మందిప్పించి పిచ్చిపట్టించి వాఁడదవులు దిఱుగునపుడు వానివెన్నంటి వెంటఁబట్టినాఁడు.

పంతులు.—మనోహారిణీ. ప్రాణప్రియా. నీయుపకారంబునే నెటుమఱతు. నీ పలికినరాజా నాపని? వచ్చును. నేఁటిరాత్రి నీవభ్యంగనస్నానము చేసికొని నాభార్యగఁ బ్రక్కనఁ గూర్చుండి శక్తినిఁ బూజింపవలెను. మనకాశక్తి కోరినవరంబు లొసఁగును. అర్ధరాత్రి సమయంబున కొకగండెద్దులబండి సిద్ధముగనుంచవలెను. ఆరాజును శ్మశానమునకుఁ దీసికొనిపోవలయును. నేనచ్చటినుండి మరలివచ్చి మంగళస్నానంబు సేయునంతవఱకు నీవొకగదిలో దాచికొని యెవరికిఁ గానరాకయుండుము. ఎవరు పిలిచినను మాటలాడకుము. "శక్తీ! నన్ను నీలోనుంచికొని రక్షింపుము" అని ధ్యానించుచుండుము. పిదపఁ గలుగుసుఖంబు నీవు గాంతువు.

ఓబళా:— వగలమగఁడా! నీతగులమువాకు బలమాయెను. నిన్నుఁ జూడక నిలువఁజాలను. నేఁడుగదా యీ ప్రాణనేఁడెల్లనైన తెగక మరుసంగంబుల నోలలాడుదము రమ్ము తడవేల?

అనుబంధము 30.

పంతులు:—వయ్యారీ! నా సేవకుఁడు రాకతడసినాఁడు. ఏల? వచ్చుమని తెలిపియుంటిని. ఇప్పటికాలపు సేవకులకు సమయము కార్యము కానరాదు.

ఓబళా:—చెలుముల చేడా. నేఁ బోయిపిలిచివత్తునా?

పంతులు:—వారీ! నీకేల యాయాసము. వలదు. రమ్ము సరసఁ గూర్చుండుము.

(ఓబళాంబ కూర్చుండును.)

కిట్టిగాడు ప్రవేశించును.

పంతులు:—ఓరీ! కిట్టిగా! నేనెపుడు రమ్మని యానతిచ్చియుంటిని. యెప్పుడువచ్చితివి?

కిట్టిగాడు:—మహాప్రభూ; నేనపుడే వచ్చితిని. ఈనగరులో నొకయువతి నామార్గంబున కడ్డముగ నన్నే మోహపళ్ళలడగి నన్నేమో చేయ యత్నించెను. తనగదిలోనికి రమ్మనెను. నేను తమపేరు చెప్పి భీతిఁ గడపివచ్చితిని?

పంతులు:—ఓబళా! ఇదియేమి? పురుషునిఁ జూచి స్త్రీ యూరకయద్దగింపవచ్చునా? అది యెవతరో దానినిఁ గని పెట్టి బుద్ధిగా దనిదండింపుము.

ఓబళా:—చాలికాఁడా. చెలువునిఁ జూచిన చెలికించుకమదినెనరు కలుగును. అదియేమితప్పు? ఈ బంటు రూపరి కావున యా చెలి కోరియుండును. నీఁడెంతటికట్టడికటికరో దానిగోరివచ్చిన వాఁడు.

పంతులు:—వాకే. ఈ బంటురౌతుంటన్నాడు. వాళ్లింటుండటకనంబు నాసికినంటరాదు. (కిట్టిగానితోడ)
కిట్టిగా! నీవీయింట ధ్రువముగనుండుము పొమ్ము.

[కిట్టిగాడు వెళ్లును.]

మోహనాంగీ. మనపడకటింటికిం బోవుదము రమ్ము.

ఓబళ:—మంచిది.

(నిష్క్రమణము.)

తృ తీ య రం గ ము.

కామేశ్వరపంతులు - కిట్టిగాడు - ఓబళాంబ - రామరాజు.

కామే:—కృష్ణరాయా! మనకార్యంబు సఫలంబగును. ఆపిచ్చివానిని విప్పుడే చెప్పిన నల్లమందు తెమ్మని చెప్పియుంటినే తెచ్చితివే?

కిట్టిగాడు:--పంతులు. ఇదిగో తెచ్చినాను. పుచ్చుకొనుము. [అనుచు నల్లమందిచ్చును]

పంతులు:—[దానినిపుచ్చుకొని] అబ్బా. ఎంత పెద్దగుళిక తెచ్చినావు. మంచిదాయెను. మోక్షద్రవ్యము నుభుజించి జ్ఞానరసము పానీయముగఁగొని యోగసిద్ధమాత్ర సేవించినచో శాశ్వతానందంబు గలుగును. దురదృష్టవంతులకు మూడుదినంబులైనను నట్టియానందబు సమకూడును.

కిట్టిగాడు:--పంతులు. నీవుపలికిన వస్తువులెక్కడివి? వానినెవ్వరికేనిమిత్తమిప్పుడు గొంటిరి?

పంతులు:--కృష్ణరాయా: వినఁగోరితేని దెలిపెద వినుము;

శా. మోక్షద్రవ్యము మాంసమౌను గద సమ్మోదంబు సిద్ధించు, నా
పేక్షన్ జెల్ల భుజించువారి కెప్పుడున్; బీయూష్యమై, సేవ్యమై,
యాత్మోద్రేకజము, జ్ఞానదాయకరసంబే పేయమౌ నంబుపై
యత్యుగ్రంబగు ముక్తి సిద్ధ్యనహిఫేనంబిద్ది సేవించినన్.

ఈద్రవ్యసహాయసంపదచే నేనా మిత్త్రకానిని మట్టిలఁజేయుదును. పిదపఁ బారాగాసిన నొకగూఢమైనగదిలోఁద్రోసి పిచ్చివాని నోరుకట్టి పట్టుకొనియుత్తును, బండిపైకెక్కించి నైర్ఋతిదిశ మనము పాదనారు గ్రామంబు చేరవలెను. ప్రయాణంబునకు సిద్ధంబై యుండుము.

కిట్టిగాడు:—పంతులూ; గదిలోఁబడినయా పిచ్చియెడలు నడిచిన మనపని చెడునుగదా?

పంతులు:—కృష్ణరాయా: ఆ యింటి మెత్తెక్క పైమంచిపడియుండును. అదియును. ఒక వేళ కొంత కాలముపైన స్మృతివచ్చినను శబ్దము చేయునటుల నే బోధించినాను. సేవకులు నైతమిచట రోమిజరుగు చుండినను నాది మౌనమూనియుండునటుల యేర్పాటు చేయించినాను. కావున మనపని సులభముగ జరుగును.

కిట్టిగాడు:—పంతులూ! నీప్రజ్ఞయనద్భుతము నీయుపాయసారంబునకే మందిరం. త్వరలో రమ్ము.

(పంతులు మెల్లిమెత్తెక్కిన ఓబళాంబను దెచ్చి యొకగదిలో ద్రోసి చిలుకువేసి మరలలోనికిఁ బోయి నోరుత్తుకమనటీకించి పెదకట్టగట్టఁబడిన పిచ్చిరాజును దెచ్చి తాను కిట్టిగాడును వెళ్లిపోవుదురు.)

[నిష్క్రమణము.]



మైసూరు రాజ్యము

నాల్గవాంకము - ప్రథమరంగము.

యదురాయుఁడు - రామేశ్వరపంతులు.

యదు:— (రామేశ్వర పంతులఁజూచి) పంతులవారు: మీరు వచ్చినప్పటినుండియు యేకాంతంబున మిమ్ముఁజూచి కొంతసంభాషింప వలెననిచిత్త మిగులఁదొత్తుచుండినను సందర్భము కుదురక యుండెను. నేఁడీవేళమున నట్టిసమయ మిప్పుడుతటస్థించెను. ఆపిచ్చిరామరాజును మీరెటుల దెచ్చితిరి?

రామే:— యదురాయా! ఆవివరములు నీకేల? కార్యమైనదియొకటి. నామతము నీతిబాహ్యమైనదని యూహించి నుడివితివి కదా? అట్టినీతిలేని మత మెంతటిపని చేయును చూడుము. మారనాయకుని సోదరిని యాదరించి మారుకేళిగ లాలించిచరులం కొలిపి నాసేవలో నిలిపి స్మరావేశతఁ బైకొనవచ్చినవేళఁ గాచి దానిని నిర్దాక్షిణ్యముగఁజూచి శక్తిపూజామిషంబున రాజబలి నపేక్షించి పిచ్చిరాజును బలియిడ నొప్పించి, యామత్తకాళినిచే రాజుండుస్థలంబుఁదెలిసి దానిని మత్తుఁగొనఁజేసి గదిలోఁద్రోసి పిచ్చిరాజుతో నీపురిఁజేరి యా రాజుకు ఏదినపిచ్చిమందును వెలి గక్కించి మత్తుదించి రక్షించుచున్నాఁడను. ఇఁక రెండుదినములలో నారాజు మునుపటివలె నారోగ్యముగనుండును.

యదు:— అయ్యా! నీ మహదుపకారంబు నే నెంతని కొనియాడుదు. ఈ కలికాలంబునఁ గార్యసాధకమతంబు నీయదియనుటకు సందియంబు లేదు. నాయుదంతంబంతయు జగదీశ్వరరాజునకుఁ దెలియునా?

రామే:— అన్నియుఁదెలియును. ఈ దినంబునవచ్చి తండ్రితో మాటలాడెను. ఏమేమో రహస్యములు సైత మాడుచుండెను.

యదు:— పంతులూ! ఆ మారనాయకుఁడు వివాహమునకుఁ ద్వరపడుచున్నవాఁడు. వానిఁ దుదిముట్టింప వెరవెద్ది? వానివెంటవచ్చిన భటపంచకము తప్పక వానిపంచ నిలిచియుండురు.

రామే:— యదురాయా! నేనిప్పుడు వారిబసనుండియే వచ్చితిని. వారికిఁ దప్పఁద్రాపినాను: మత్తెక్కి పడినారు. మతికొంచము మద్యమిచ్చి యిచ్చటికిఁ బిలిచికొని వచ్చుచున్నాను. ఇచ్చటనే వానిపని ముగించి భటులకుఁ బంచత్వము గలిగింతము.

యదు:— అయ్యా! ఏమికారణంబు చెప్పి నీ వతని నిచటికిఁ బిలిచికొనివచ్చెదవు?

రామే:— నేఁటిరాత్రి వివాహము. నాయకసాని యాటపాటలు జరుగును రమ్మని పిలిచికొనివచ్చెద.

యదు:— అయ్యా! నాయకసానియెవరు కావలెను?

పంతులు:—మనవారిలో నాట్యము అభినయము చక్కఁగ వచ్చినవారు స్త్రీవేషంబు దాల్చి యాడవలెను. వారికి శాస్త్రనాట్యము సైతము వచ్చియుండవలెను. నాకువచ్చును. నేనాకవిత్వాని నతో మరియొకరిపనికిఁ జాలరు. మనకృష్ణరాయలవారికి భరతశాస్త్రము వచ్చునుగదా; వారిపనిఁ జేయఁజాలరా?

యదు:— పంతులుగారూ! ఆరీతి నే నెటులైయున నేర్పాటుచేసెద. నీవు మూఁడుగడియలలో వానినిటకుఁ దోడితెమ్ము.

పంతులు:—మంచిది. నేఁటిలోయిపన్నెద.

(నిష్క్రమణము.)

ద్వితీయరంగము.

మారనాయకుఁడు - యదురాయఁడు - కామేశ్వరపంతులు - వితండవాది

భోగముసుబ్బాసాని.

సుబ్బాసాని యాడుచుండును.

మారనా:—(మత్తెక్కి) ఏ, సానీ! మంచిపద్దము నాపైఁజెప్పి రేకులిచ్చెదు చూతము.

సుబ్బా:—(నవ్వుచు నలుదిక్కులఁ జూచి) మంచిదిసామీ. అటులనే జెప్పెద.

ఉ. నాయమె మారనాయక యనంగశరావళినుచ్చి పానముల్
బాయఁగ? శాల్మిపిడఁగ నపాయము చేసెదే? యెఱుంగవే?
కాయజుఁ డీయిలన్ యువనికాయముకాయముఁ గాలఁజీల్చుబా
లాయముగాను, బాకులఁ జలంబున నివ్విధిఁబట్టిచూడుమా.

(అనుచు నభినయించుచు బాకునుదీసి మారనాయకునిపొడచును. మారనాయకుఁడు హా! హా! యని లేవంబోవ)

కామేశ్వ:—(వానినిఁ బిగఁబట్టి) మారనాయకుగారు. భయపడకుడి. లేవకుడి. మాసుఁడీరీతిఁ దన కటారులఁ గ్రుచ్చునని యభినయించెను. ప్రత్యక్షాభినయమిది.

సుబ్బా:—"బాకులఁ జలంబున నివ్విధిఁబట్టి చూడుమా" (అనుచు మరలఁ బొడుచును. మారనాయకుఁడు క్రిందఁబడి ప్రాణంబులు వదలును.)

కామేశ్వ:—సుబ్బాసానీ! నీ యాటపాటలు చాలును. నవ్వులాటలచే నితనిప్రాణంబులు దీసితివి. ఇఁక నీయిల్లు చేరుము. యదురాయా ఈ శవమును రహస్యముగా నైపటమయినను ద్రోయింపుము. నేనున్ను వితండవాదిన్ని పోయి ఘటపంచకమును దుదిముట్టింతుము.

వితండ:— అటుచేయక తీరదు. చేయవలెను.

యదు:—(జగదీశ్వరునిఁ జూచి) ప్రాణమిత్రమా! నీభటులను పిలిపించి యీ క్రూరుని కళేబర మెచ్చ

టనయినఁ ద్రోయింపుము. శిబిరపుఁ నీ సేనను గూర్పుము. ఆకస్మికముగ మనమెల్లరముబోయి కోరగల్లు సాధించి యా బోయసేనను జయింపవలెను. ఇప్పటికే వార్త వారికిఁ దెలిసె నేని వారు యుద్ధమునకు సిద్ధపడియుందురు.

జగదీశ్వ:-- ప్రాణమిత్రమా! నీమాట జవదాటను. నాతండ్రికి వార్తఁదెలిపి సేననుగూర్చికొనివచ్చెద.

(నిష్క్రమింతురు.)

ద్వితీయరంగము.

ఉద్యానవనము.

ప్రవేశము - జగదంబ.

అనుబంధము 31.

యువ:—(స్వగతము) ఏమీ! కోరగల్లు పాళ్యమును సాధించి వచ్చినతటినుండి నా ప్రాణమిత్రము నా కంటఁబడకయున్నాఁడు. ఆనాఁడా యరణ్యంబున నన్ను దర్శించినప్పటినుండి యొక గడియయైన నా వియోగంబు సహింపనివాఁడింబలెనుండిన మిత్రుఁడే కారణంబును లేక యదృశ్యుండయ్యెను. ఎంతవెదకినను దొరకఁడు. ఎవరినివిచారించినను వాడివారుగారుము రాజానకు జగదంబయను కూతురున్నదిగాని జగదీశ్వరరాయఁడను కొడుకులేడని యేకవాక్యతగఁ బలుకుచున్నవారు. అట్టిపేరువాఁడు తదుపురియందే లేడని తెలుపుచున్నవారు. ఈ చిత్రమేమయియుండును? రాచనగరులో నెవరు లేనవు ఒక యువతి నా కంటియెదుటపడెను. ఆ యువతి యెవరుండును?

సీ. వెలిదమ్మియలరుల చెలువంపుగలుముల
వెలిదన్ను కనుగవఁ గలదివెలఁది
పరిపక్వబింబ ప్రవాళపల్లవకాంతి
గేరువాతెఱ తీరునారియూర
ముంగురులయ్యారె రంగారుభృంగమ్ము
లంగేరుశృంగార లలితకాంతి
నొంపులనింపు ప్రాయంపుఁ బ్రాభవమెల్ల
గుబ్బలనుబ్బులఁ గూర్చు నెలఁత

ఆ. వె. సోముగోముదన్ను మోమునుమ్చటగల
మన్ను మిన్నుఁ గన్నులారఁగన్న
దన్నె కాదెవందు క్రొన్ననవిలుకాని
యంపగమికిస్సెఁచి యువనినిలుచు.

జిగిబిగి వగలమగువ జగదీశ్వరుని సోదరియైయుండునా? ఆ పరిపూర్ణ పూర్ణిమాచంద్రవదన

చంద్రికాపరిహాసంబు నా వివేకతఁ గూల్చెను. ఆ నవపల్లవపల్లవరదచ్ఛదన లలితలావణ్య రసంబు నాతనువతనుతాపంబునఁ జేర్చి నాకతనుదాహంబు గలిగించెను. ఆ మృదుమధుర వచన కువలచకోరలోచన కటాక్షవీక్షణమ్ములు తీక్ష్ణశరుని యత్యుగ్రబాణజాలమ్ములయి, హృ ద్యాదయంబు భేదించి, కలఁచెను. ఆ పృథువిదంబనితంబబింబభరాలసయాన, గజరాజ రాజమరాళగమనంబు నాసనంబునైన పద్మమును వెకలించి గ్రుచ్చెను. ఆ చెలువవియోగంబు నాకనలసంయోగంబై నిలిచినచోట నిలువనీక బాధించెను. ఆ కాకఁ దాళఁజాలక యీ చలువలనెలవులు గోరివచ్చితిని. వచ్చిననేమి? ఆ పచ్చవిలుకాని మచ్చెచ్చులచిచ్చునకు దనము హెచ్చి యిచ్చటిచ్చటను చిచ్చునఁ బొచ్చినట్లయినది.

అనుబంధము ౪౨.

అయ్యో! ఆ నవలామిన్న వాల్గన్ను జిగిమేను ఆ పూబోణి మిన్నసగుకొను ఆయామము టెసుఁగు గున్న లిన్ననగునడలు ఆ వన్నెకత్తె చెన్ను చెలువారుతొడలు ఆకన్నె బెళకుమిన్న తెలి గన్నులు ఇదియిదియననేల. ఆ పర్వేందుముఖి సర్వాంగముల మిక్కుటపుఁ దలంపులు నాచిత్తమెల్లవ్యాపించి యొద్దిజూచిన నమ్మద్దియరూపంబని భ్రాంతికలుగుచున్నది. అందఱు లోనుండి యీరీతి, యీ, కనిక్కై కళవళపడినచో వారందఱు ననుఁజూచి కలకలమని నవ్వుదురు. ఆరాళ్రమైన విరాళంపు దుర్దశయొట్టిదనునది వారికేమి తెలియును? నేనిటునిలువఁ జాలను. ఈ యీరిమముఁదూరి యుండవున్నయలరుల తలిమంబున నామేనువైచిపడెద. నాపాలి దైవము నన్నుంచిన నుంపనిమ్ము కాదేని చంపనిమ్ము.

(అనుచు నీరసమునఁ బరుండియుండును.)

(జగదంబ ప్రవేశము.)

జగదంబ:— అనుబంధము ౪౩.

హా హా! నే నెంత కృతఘ్నురాలను. ఈ గడియలోఁ జేసినమేలా గడియతోనే మఱచితిని. అయ్యో! ఆ సుందరాంగుఁడు నేఁగనఁబడమి నన్నెంతనిందించెనోగదా!

సీ. కన్న నాయన్నను గానక కానలో
తాఁ జెడినను జూచి యూఱడించె
జనకుని వార్తలు విని వినమాత్రాన
ఘనసాహసము జూపె మని చెనటని
బలవంతమున నన్ను భార్యగాఁ గోరిన
కులహీను బోయను గూల్చెనవని
రాజ్యాభివృద్ధియు రాణింపమొనరించె
కులముద్ధరించెను సులలితముగ
తే. గీ. కంజనయనా చకోర రాకాసుధాంశుఁ
డంగశృంగార నిరసితానంగుఁడకట

నేను జేసిన మోసంబు నిజము దెలియ
కేమి దలంచెనో యేయుడు నేమియుచట

(ఆలోచన నభినయించి) నేనాఘనుని సరసకుం జని యపరాధినినేనని యున్నవార్తవిన్న వించినచో నన్నతఁడు మన్నించును నిజము. అయిన నేనెటు లజ్జమాని యా పురుషశిఖామణి వద్దకుం బోదును. పోలేనిచో ఆ ఘనుఁడు నన్ను చులకనఁజూచి నిరాకరించినచో నేనేమి సేయుదును?

చ. వనితలజన్మమీయిలను వ్యర్థము వ్యర్థము నిక్కువంబుగా
మనమునఁగోరినట్టి ఘనమాన్యునిఁగాంచుట తప్పువానితో
దనియఁగమాటలాడుటది తప్పుమనంబుగలంచు మోహముర్
వినుచుటతప్పు: పండితులవిద్యలు చానలయందుఁ జెల్లుఁబో.

ఈ రీతి మానమర్యాదలకులోనై నా మానసావరోధము నెన్ని దినంబు లెటు సోసియుందుదును. ఎన్ని దినంబు లటులుండనగును? కెందుకార్యములు కటికజాగరంబాయెనుగదా? లజ్జచే నిటుల నేయుండినచో దీనికిఁబరిమితి యెప్పుడుగలుగవలెను? కలుగకున్న నాకునోభీష్టం బెప్పుడు తీరవలెను? ఆ సారసాంబక సమానమూర్తి పేసరి తనయిష్టానుసారంబు పోయినచో నేఁ బ్రదుకఁగలనా? కాని నేఁ బరిణయంబగుటకు నా తలిదండ్రులనుమతించిరి వారు. ఆ సుంద రుఁడందులకియ్యకొనునో కానఁడో? తెలియరాదు. ఏమిచేయుదు? ఆ యందకాఁడీవన మందున్నవాఁడని నా చెలిపలికెనుగదా; ఇచట నగపడడు. ఎందుఁబసెనో; ఆ సుందరాం గునిపొందు నే నెపుడుగందునో? ఈ వనమెల్ల సంచరించిచూచెద. (అనుచు వనసంచారము చేయుచుండును.)

కం. వనమెల్ల సంచరించెద
వనరుహసాయక సమానవరునివలచెదన్
వనితలమిన్న నునద్యోద
వనజాక్షునికృపనుగాంచి వసుధమనియెదన్.

యదు:— ఏమీ! యెంతకష్టపడినను గంటికివిదురరాదు.

అ ను బం ధ ము 34.

ఆ డిండీరమండపాన వానరనఁ జేరి పలుకరించినటులగుచున్నది. లేచిచూచిన నగపడదు. ఇంతింపైనదాగియుండునా? ఈ చిలుకలపలుకులువిని భ్రాంతి కలిగియుండునా? కాదు. కాదు. పలుకరించెద.

చ. కలికిరొ డాగితేల యలుకా? యలుకా? పలుకాకనొచ్చితిన్
దలిరులవిల్లుకాఁడు యలదక్కితిఁ జిక్కితిఁ గ్రుక్కితిన్ గటా
మలకలఁబెట్టనీకు ఫలమా? ఛలమా? బలమాతెబాళిచే
వలచితినిన్నురావె మగువా; బిగువా తగువాఁడనీకునేన్.

ఓ కలాపికలాపకుంతలా! ఈ కలాపమేల! ఈ చిలుకలముద్దు పలుకులు నేఁ విసరేనా; నీ నంకుమదామోద కేసరిమధ్యంబు పరిభవింపఁజేసి పిసిపోనురాశ్యము. ఓ రామామణీ! ఈ కోకిలలకు పల్లాప్రలాపాలాపంబులు నిలిపి నీ వాక్యంబు సార్థకంబొనర్పుము. ఓ యేధు పావ మదమత్త మధుకర నికర వ్యాకీర్ణచికురా; ఈ ద్విరేఫారావముల దుంపుడుకు నే సహింపఁజాలను. నీ మధురిప్ప్రుందాధవేణిఁజూపి బాధినిఁ దిలుపుము. ఓ అహితారాతిసోమా వళీ; ఈ మలయానిలము విలయానలమై నను బాధించుచున్నయది. నీ మెఱుగారు సూగారు రూపంబుఁజూపి యీ చలువగాలి నాపై మలయునటులు చేయుము. మగువా! యీ బిగువేల. దగవాడను నేను గాను. నీ చాగాటి మొగంబు నేఁ గనులారఁజూచెద.

[జగదంబ మఱుగునుండి వెలివడును.]

యదు:— సీ. కాఱుమొగులుంగులకాంతిని నిరసించు
కాంతయెవ్వతె నీవు కలికి చెప్పుము

జగదం:— కానంతపాదినాథు రాజ్యమేలెడు శౌర్యు
రాజకన్యను నేను రమణ వినుము

యదు:— జవ్వనియివ్వనిఁ బువ్వులఁ బోఁడఁగ
రమ్యములైయుండు రమణిఁ గనుము

జగదం:— రాచకూరక యిటరాఁదెల్లు వరపుష్ప
మరయవచ్చితిఁ జక్కనగుఁగ వలయు

యదు:— తే. గీ. తరుణినిన్నొకటడుగఁగఁదలపుగలదు
జగ:— పురుషవర యొంటిగానుంట పూజ్యమగునె?
యదు:— మానినీమణినీకనుమానమేల?
జగ:— అడుగుమా వేగనదియే మొయవనిపాలా?

యదు:— ఓలపలీదళకపోలా! కొన్నిదినంబులకు మున్న కానవంబున నొకత్రుటిని రత్నమును గాంచితిని. అతఁడు వదినారు రాష్ట్రపురాధిపాలన గొమారుఁడని తలిచెను. తనతండ్రి కిఁగలిగినయున్నాదా వస్తువిషయమును దెలిపి తనచెల్లెలగు జగదంబయను చెలువకుఁ గలుగఁ బోవు కులహీనతను గుఱించి దుఃఖించెను. నేనతని యూఱడించి సాహసమొనరించి రాజును చచ్చి యాత్రామరుఁడగు మాధవనాయకునిఁ జంపితి. శీఘ్రమునకుఁ బ్రాణమైయుండిన మిత్రు డగపడఁడు. జగదీశ్వరుఁడను నామంబున నటించుచుండెను. అతఁడెల్లకాలంబుకన పోదరి సౌందర్యాతిశయంబు నాకుఁ దెలుపుచుండెను. తరుణీ! యాతనికథనుఁ దేమైన యెఱుఁగుదువు. ఓ అసితశతపత్రనేత్రా! నా మిత్రుని జాడఁ దెలిపినన్ను సంతోషవారిధిఁ దేల్చెదవు.

జగదం:— రాకుమారా; ఏమివిపరీతపుమాటలివి? ఇట్టివిచిత్రములు పలుకుచున్నిట నిలుపఁజాలెదవా? మంచినేర్పరివే నే? నాతండ్రికి జగదీశ్వరుఁడను పాలక పుత్రుఁడైవఁడునులేడు.

యదు:— ఓ అకర్ణాంతవిశాలలోచనా; ఈకన్నులనేఁజూచినదెల్ల మిథ్యయగునా; నేనా పురుషవరుని తో సంభాషించినది మిథ్యయగునా? అతనికై నేనిన్నికార్యంబులొనరించినది మిథ్యయగునా? నేను నీవునిచటయుండుట మిథ్యయగునా? ఆ మింటవెలయు జగచ్చక్షువుంట మిథ్యయగునా?

అనుబంధము ౩౫.

జగదం:— పుష్పమాధరణా; నిజము. ఇన్నిగురుతులు సాదృశ్యముగనుండునప్పుడన్నియుం మిథ్యలగునా? కావు; ఆపురుషుని ముఖసౌందర్యంబెట్టిదైనది గుర్తింపఁగలవా? ఆ చెలువుని పలుకుబడి నీకు లక్ష్యములోనున్నదియా?

యదు:— ఓ తప్తకాంచన సమదేహా: నాకవియెల్లకాలంబును కంటఁగట్టిన రీతిగనున్నవి. దానికేందు కైనసందియంబులేదు.

జగదం:— పురుషరత్నమా; అట్లయిన నాదిక్కుఁజించుక చూడుము. నీమిత్రుఁడు నను బోలుచుండెనా? అతనిపలుకుల సరణినాపలుకుల సరణిగనుండెనా?

యదు:— (ఎగాదిగ జగదంబనుఁజూచి యచ్చెరువంది యనుమానించి ముందరికివచ్చి) (స్వగ..) ఉండునా? ఏమో? ముఖసౌందర్యము శరీరకాంతి పలుకుబడి యంతయు జగదీశ్వరునిఁబోలినవి. అతని నడకయిదికాదు. అతనివస్త్రములుకావు. ఏమిసేయుదు? నీకేయనినచో నట్లుకాదే ని యానగరాట్పుత్రీమాధరి నన్నుఁజూచి నవ్వును. ఏమిసేయుదోఁవదు.

జగదా:— మోహనాంగా; ఏమీ; దీర్ఘాలోచనా ధీనుఁడవై యేమోపలుకుచున్నావు. ఏమియిది.

యదు:— ఓ వరమాణవిభవమధ్యా! నీవేజగదీశ్వరుని రూపంబుదాల్చి పురుషవేషంబున నాకగపడితి వని నే నందియించెద.

అనుబంధము 36

జగదం:— క్రొన్ననవిలుకాడా; సందేహమేల. నిజము. నేనేయారూపంబున నిన్నికార్యంబులొనర్చి నీ యుపకృతులన్నివిధంబులనంది నిన్నీరీతిఁగాఁతియల నుండు మోసగత్తెను. నన్నెట్లు మన్నించెదవో నీ భారము.

యదు:— రాజితరాజమరాళయానా; నేనిప్పుడుగదా ధన్యుఁడైతిని. ఓచంచరీకచికురా? నీసాహసంబు నకు మెచ్చితి. నన్నింతటి సంతోషజలధిఁ దేల్చినందులకు నీకు నా కౌఁగిలితప్ప మరేమియ్యఁ గలను? [అనుచు నాలింగనము చేసి కొనఁబోవును.]

జగదం:— (దూరంబునకుఁబోయి) ప్రాణేశ్వరా: నేనుకన్యకనుగానా? నామనమారనిన్నునేను మోహించి వరించి నాప్రాణంబెల్ల నీయందుంచిన దాననై నను బరిణయమునకునున్న నిన్ను నేనంటనగునా? వలదు. దూరమునుండి మాటలాడుము.

యదు:— (స్వగ) చక్కగ యుక్తిచెప్పెను. కాముకులకు వివేకముగలుగునా? (ప్రకా) లీలావతీ. నీమానమర్యాదలకు నేమెచ్చితి. పరిణయమునకు నీతలిదండ్రు లేమందురోకదా? వాగాడంబ రకేని నాగతియేమి?

జోగం:— ప్రాణనాథా! నాతలిదండ్రులు సమ్మతినొసంగినారు. మనవివాహమునకు నంతరాయంబేదియును లేదు. నీకు రాజ్యప్రాప్తి నైతముగలుగును.

యదు:— రమణీలలామా! నీయనుగ్రహణముచే మనవివాహరాజ్యమునందు ఫలంబొకటియేగాక రాజ్యప్రాప్తియను సామ్రాజ్యమునందు ఫలంబు నైతముగంటి నేని యీ నాటిలో నా కింకేమున్నది?

అనుబంధము ౩౭.

జగదం:— మోహనాంగా! నే నిటువచ్చి చాలాకాలంబాయెను. వారందరు నన్నుగురించి వెదకెదరు. మీపూర్వ తండ్రి సింహాసనంబెక్క కోరగల్లునుండి మనము వెళ్ళివచ్చిన వైద్యునివిషయము విచారణ జరుప ప్రయత్నించిన వాడవు నీవు నచటికిరమ్ము.

యదు:— మోహనాంగీ. అటులనే నరించెద. పోయిరమ్ము. నేను నా నివేదికకు బోయెదను.

(నిష్క్రమింతురు.)

తృతీయ రంగము.

చామరాజు - యదురాయుడు - కృష్ణరాయుడు - విరూపస్వామి - కామేశ్వరపంతులు వాగాడంబరాచార్యులు - వరదుడు - ఓబళాంబ జనులు - కొత్వాలు - భటులు న్యాయవాదులు - బ్రాహ్మణులు - సాక్ష్యవర్గి.

చామరా:— సభాసదులారా! రాజమంత్రులారా! రాజకుమారులారా! ఈ మహాపురుషుని (యదురాయనింజూపి) నిష్కారణ ప్రేమాతిరేకంబున నేను బునర్జన్మంబు పొందగంటిని. అనవద్య వైద్యశ్రేష్ఠుడుతానని కోరగల్లునుండి వాగాడంబరాచార్యులనువాడువచ్చి వైద్యుడుగ నన్ను చేసంధరించు దుర్బలంబు పోజేయు రాజమాత్రలు తనవద్దనున్నవని పలికెను. వృద్ధులయి బుద్ధిచెడినవారు యౌవనవృద్ధిగోరుట మానవసామాన్య ధర్మమైనందున నేను నట్టిమందు సేవింప సమ్మతించితి. రెండుమాత్రలు సేవించితి. పిదప నేనేమైతినో నాకుదెలియదు. ఈ శాస్త్రీయశిఖామణి (కామేశ్వరపంతులంజూపి) నాకెట్టిదోమందిచ్చి లోమందు గ్రక్కించెనట. పిదప నాకు హెచ్చరికవచ్చెను. నా యున్మాదవస్థలో నా ముద్దుకూతురు జగదంబ పడినయిడుములు నుడువనలవికాదు. ఇటీవల విచారించదములో శూరనాయకుడను క్రూరుని ప్రేరేపణచే వాగాడంబరాచార్యులు నాకు విచ్చినట్టు దుండిచ్చినట్టు విశదమయ్యెను. ఆ కిరాతకుని యీ మహాత్ముడే ధరాతలంబునుండి బాపెను. కిరాతకునకు గిరాతక ధర్మంబున్యాయంబు. బ్రాహ్మణుడై నిత్యకర్మానుష్ఠానపరుడై సత్యవ్రతనియముడుగ నుండవలసిన భిషగ్వరుడు [illegible]

గుంతటి కార్యంబు నుపక్రమించిన వాఁడెంతటి ద్రోహియని మనమూహింపవలెనో మీ కెఱుఁగుదె. ఆ ద్రోహి వైద్యునకును వానికిన్యాయమునకు ధనవిభాగవిషయంబున వచ్చిన వివాదంబు వాని మోసము తెలిసికొనుటకు కారణంబై పరిణమించెను. మర్వ ప్రత్తి రెండు దినంబులు బాగుగ విచారణకై వారినిద్దరిని మనవారు బట్టి తెచ్చినారు. సభాసదులయెదుట విచారణ జరిపి ద్రోహస్థాపనఁ జేసి దండించుట రాజధర్మము. కావున నట్టి విచారణ జరుగుట విధాయకము. అయినను ఈవిచారణ ప్రారంభమునకు నే నొకటి తెలుపఁగోరెద. ఈవిషయ విచారణంబున నర్థిని నేను. ప్రత్యర్థి నాగాడంబరాచార్యులు. సభాసదులు మీరెల్లరుఁ గొందఱు సాక్షులు వత్తురు. నేనర్థిగాను న్యాయాధిపతిగానుంట ధర్మవిరుద్ధంబు. కావున నే నొకటి తలంచితిని. నాకుఁ బుత్రసంతానంబు లేనందున నా పుత్రిని నొక రాజపుత్రునకిచ్చి వివాహంబొనర్చి దానితోడ నా రాజ్యము ధారాదత్తముగ నిచ్చి యతని రక్షణలో నేనుండ యత్నించితిని. నిన్నటిదినంబున నేయీ యువరాజునకు సమ్మతి బడసితి. ఇప్పుడు పట్టబద్ధాభిషిక్తునిఁగ నొనర్పఁదలంచితి. కావున సభాసదుల సమ్మతి వేఁడితి.

సభా వా:—(అందఱు లేచి) సమ్మతి. సమ్మతి. జనసమ్మతి. లోకసమ్మతి, దైవసమ్మతి.

భాను:— సంతోషము. [అనుచు దిగివచ్చి యదువాయని సింహాసనమెక్కించును. మంగళవాద్యంబులు జరుగుచుండును.]

యదు:—సభాసదులారా; దైవజ్ఞులారా; ఇంతటి సంతోషసమయంబునే నెన్నడును గాంచి యెఱుంగను. ఈ రాజాధిరాజు ఈ సమయోచిత సుకృతి, మరియెంత కాలము నేమఱువఁగలనా? జనన దేశంబు వదలి కాననతలంబుఁ గ్రుమ్మరి, కన్నకష్టములకోర్చి తీర్థయాత్రలు జరుపవచ్చిన నన్నింతగ మన్నించి రాజ్యంబిచ్చి తనముద్దులకన్య నిచ్చి వివాహంబొనర్పనుకట్టిన యీరాజవరుని మేలికల్పకంబున మఱువఁగలనా? నా కన్నతండ్రిగ నాదక్షమామయునిఁ బూజించి యతని యనుగ్రహమునందు సర్వ ప్రయత్నంబులు చేసెద. నేరాజ్యంబేలునప్పుడు ధర్మపరుల రక్షించెద. మతవైషమ్యము మాని సర్వమతంబులఁ గాపాడెద. శీర్ణ దేవాలయంబుల నుద్ధరించెద. మానవధర్మమార్గంబెల్ల విషయంబుల ననుసరించెద. పేదల రక్షించెద. సాధుల కే బాధరానట్లుఁ గాపాడెద. ఇట్టిబుద్ధి సదాకాలంబు నన్నెడఁబాయకుండునని దైవము ను ప్రార్థించెద.

[మంగళవాద్యంబగును.]

యదు:—సభాసదులారా! మనము తలపెట్టిన విషయంబు విమర్శింప మీరుపక్రమించుటకై మార్గంబు నియ్యఁగ నాకుఁ బ్రోద్బలము దొరకినదని వేఁడెద. ప్రత్యర్థి నిప్పటికి పిలిపింతము.

[కొత్వాలుపోయి నాగాడంబరాచార్యులను బట్టికొనివచ్చుచుండ.]

నాగా:— అయ్యయ్యో! కొత్వాలు. మునసిబుగారును. నీ బలము నాపైఁ జూపకు. నెమ్మదిగఁ గొనిపొమ్ము.

కొత్వా:— కొత్వాలు! నెమ్మదిగనే నడువుము. [నాగాడంబరులనుజూచి] అయ్యా! మునసిబువారు మీరు కావుననే దుష్కార్యము నిలువమ్మ లేదు గూడనుండుని.

భాగా:— అహా! ఏమకదా కరుణా సముద్రులు. రాజ్యాధికారమునకు ఇట్టివారు కదా యర్హులు ఇట్టివారు రాజ్యమేలుచుండిన జనులెప్పుడుకే యిడికొని నిద్రింపవచ్చునుగదా.

యమ:— అయ్యా! మీరామహారనాయకుని ప్రేరణచే నీచాపురాజుగారికి సుస్థానంబు నొసంగిందు [illegible] విచ్చి తమ్ములుంబునవారికి [illegible] యట్టివారు నీచాపురాజుగారు [illegible]. అహోనకర్తలు మీరగునా: కాదా?

భాగా:— స్వామీ: అంతటి పాపము; అంతటి దోషము; శాకవృద్ధుడనే నేను. [illegible] అటువంటి చిన కార్యములయింటికేనంటే [illegible] [illegible].

యమ:— అయ్యా; దోషస్థాపనకు సాక్షులున్నారు. వారి న్యాయ శాస్త్ర [illegible] నిష్పక్షపాతబుద్ధులు న్యాయవాదుల నుంచుకొందురు.

రామే:— (లేచి) స్వామీ: నేను [illegible] న్యాయవాదిగ వాదధికారము పొందినాను.

యమ:— అయ్యా: మీవరకు న్యాయవాదులెవరు?

భాగా:— స్వామీ: నేనెప్పటినుండి న్యాయవాదినిఁ బెట్టుకు? ధనముండ్లే కోరుదు న్యాయవాదివచ్చునా? ధనమెప్పటినుండి తెత్తును? నేనుంచుకొనుగ ధనమిచ్చియుంచుకొనిన న్యాయవాది మురాశకు లోనై ధనికులగు రామరాజుగారి పక్షమవలంబించినచో నాగతియేమి? గొల్లెమున్నకొంప గట్టివానిచ్చి [illegible]? ఇంతటి నావద్ద ధనంబు లేదే? ఏమి చేయుందును?

యమ:— (చిత్రగుప్తుని జూచి) చిత్రగుప్తా! నీవు నేటివిచారణలు న్యాయవాదిగ నుండి [illegible] బాధపు. ఈ పేదను [illegible] వాదింపవలెను!

చిత్ర:— (చిత్తము మహాప్రభో అట్లే నరించెద.

యమ:— అటులయిన విచారణ ప్రారంభించెదము. అక్కడ బ్రహ్మశాస్త్రిగారును, అద్వైతగజకంఠీరవ [illegible], వైష్ణవ [illegible], [illegible] యుండినారు. [illegible]. కావుననే వారికీపక్షపాతంబుండదు. (వాదింపుడనుచుండును)

(వాదసింహాసనము ప్రక్కనలేయి కూర్చుండుదురు.)

[రామేశ్వర పండితుంజూచి] అయ్యా! మీసాక్షిని పిలువుడు.

రామే:— (రామరాజుగారూ:) అర్థులు మీరుగావున మిమ్ము మొదట విచారించవలెను.

రామ:— (లేచినిలుచును. కార్యకర్తు ప్రమాణము చేయించును)

యమ:— రాజుగారూ: తామగూర్చి రమణి ఘటనంబు తెలుపవచ్చును.

చిత్ర:— అందుకునాయాక్షేపణ. అర్థినిలిచి వాంగ్మూల మిచ్చుటకెట్టి.

యమ:— ఆయాక్షేపణ నేనొప్పను. న్యాయమొకటుంగునది.

చిత్ర:— చిత్తము.

రామే:— రామరాజుగారూ! మీకీవాగాడంబరా వాక్యములను తెలియుదురా?

చిత్ర:— స్వామీ. ఈ కేసుపోని [illegible] ఏమి? “రాజును పిలుతును. మందిచ్చినాడు.”

అస్తిపుష్టి గొప్పయున్నవాఁడు. ఇప్పుడీవిషయంబున ననేకప్రశ్నలడిగి కాలక్షేపము చేయనేల?

యదు:— నిజము. రామేశ్వరవంతులవారూ. ఆ ప్రశ్నలతో ప్రయోజనమేమి? ప్రధానాంశము సమకూడును.

రామే:— ఆ యంశము లతఁడొప్పినది యుత్తమముగదా తెలిసెను.

(సోమరాజుఁజూచి) అయ్యా! వారిచ్చినమందు మీరుపుచ్చుకొంటిరా?

సోము:— పుచ్చుకొంటిని.

రామే:— ఎన్నిపూటలు.

సోము:— రెండుపూటలు. ప్రాతఃకాలము. సాయంకాలము.

రామే:— అది కషాయమా! మాత్రలా!

సోము:— గుళికలు.

రామే:— వచ్చినదియా? ఎండినదియా?

సోము:— అంతపచ్చినదికాదు. అంతయెండినదికాదు.

రామే:— దానిరుచి యెట్లుండెను.

సోము:— కటువుగాను విషముగానుండెను.

రామే:— దానిని సేవించినపిదప మీకెట్లుండెను?

సోము:— నాలుక యెండసాగెను. తలతిరిగెను. చెవులుమూసికొనిపోయెను. కన్నులొత్తగాజెను. హెచ్చుగ దప్పిసాగెను. బుద్ధి నిలుకడదప్పెను.

రామే:— ప్రత్యర్థివెంట మరేవియైన వచ్చినవా?

సోము:— అతనిశిష్యుఁడొకఁడు వచ్చియుండెను. ఆసమయమున మాటాడుఁడట.

(రామేశ్వరరావు గూర్చుండును.)

నంద:— [లేచి నలుదిక్కులుఁజూచి మీసలుదువ్వి] స్వామీ! మీరిచ్చినమందు పనిచేసినదా?

సోము:— లేదు.

నంద:— మీరిచ్చినమందు మీరెదుటనే పుచ్చుకొంటిరా?

సోము:— లేదు.

నంద:— మందు పుచ్చుకొనినదినమునను అంతకుముందు దినంబునను మీరేమాహారంబు పుచ్చుకొంటిరి?

రామే:— (లేచి) స్వామీ! ఇట్టిప్రశ్న యడుగరాదు. బదులిడ సాధ్యంబుగాని ప్రశ్నయిది. ఈదినమున వారినాఁడు నిన్నరేమి భుజించిరో వారుచెప్పఁగలరా?

నంద:— ఆప్రశ్న ముఖ్యము. అడుగఁదగినది. అడిగెదను. ప్రత్యర్థి నిర్దోషియనుటకు నదిసాధనాంగమగును. ఈప్రశ్న యావిషయంబున శాస్త్రవిధికి విరుద్ధంబుగాదు. ఇట్టిప్రశ్నలనేక న్యాయస్థానములడుగుదురు. వారికెవరును నాక్షేపించలేదు.

యముడు:— [illegible]

[illegible]:— ఏమండీ! [illegible] మీరెప్పుడైనను [illegible]

రాము:— నాకు జ్ఞాపకము లేదు.

[illegible]:— కొన్ని [illegible] మీరు [illegible]

రాము:— ఉండవచ్చును.

[illegible]:— నారికేళ జలపానము మీరెప్పుడు [illegible] నా?

రాము:— చేయుచుందును.

[illegible]:— స్నానానంతరమున కూడ [illegible]

రాము:— నిజము.

[illegible]:— మీకెప్పుడైన [illegible]?

[illegible]:— (లేచి) [illegible]?

యముడు:— [illegible]

రాము:— నిజము.

[illegible]:— [illegible]

రాము:— [illegible]

[illegible]:— [illegible]

[illegible]:— [illegible]

యముడు:— [illegible]

[illegible]:— స్వామీ! ఉన్నది.

యముడు:— [illegible]

[illegible]:— రాము [illegible]! [illegible]దినము వైద్యులు చెప్పిన పథ్యము [illegible]?

రాము:— గమనించినాను.

[illegible]:— [illegible] పఠింపలేదా!

రాము:— లేదు.

[illegible]:— [illegible]?

రాము:— తెలియదు.

[illegible]:— ప్రత్యక్ష [illegible]?

రాము:— లేదు.

[illegible]:— ప్రత్యక్ష [illegible]? లేదా?

రాము:— తన్న లేదు.

[illegible]:— [illegible] లేదా? ప్రమాణము [illegible]

రాము:— [illegible] లేదు. లేదు.

[ఒకండవాడి కూర్చుండును.]

ఒకడు:— (కామేశ్వర రావుగారిం జూచి) ఏమండీ! మీరొసగిన స్థానమున బిలుతురా.

కామే:— (వరదునిం జేరం బిలుచును.)

(వరదుండు వచ్చును.)

కామే:— (వరదునిం బ్రమాణము చేయించును.) నీతండ్రి పేరేమి?

వరద:— సుబ్బయ్య.

కామే:— నీవయసెంత?

వర:— 25 సంవత్సరములు.

కామే:— నీకులమేది?

వర:— నిజమయినంతము చెప్పవలెనా?

కామే:— నీవు ప్రత్యర్థి వద్దశిష్యుండుగ నుంటివిగదా?

వరద:— బాహ్యప్రపంచమునకు శిష్యుండని తెలియునట్లుగ నుంటిని నిజము.

కామే:— నిజముగనీవు శిష్యుండవు గావా!

వరద:— శిష్యుండనా? అతనికన్న శిష్యుడనై నేర్చుకొనందగు విద్య యేమున్నది?

కామే:— వైద్యము.

వరద:— అతనికంటె హెచ్చుగ నాకు వచ్చును.

కామే:— అతనివద్దనుండునపుడు నీవేకులమువాఁడవని పలుకుచుంటివి.

వరద:— నేను బ్రాహ్మణుఁడని యతఁడు చెప్పుచుండెను. కొందఱితో తన కొమార్తెకుమారుఁడని చెప్పెను. కొందఱితో తన కొమారుఁడని చెప్పెను. కొందఱితో తన మేనల్లుఁడని చెప్పెను. కొందఱితో తన మిత్రుని కొమారుఁడని చెప్పెను.

ఒకండ:— ఈకాలక్షేప ప్రశ్నోత్తరములవంటి ప్రయోజనమేమి?

కామే:— ప్రత్యర్థి చెడ్డ నడవడిక గలవాఁడనియును మోసగాఁడనియు నిర్ధరించుటకు ముఖ్యమైన ప్రశ్నలు.

ఒకండ:— ప్రత్యర్థినడవడిక యిందుముఖ్యాంశముగాదు. ముఖ్యాంశ సంబంధాంశములున్నగాని ఇతర సాక్ష్యము పుచ్చుకోఁ గూడదని శాస్త్రవిధియున్నది.

కామే:— (వరదునింజూచి) నీవు ప్రత్యర్థి శిష్యుండవై "అర్థికి" మందిచ్చితివా?

వరద:— ఇచ్చినాను.

కామే:— మందిచ్చుటకుఁ బ్రేరేపించి ప్రత్యర్థి యిచ్చుటకిఁ బంపినవాఁడెవఁడు

వరద:— [illegible]

కామే:— ఏమని వ్రాసెను.

వరదు:— ఆ మారనాయకుడే రాజుగారి కొమార్తెను వాసంతికోత్సవమున జూచి మోహించి సాధింప నిశ్చయించెను.

కామే:— అంతమాత్రమునను ప్రత్యర్థి ఘనుడెట్లాయెను?

వరదు:— నాలుగువేల వరహాలిచ్చినాడు.

విలంద:— (ప్రత్యర్థిం జూచి మెల్లగా) ఏమయ్యా! నీవు పేదవాని వలెనుంటివే? నాలుగువేల వరహా లిచ్చితివట. అంత ధనమెక్కడిదయ్యా?

ప్రత్యర్థి (మెల్లగా) నన్ను నిర్బంధింపకుడని వేడుచున్నాను.

కామే:— (వరదునిం జూచి) మారనాయకుని వృత్తాంతమేమి? వివరముగ జెప్పుము.

వరదు:— ఆనుపూర్విగా చెప్పుచు సాగించుచున్నాను.

యదు:— ఎంతకాలమైనను పట్టనిమ్ము. జరిగినవెల్ల విస్తరించి నివేదింపుము.

